ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
27-11-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 297, పేజీలు : 10+4 వెల : 8.00

వచ్చే బడ్జెట్‌లో 400 వందే భారత్ రైళ్లు

మహిళలపై రామ్‌దేవ్‌బాబా వివాదాస్పద వ్యాఖ్యలు

5లో

# రాజ్యాంగ స్ఫూర్తితో 'సంక్షేమం'

● అందరికి క్రమశిక్షణ నేర్పే మార్గదర్శి రాజ్యాంగం: సిఎం జగన్
● రాష్ట్రంలో రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో 50% మహిళలకే ● వచ్చే ఏప్రిల్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



రాజ్యాంగ దినోత్సవంలో ప్రసంగిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాజ్యాంగం స్ఫూర్తితోనే రాష్ట్రంలో సంక్షేమా భివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సిఎం జగన్ అన్నారు. ప్రజాస్వామ్యం,సామ్యవాద చరిత్రలోనే అత్యంత ఘనమైనది బాబాసాహేబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అన్నారు.అందరికి క్రమ శిక్షణను నేర్పే మార్గదర్శి రాజ్యాంగమన్నారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన ఈ వేడుకల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సీఎం జగన్ నివాళు లర్పించారు.గవర్నర్ బిశ్వభూషణ్ సీఎం జగన్‌లతో సహ ఈకార్యక్రమానికి హాజరైన వారందరితో తామంతా అహరహం రాజ్యాంగ పరిరక్షణకు త్రికరణశుద్ధితో కృషిచేస్తామని ముక్తకంఠంతో ప్రమాణం చేయించారు.అనంతరం.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ 80 దేశాల రాజ్యాంగా లను అధ్యయనంచేసి మన రాజ్యాంగం రూపొందిం చారన్నారు. "భారత రాజ్యాంగం ఎంతో గొప్పది, అందరికి క్రమశిక్షణ నేర్పే రూల్‌బుక్ రాజ్యాంగం" అన్నారు. "అందరికి రాజ్యాంగదినోత్సవ శుభాకాం క్షలు, అనేక కులాలు,మతాలతో మిళితమైంది మన దేశమన్నారు. 72ఏళ్లుగా ఈ రాజ్యాంగం సామాజిక వర్గాల చరిత్రను తిరగరాసిందని సిఎం జగన్ అన్నారు.19వేలకుపైగా వేర్వేరు భాషలు, కులాలు, ప్రాంతాలు కలిగిన దేశానికి రాజ్యాంగం నియామా వళి పుస్తకంగా మారిందన్నారు.సామాజిక ప్రతీకగా మన రాజ్యాంగం నిలుస్తోందన్నారు.
దేశం మారడటానికి ప్రపంచంతో పోటీ పడటానికి రాజ్యాంగం రచించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగమే మనసంఘం సంస్కర్త అన్నారు. రాజ్యాంగం అణగారిన వర్గాలకు అండగా నిలిచిం దన్నారు.రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ అంజలి ఘటిస్తున్నామన్నారు.
2023 ఏప్రిల్‌లో విజయవాడలో 125 అడుగుల బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించబోతు న్నామన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమా లను అమలు చేస్తున్నామన్నారు.ఈ క్రమంలో 30లక్షల మందికి పేదలకు నివేశన స్థలాలు,ఇళ్ళు ఇస్తున్నామన్నారు.రాజధాపి ప్రాంతంలో పేదలకు ఇళ్లు ఇస్తామంటే సామాజిక సమతుల్యత దెబ్బతిం టుందని కొన్ని రాజకీయ వర్గాలు వాదిస్తున్నాయ న్నారు. ఇటువంటి రాజ్యాంగ వ్యతిరేక శక్తులు పేద విద్యార్థులకు ఆదునిక విద్య వద్దనే రీతిలో వ్యవహరిస్తున్నాయన్నారు.పేద వర్గాలకు చెందిన విద్యార్థులకుఆంగ్లమాధ్యమం అందుబాటు లోకి తీసుకుని వచ్చామన్నారు. అయితే ≫2


శ్రీహరికోట నుంచి నిప్పులు చెరుగుతూ నింగికి దూసుకెళ్తున్న పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్

## రెండు వేర్వేరు కక్ష్యల్లో
# 9 ఉపగ్రహాలు

పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ప్రయోగం సక్సెస్

షార్‌లో రెండు గంటలు పైగా ఉత్కంఠ

ఇఒఎస్ 06 ఉపగ్రహంతో సముద్రాలపై అధ్యయనం

ఇక అంతరిక్షం నుంచి చేపల సమూహం గుర్తింపు

భూటాన్ శాట్‌తో బలపడిన బంధం

ఇస్రో అంతరిక్ష విజ్ఞానంలో కొత్త అధ్యాయం : ప్రధాని మోడీ

పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట

అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాలు ఎన్నెన్నో జరుగుతున్నప్పటికీ శనివారం మధ్యాహ్నం ఇస్రో ఒక సరికొత్త చరిత్ర సృష్టించింది. పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ అంతరిక్షంలో ప్రవేశించిన తర్వాత ఒక పెద్ద ఉపగ్రహాన్ని క్షేమంగా కక్ష్యలో జారవిడిచి మళ్లీ దిశను మార్చుకొని కిందికి దిగి ఎనిమిది చిన్న ఉపగ్రహాలను వేరే కక్ష్యలోకి చేర్చింది. దీనితో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ఉబ్బితబ్బి బ్బయ్యారు. ఎటువంటి సంక్లిష్టమైన ప్రయోగం అయినా సక్సెస్ సాధించి తీరుతామన్న నమ్మకాన్ని రెట్టింపు చేసుకున్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ఈ ప్రయోగ విజయం తర్వాత మన అంతరిక్ష విజ్ఞానంలో కొత్త అధ్యాయం మొదలైందని సగర్వంగా ట్వీట్ చేశారు. శనివారం శ్రీహరికోటలోని సతీష్‌థవన్ స్పేస్‌సెంటర్ (షార్) నుంచి నాలుగు దశల నిర్మాణం కలిగిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 56వ రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి శాస్త్రవేత్తలు ముందుగా ప్రకటించినట్లుగానే సరగ్గా 11.56 గంటలకు ఈ రాకెట్ తొమ్మిది ఉపగ్రహాలతో నిప్పులు చెరుగుతూ నింగికి ఎగిసింది. అక్కడికి అతి దగ్గరలో వీక్షకుల గ్యాలరీలో పదివేల మందికి పైగా చప్పట్లు కేరింతలతో ఈ రాకెట్ ప్రయోగాన్ని తిలకించారు. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో భారత శాస్త్రవేత్తలతో పాటు కమర్షియల్ ఉపగ్రహాల రూపకర్తలు, భూటాన్ దేశానికి చెందిన ప్రతినిధులు, ఆ దేశమంత్రి ఉన్నారు. సాధారణంగా పిఎస్ఎల్‌వి రాకెట్ ప్రయోగాలంటే ≫2

# భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ప్రామాణికం
## -గవర్నర్ హరిచందన్



అంబేద్కర్‌కు నివాళిని అర్పిస్తున్న గవర్నర్ హరిచందన్

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత ప్రామాణిక విలువలు కలిగిన అత్యుత్తమ రాజ్యాంగం భారతదేశానికి ఉందని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ప్రపంచంలో చెక్కు చెదరని ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశం ఇతర దేశాలతో చక్కటి దౌత్య సంబంధాలను కలిగి ఉన్నాయన్నారు. రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితోనే ప్రధాని నరేంద్ర మోడీ అత్యంత సాహసోపేతంగా ప్రపంచ యుద్ధాన్ని నియంత్రించారన్నారు. రష్యా,ఉక్రెయిన్ దేశాల నడుమ జరుగుతున్న యుద్ధాన్ని ఇతర దేశాలు భాగస్వామ్యం కాకుండా నియంత్రించగలిగా రన్నారు. రష్యా మనకు సుదీర్ఘకాలం నుంచి మిత్రదేశంగా ఉందని,చైనా ప్రతికూల ఆలోచనలతో ఉందన్నారు.అయినప్పటికి ప్రధాని మోడీ తటస్థగా వ్యవహరించారన్నారు. సంక్షోభ ≫2


శనివారం సుప్రీంకోర్టులో జరిగిన రాజ్యాంగ దినోత్సవంలో ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న సిజెఐ చంద్రచూడ్

# ప్రాథమిక విధులు మరవొద్దు
## రాజ్యాంగ దినోత్సవ సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశం మరింత ఉన్నతశిఖ రాలకు ఎదగాలంటే పౌరులు తమ ప్రాథమిక విధు లను నిర్వర్తించడం ప్రథమ కర్తవ్యంగా భావించా లని పేర్కొన్నారు. భారత్ శతాబ్ది స్వాతంత్ర్య వేడుకలవైపు పయనిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కుల కర్తవ్య విదినిర్వహణను విస్మరించకూడ దన్నారు. రాజ్యాంగదినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ నేడు మొత్తంప్రపంచమే భారత్ వైపుచూస్తోందని, దేశంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమంతోపాటు సత్వర అభివృద్ధి, ఆర్థిక వృద్ధికి ప్రపంచ దేశాలు ఆకర్షితులవుతున్నాయన్నారు. మహాత్మాగాంధీ సూచించిన సూత్రాలను గుర్తుచేస్తూ రాజ్యాంగంప్రసాదించిన ప్రాథమిక హక్కులతో తమ బాధ్యతలను చిత్తశుద్ధితో ప్రతి పౌరుడు నిర్వర్తిం చాలని మరింత అంకితభావంతో వ్యవహరించాలని సూచించారు. అది ఒక వ్యక్తి అయినా లేక సంస్థ అయినా సరే మన విదులు మనకు తొలి ప్రాధాన్యంగా ఉండాలన్నారు. ప్రస్తుతం ≫2

# కొత్త సిఎస్‌గా అరమణే!

**విజయవాడ, నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన ప్రధాన కార్యదర్శిగా గిరిధర్ అరమణే పేరు తెరమీదకు వచ్చింది.1988 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం రక్షణశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారుజ ఈ మేరకు గిరిధర్‌ను రిలీవ్ చేయాలని కేంద్రానికి లేఖ రాసినట్లు సమాచారం.ఇప్పటికే శనివారం సీఎంతో జగన్ గిరిధర్ అరమణ బేటీ అయ్యారు.రక్షణ శాఖ కార్యదర్శిగా ప్రస్తుతం పనిచేస్తున్న దిశలో ఆయన సమావేశానికి సంబంధించి వచ్చిన కథనాలకు ≫2

# 6511 పోలీసు ఉద్యోగాల భర్తీ

హోంగార్డులకు కేటగిరీల వారీగా 5 నుంచి 25% రిజర్వేషన్లు

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలీస్‌శాఖలో భారీగా ఉద్యోగాలను భర్తీ చేయనున్నది. ఇందుకు సిఎం జగన్ అనుమతిని ఇచ్చారు. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రచరిత్రలో తొలి సారిగా పోలీసు నియామకాల్లో హోంగార్డులకు రిజర్వేషన్లు కల్పించారు. సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్), ఎపీఎస్పీ, ఎస్ఎఆర్‌సీపీఎల్, కానిస్టేబుళ్ల పోస్టుల ఎంపికలో వారికి రిజర్వేషన్ కల్పిం చారు. అంతేకాకుండా పోలీసుశాఖల కమ్యూని కేషన్లు, ఫిట్టర్- ఎలక్ట్రీషియన్, మెకానిక్స్, డ్రైవర్ పోస్టుల నియామకాల్లోను రిజర్వేషన్లు కల్పించారు. ఈ రిజర్వేషన్లు పురుష, మహిళా హోంగార్డులకు వర్తిస్తాయి. ఆయా కేటగిరిలను అనుసరించి 5 నుంచి 25శాతం వరకు రిజర్వే షన్లు హోంగార్డులకు వర్తిస్తాయి. రాష్ట్రంలోని 6,511 పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు ముఖ్యమంత్రి జగన్ హోంశాఖ అధికారుల సమావేశంలో ప్రకటిం చారు. నియామక ప్రక్రియను త్వరగా ప్రారం భించాలని అధికారులకు సూచించారు. ఒకటి. రెండు రోజుల్లో దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు హోంశాఖ వర్గాలు తెలిపాయి. పోలీసు పోస్టుల భర్తీ కోసం డిసెంబర్‌లో దరఖాస్తుల స్వీకరించి, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాత పరీక్ష, ఫిజికల్ టెస్టులు నిర్వహించనున్నట్లు ≫2


శనివారం మధ్యప్రదేశ్‌లో పాదయాత్రచేస్తూ ఒలింపిక్స్ మెడలిస్ట్ బాక్సర్ విజేందర్ సింగ్‌తో కలిసి మీసం మెలేస్తున్న రాహుల్ గాంధీ

# మీసం మెలేసిన రాహుల్

2లో

## త్వరలో 10 పోర్టుల రాష్ట్రంగా ఎపి: విజయసాయి

**విశాఖపట్నం, నవంబరు 26, ప్రభాతవార్త:** పారిశ్రామిక ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. దేశంలో అత్యధిక ఎగుమతి, దిగుమతులు నిర్వహించే 10 పోర్టులు ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీర ప్రాంత అభివృద్ధి, పోర్టుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టిసారించడం ద్వారా ఈ ఘనత సాధ్యపడిందని అన్నారు.

**ఎపి సిఎం ఎంఎస్ యాప్‌తో పట్టణాల్లో రోడ్డుసమస్యలకు చెక్**

పట్టణాభివృద్ధిశాఖకు సంబంధించి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే లక్ష్యంతో నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పారదర్శకత, సాంకేతికతకు పెద్దపీట వేసే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇందుకోసం ఏపీ సీఎం ఎంఎస్ పేరిట ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తోందని అన్నారు. ఈయాప్ ద్వారా నగరాలు, పట్టణాల్లో రోడ్డు సంబంధిత సమస్యలపై ప్రజలు ఫోటో తీసి అప్లోడ్ చేయగానే నిర్ధిష్ట వ్యవధిలోగా మరమ్మతులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటుందని ≫2

# ఏదీ బ్రహ్మోత్సవ 'బహుమానం'!

## నెలన్నర రోజులు దాటినా ఉలుకూపలుకు లేని టిటిడి

## ఉద్యోగులకు చెల్లింపులపై రకరకాల అపోహాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు బ్రహ్మదేవుడే స్వయంగా కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామికి జరిపించే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు తరలి వచ్చే అశేషభక్తజనానికి చిన్నపాటి అసౌకర్యం, ఇబ్బంది తలెత్తకుండా సౌకర్యాలు కల్పించడంలో టిటిడి యంత్రాంగం(ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది) అహర్నిశలు సేవలందిస్తారు. ఈ బ్రహ్మోత్సవాల రోజుల్లో ఆలయంలో మూలవిరాట్టుదర్శనంతో బాటు మాఢవీధుల్లో రోజుకు రెండు వాహనసేవలను వీక్షిం చేలా సకల సౌకర్యాలు కల్పించడంలో ఉద్యోగుల పాత్ర కీలకం. సంవత్సరంలో అన్ని రోజులు, ప్రత్యేక పర్వదినాల్లో సేవలందించడం ఒక ఎత్తయితే బ్రహ్మోత్స వాలు జరిగే ఆ తొమ్మిదిరోజులు భక్తులకు అందించే సేవలు మరో బాధ్యతతో కూడుకుంటాయి. అంతటి విశిష్టత ఉన్న ఆ రోజుల్లో రాత్రి,పగలుకష్టించి సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే బహుమానం ప్రకటించడం ఆనవాయితీ. ఐదారుదశాబ్దాలనుంచి బ్రహ్మోత్సవ బహుమానాన్ని ఉద్యోగులకు టిటిడి యాజ మాన్యం చెల్లిస్తుంది. ఇలా తిరుమల తిరుపతితోబాటు పరిసరాల్లోని ఆలయాల్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ ఈ బహుమానం వేతనంతోబాటు చెల్లిస్తారు. ఇదీ ఏటా జరిగే తంతు. అయితే గత రెండు సంవత్సరాలుగా కరోనా కార ణంగా బ్రహ్మోత్సవాలు మాఢవీధుల్లో నిర్వహించక పోవడం, స్వామివారి ఆదాయానికి భారీగా గండిపడటంతో బహుమానం చెల్లించలేకపో యింది. ఈ ఏడాది తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య గత తొమ్మిదినెలలుగా అనూహ్యంగా రెట్టింపుకావడం, భక్తులు ముడుపులుగా చెల్లించే కానుకల హుండీ ఆదాయం దాదాపు వెయ్యికోట్ల రూపాయలపైమాటగానే చేకూరింది.
ఈ నేపధ్యంలో గత అక్టోబర్ 5వతేదీ తిరుమలలో వెంకన్న బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా విజయవం తంగా ముగిశాయి. ఆ తరువాత బ్రహ్మోత్సవ బహుమానం టిటిడి యాజమాన్యం ప్రకటించాల్సి ఉంది. అయితే ఈ ఏడాది ఉద్యోగ సంఘాల్లో బ్రహ్మోత్సవ బహుమానంపై అపోహాలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు అధికారుల తీరుతో తిరుమలకొండపై బ్రహ్మోత్సవాలు జరిగాయని, కొండపై భక్తులకు సేవలందించిన ఉద్యోగులు, సిబ్బందికి ≫2

# ఆరుగురు ఐఎఎస్ అధికారుల బదలీ

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తాజా ఆరుగురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేసింది. శనివారం ఆ మేరకు ఉత్తర్వు లను జారీ చేసింది. ఎస్,తేజ్‌భరత్‌ను తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్ట రుగా బదిలీ చేసింది. చామకూరి శ్రీధర్‌కు సీసీఎల్‌ఏలో విజిలెన్స్ జాయింట్ సెక్రటరి పోస్టింగ్ ఇచ్చింది. అపరాజితసింగ్‌ను కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించింది. మహేష్‌కుమార్‌ను పంచాయతీరాజ్ శాఖ అదనపు కమీషనర్‌గా బదిలీ చేసింది.
టీ. నిశాంతిను నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించింది. ఎన్,మౌర్యను సాధారణ పరిపాలన శాఖ రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



రాకెట్ ప్రయోగ విజయం తర్వాత షార్‌లో శాస్త్రవేత్తల విజయ దరహాసం

# రాజ్యాంగ స్ఫూర్తితో 'సంక్షేమం'

≫కొన్ని రాజకీయపక్షాలు ఈ అంశాన్ని వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఈ నయా అంటరానితనం నుంచి విద్యార్థులకు సీబీఎస్ఈ అమలు చేస్తున్నామన్నారు.సంస్కరణల ద్వారా అసమానతలు, అహంకారం, పెత్తందారితనంపై దండయాత్ర చేస్తున్న ప్రభుత్వం తమదన్నారు.మహిళల ఆర్థిక సామాజిక అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. గ్రామ స్వరాజ్యానికి రూపకల్పన చేసిన ప్రభుత్వం మనదన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో మార్పులుతీసుకొచ్చామన్నారు. గ్రామ సచివాయాలు,వాలంటీర్ల వ్యవస్థను అమలు చేస్తున్న తొలి రాష్ట్రం అన్నారు. ఎపి,నామినేటేడ్ పదవులు,పనుల్లో బీసీలు,ఎస్సీ లు,ఎస్టీలు మైనార్టీలకు 50 శాతం ఇస్తున్న ప్రభుత్వం మనదేనన్నారు.అక్కా చెల్లిమ్మల పేర్లుతోనే ఇళ్ల పట్టాలు ఇస్తున్నామన్నారు.అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలతో తారతమ్యాలను తొలిగించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.మంత్రి మండలిలో 70శాతం బీసీలు,ఎస్సీ లు.ఎస్టీలు.మైనార్టీలేనన్నారు.శాసనసభా స్పీకరుగా బీసీని, మండలి చైర్మన్‌గా ఎస్సీ ని, మండలి డిప్యూటీ చైర్మన్‌గా మైనార్టీ వ్యక్తిని నియమించామన్నారు.రాష్ట్రంలోని ప్రజలంతా వర్గాలకు అతీతంగా అభ్యున్నతిని సాధించాలనే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.అంబేద్కర్ ఆశించిన రీతిలో పేదరిక నిర్మూలనను కీలక లక్ష్యంగా స్వీకరించామన్నారు.ప్రతి కుటుంబానికి ఇళ్ళుఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.అంబేద్కర్ మహనీయుడు ఆశయాలకు అనుగుణంగా మహిళలు, విద్యా సామాజిక రంగాల్లో అభ్యున్నతిని సాధించడానికి వీలుగా పలుచర్యలు చేపట్టామన్నారు. స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామానికి,రాజ్యాంగానికి సమానత్వాని ఆచరణలో అర్థం చెపుతూ రాష్ట్ర అభివృద్ధిపథంతో ముందడుగు వేస్తున్నామని సగర్వంగా చెబుతున్నామని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాజ్యాంగం పట్ల అపారగౌరవంతో మూడేళ్ల తమ పరిపాలనలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా అన్ని వర్గాలకు సమన్యాయం చేసేవిధంగా ముందుకు సాగుతున్నామన్నారు.వ్యవసాయరంగానికి 1.27లక్షకోట్లుకుపైగా వ్యయం చేస్తున్నామన్నారు. మూడేళ్లన్నర ఏళ్లలో గ్రామ సచివాలయాల్లోగాని, ఇతర ప్రభుత్వరంగ సంస్థల్లోగాని భారీగా శాశ్వత ఉద్యోగాలను ఇచ్చామన్నారు.ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో భారీగా ఉద్యోగాలను అందించామన్నారు.తమ ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,బీసీ వర్గాలకు పాలన,ఆర్థికస్వాలంబన,సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు. తమ మంత్రి మండలిలో 72శాతంఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,బీసీ వర్గాలకు ప్రాధాన్యతను ఇచా ్చమన్నారు.హక్కులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు.హకులు,వాటి అమలు మధ్య తేడాలను రూపుమాపాలని చర్యలు చేపట్టామన్నారు.రేపు అనేది ప్రతి ఒక్కరికి భవిష్యత్తుపై భరోసా ఇవ్వాలన్నారు.అనేక కారణాలతో ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని,వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని కోరుకున్నారన్నారు. న్యాయబద్ధంగా రావాల్సిన వాటా రావాలని కోరుకున్నారన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా,సామాజికంగా,విద్యాపరంగా మరింత అభివృద్ధిని కోరుకున్నారు.గత ప్రభుత్వ బకాయిలన్ని చిరునవ్వుతో మెసామన్నారు.స్వాతంత్ర్యం ప్రాణవాయువులాంటిదని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు.అది ముమ్మాటికి నిజమన్నారు.మన స్వేచా ్ఛను,రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు.రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు.ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు. పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులేస్తున్నామన్నారు.ఎస్సీ, ఎస్టీలు,మైనార్టీలు మరింతగా అభివృద్ధి చెందాలన్నారు.

# 9 ఉపగ్రహాలు

≫ భారత శాస్త్రవేత్తలకు సక్సెస్ సాధించడం అలవాటైన పని. అయితే ఈ సారి ఈ రాకెట్ ప్రయోగంలో సరికొత్త మార్గం ఎంచుకున్నారు.

**రెండు వేర్వేరు కక్ష్యలలో..**

పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ మోసుకెళ్లిన మన భారతీయ భూ పరిశీలన ఉపగ్రహం 1117 కిలోల బరువు ఉన్న ఇఓఎస్-06 మొదట ఒక కక్ష్యలో ప్రవేశించింది. ఈ రాకెట్ ప్రయోగం అప్పటికే సగానికి మించి విజయవంతమైనట్లు లెక్క. సముద్ర అధ్యయనాల కోసం ఇస్రో రూపొందించిన ఓషన్ శాట్ తరహా ఉపగ్రహం కక్ష్యలో చేరడంతో మొదటిసారి హర్షధ్వానాలు మిన్నంటాయి. అప్పుడే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు మిషన్ డైరెక్టర్ ఎస్ఆర్ బిజు, శాటిలైట్ డైరెక్టర్ టి.సెల్వీలు మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచే మాట్లాడి ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. ఈ రాకెట్ మన ఉపగ్రహాన్ని 17 నిమిషాల 21 సెకన్లలో నిర్ణీత భూ నిర్ణీత సూర్యానువర్తన ధ్రువ కక్ష్యలోకి విడిచిపెట్టింది. అప్పటికి భూమికి 742 కిలోమీటర్ల దూరంలో ఈ దృశ్యం చోటుచేసుకుంది. రాకెట్‌లో అమర్చిన శక్తివంతమైన వ్యవస్థలు మన ఉపగ్రహం విడిపోయే దృశ్యాలను స్పష్టంగా చిత్రీకరించింది. అయితే ఆ తర్వాతే అసలు పరీక్ష మొదలైంది. రాకెట్ వేగాన్ని నియంత్రిస్తూ వేరే దశకు మార్చి కిందికి రప్పించడం ఈ ప్రక్రియ. అప్పటికి మూడు దశలు ముగించుకొని కేవలం నాల్గవ ద్రవ ఇంధన దశ హీట్‌షీల్డ్‌లో మిగిలిన ఎనిమిది ఉపగ్రహాలు మాత్రం ఉన్నాయి. శాస్త్రవేత్తలు సైతం ఊపిరి బిగబట్టి ఈ ప్రయోగాన్ని వీక్షించారు. క్రమేణా విజయతీరాల వైపు రాకెట్‌లోని నాల్గవ దశ శాస్త్రవేత్తల లక్ష్యం మేరకు నడిచింది. ఈ దశలో ట్రస్ట్ ఫైరింగ్ మోటార్ల వల్ల ఇది సాధ్యమైంది. ఈ క్రమంలో ఆర్బిట్‌లను మార్చు చేస్తూ స్టార్ట్.. స్టాప్‌లు సరిచేసుకుంటూ రాకెట్‌ను భూకేంద్రాల నుంచే నడిపించారు. మొదట ధ్రువ స్పేస్ వారు రూపొందించిన అతి చిన్న ఉపగ్రహం థైబోల్ట్ భూమికి 516 కిలోమీటర్ల దూరంలోని సూర్యాను వర్తన ధ్రువకక్ష్యలో ప్రవేశించింది. ఆ తర్వాత వెంటవెంటనే మన రాకెట్ నుంచి యూఎస్ఏ స్పేస్ ఫ్లైట్ వారు ప్రయోగించిన ఆస్ట్రోక్యాస్ట్ ఉపగ్రహాలు నాలుగు వరుసగా కక్ష్యలో చేరాయి. అనంతరం ఫిక్సెల్ ఇండియా వారు రూపొందించిన ఆనంద్ ఉపగ్రహం శాస్త్రవేత్తల లక్ష్యాన్ని చేరుకొని కక్ష్యకు చేరడంతో ఇస్రోలో ఆనందం తొణికిసలాడింది. ఇక మిగిలిన ఇండో భూటాన్ ఉపగ్రహం ఐఎన్ఎస్ 2బి మీద అందరి కళ్లూ కేంద్రీకృతమయ్యాయి. రెండు దేశాల శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురు చూశారు. యూఆర్‌రావు స్పేస్ సెంటర్లో భూటాన్ శాస్త్రవేత్తలు, ఇస్రో శాస్త్రవేత్తలు కలిసి సంయుక్తంగా రూపొందించిన ఐఎన్ఎస్ 2బి ఉపగ్రహం భూమికి 528 కిలోమీటర్లదూరంలో క్షేమంగా విడిపోయింది. ఈ దృశ్యాలు కూడా ఇస్రో చిత్రీకరించింది. అప్పటికి రాకెట్ ప్రయోగం జరిగి 125 నిమిషాలు సమయం తీసుకుంది.

**ప్రధానితో పాటు పలువురి అభినందనలు**

పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ప్రయోగ విజయంతో ప్రధాని నరేంద్రమోదీతో పాటు పలువురు ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. ఇటువంటి ప్రయోగాలు మరిన్ని విజయవంతంగా జరపాలని ఆకాంక్షించారు. ఈ రాకెట్ ప్రయోగం తర్వాత కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జయశంకర్ కొత్తఢిల్లీ నుంచి శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతూ మాట్లాడారు. భూటాన్ దేశపు విదేశీ కమ్యూనికేషన్ల శాఖ మంత్రి థైమాడోన్యన్ వాంగ్డీ మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి మాట్లాడుతూ తమ కోసం ఒక ఉపగ్రహాన్ని రూపొందించి ప్రయోగించిన భారత ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. రెండేళ్ల నుంచి ఈ ఉపగ్రహ తయారీలో పాలుపంచుకుంటున్నామని తెలిపారు. 2019లో మోడీ భూటాన్ వచ్చినప్పుడు తమకు ఇచ్చిన హామీ మేరకు ఉపగ్రహాన్ని తయారు చేసి ప్రయోగించారని, ఇది తమ దేశంలోని భూపరిశీలనకు ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. అనంతరం ఇస్రోఛైర్మన్ ఎస్.సోమనాథ్ మాట్లా డుతూ ఈ ప్రయోగం ఇస్రోలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని చెప్పారు. ఇందుకు సహకరించిన భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం తొమ్మిది ఉపగ్రహాలు కూడా ఖచ్చితమైన కక్ష్యలలో చేరి బాగా పనిచేస్తున్నాయని చెప్పారు. సోలార్ ప్యానళ్లు విచ్చుకొని శాటిలైట్ల పనితీరు భూకేంద్రాలకు అందినట్లు చెప్పారు. ధ్రువ స్పేస్ ఫిక్సెల్ ఇండియా వారితో పాటు స్పేస్ ఫ్లైట్ వారు కూడా ఆయా ప్రాంతాల నుంచి ఉపగ్రహాల పనితీరును తెలుసుకొని ఆనందం వ్యక్తపరిచారు.



శనివారం కాశ్మీర్‌లో ఇగవర్నెన్స్‌పై జరిగిన సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జితేంద్రసింగ్

# ఏదీ బ్రహ్మోత్సవ 'బహుమానం'!

≫మాత్రమే బహుమానం చెల్లిస్తే బావుంటుందనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ తీవ్రంగా చర్చజరుగుతున్నట్లు చెబుతున్నారు. కానీ బ్రహ్మోత్సవాలు తిరుమలకే పరిమితంకాదని, తిరుపతిలోనూ ఉద్యోగులు పలు రకాలుగా ప్రణాళికప్రకారం విధులు నిర్వహిస్తారనేది ఉద్యోగ సంఘాల నాయకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో టిటిడిలో ఇదివరకు ఎలాంటి ఆనవాయితీ అమలుచేశారో అదే ప్రకారం బ్రహ్మోత్సవ బహుమానం చెల్లించాలనే వాదన వినిపిస్తున్నారు.

**బహుమానంపై తర్జనభర్జనలు!**

సాధారణంగా ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే టిటిడి యాజమాన్యం బహుమానంపై ఓ ప్రకటన చేస్తుంది. అయితే ఈ ఏడాది నెలన్నరరోజులుపైగానే కావస్తున్నా ఇప్పటి వరకు బ్రహ్మోత్సవ బహుమానం చెల్లింపుపై ప్రకటన వెలువరించకపోవడం వెనుక అపోహలు వ్యక్తమవుతున్నాయి. టిటిడిలో ప్రస్తుతం 6,500 మంది వరకు శాశ్వత ఉద్యోగులు, సిబ్బంది, 12వేలమంది వరకు కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు. శాశ్వత ఉద్యోగులకు 16వేల రూపాయలు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి 8వేల రూపాయలు బహుమానం చెల్లిస్తారు. అయితే ఇప్పటికే బ్రహ్మోత్సవ బహుమానం మంజూరు విషయంపై టిటిడి ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు కన్వీనర్లు గోల్కొండ వెంకటేశం, జి.వెంకటరమణారెడ్డి, జె.భాస్కర్, ఎం.ప్రసాదరావు, ఎస్.కల్పన,ఎం.నాగార్జున తదితరులు ఏకంగా టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. టిటిడిలో తిరుమల,తిరుపతిలో ఉన్న ఉద్యోగులందరికీ బహుమానం వర్తింపజేయాలని కోరారు. దీనిపై ఛైర్మన్ సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

అయితే త్వరగా బ్రహ్మోత్సవ బహుమానం ప్రకటన చేసి అపోహలు తొలగించాలని కోరుతున్నారు. ఇప్పటికే టిటిడి ఉద్యోగులకు,విశ్రాంత ఉద్యోగులకు బ్రహ్మోత్సవ కానుకగా ఒక పెద్ద లడ్డు, ఒక వడ కూడా అందించారు.

# ప్రామాణికం

≫ పరిస్థితుల్లో సైతం రష్యా,ఉక్రెయిన్ దేశాల అధ్యక్షులతో ఆయన మాట్లాడగలిగారన్నారు. యుద్ధానికి దూరంగా భారత్‌దేశం తటస్థవైఖరితో ఉందన్నారు.విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏపీ ప్రభుత్వం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ వేడుకల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సిఎం జగన్ నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ స్ఫూర్తిదాయక ప్రసంగం చేస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు తలమానికంగా నిలిచిందన్నారు. పౌరుల హక్కులు నిర్భయంగా నిర్భీతిగా నిజాయితీగా నిలద్రొక్కునేందుకు రాజ్యాంగం దోహదపడింద న్నారు. స్వేచ్ఛగా భావ ప్రకటనను చేసుకునే అంశాలను వెల్లడించారు.70దశకంలో దేశంలో చోటు చేసుకున్న జయప్రకాశ్‌నారాయణ ప్రజా స్వామిక ఉద్యమం, జనతా పార్టీ నేతృత్వంలో మొర్జాజీదేశాయ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం వంటి ప్రజాస్వామిక వ్యవస్థలోని మార్పులను గవర్నర్ హరిచందన్ తన ప్రసంగంలో ప్రస్తావించారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:26/11/22

| DAY - SINGAM SERIES Dr No:162 | DAY - KUIL SERIES Dr No:162 |
|---|---|
| 1st Prize Rs.100000/- 479679 | 1st Prize Rs.100000/- 637887 |
| 2nd Prize Rs.7000/- 77639 | 2nd Prize Rs.7000/- 27111 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15605 18185 28375 34344 43732 | 23602 27489 31824 33084 38440 |
| 45168 63808 65614 82104 89621 | 47966 48159 63152 71965 89509 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1171 2424 2575 2809 3646 5219 5263 | 0540 1257 2338 3959 4602 5661 5981 |
| 5734 8753 9977 | 7209 8227 9457 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1838 2254 3138 5154 6133 6355 6435 | 1840 2272 2358 4074 6688 6946 7563 |
| 8240 8624 9442 | 7923 8950 9196 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0127 1253 2455 4603 6314 7067 8581 | 0302 2242 3590 4549 6171 7917 8868 |
| 0137 1284 3191 4640 6365 7072 8582 | 0424 2315 3683 4735 6210 8082 8951 |
| 0327 1594 3315 4659 6391 7254 8603 | 0630 2385 3725 5048 6235 8137 9099 |
| 0340 1688 3516 4685 6483 7307 8632 | 0684 2404 3761 5049 6478 8173 9106 |
| 0498 1703 3553 4864 6547 7348 8734 | 0728 2446 3811 5133 6608 8265 9116 |
| 0615 1727 3582 5129 6550 7556 8820 | 0983 2464 3891 5243 6722 8302 9305 |
| 0653 1834 3602 5169 6571 7684 8968 | 1098 2624 3921 5616 6724 8367 9378 |
| 0662 1894 3708 5651 6671 7939 9176 | 1212 2854 3980 5655 7053 8395 9461 |
| 0780 1903 3878 5683 6722 8229 9431 | 1358 2932 4022 5845 7272 8496 9513 |
| 0838 1918 4294 5749 6725 8440 9847 | 1365 2966 4153 5856 7319 8509 9618 |
| 0947 2089 4411 5811 6791 8445 | 1473 3104 4278 5862 7332 8616 |
| 0957 2188 4412 5865 6803 8492 | 1585 3271 4297 6009 7519 8639 |
| 1008 2265 4489 5964 6815 8498 | 1820 3318 4304 6044 7795 8732 |
| 1098 2290 4511 6056 6821 8521 | 1882 3422 4478 6076 7838 8750 |
| 1247 2388 4588 6170 7036 8531 | 2232 3562 4506 6079 7844 8846 |

### ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:26/11/22

| DAY - ROSA SERIES Dr No:162 | DAY - DEER SERIES Dr No:162 |
|---|---|
| 1st Prize Rs.100000/- 372846 | 1st Prize Rs.100000/- 578392 |
| 2nd Prize Rs.7000/- 22207 | 2nd Prize Rs.7000/- 25325 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22506 22690 38875 41860 51833 | 00683 04943 05724 19834 20435 |
| 64686 71545 71838 84029 87104 | 25768 30710 35453 37163 45902 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2167 2611 2689 3430 3435 3596 4108 | 0192 0476 0643 1787 2652 4042 5574 |
| 4518 6808 7372 | 5799 6031 6725 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1090 1395 2015 2079 4394 5248 6996 | 0940 0971 1031 4590 5526 5779 6732 |
| 8151 8414 9307 | 9136 9350 9913 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0186 2236 3720 4772 6731 7738 9195 | 0065 0887 2551 4029 5828 7434 8788 |
| 0292 2357 3787 5336 6801 7755 9219 | 0135 0924 2639 4082 5859 7546 8958 |
| 0838 2465 3838 5392 6864 7775 9306 | 0196 0996 2676 4257 6009 7580 8993 |
| 1030 2536 3904 5395 6913 7812 9346 | 0370 1001 2686 4514 6011 7671 9213 |
| 1095 2647 3967 5591 6988 7829 9488 | 0407 1283 3031 4645 6147 7714 9384 |
| 1208 2730 3978 5644 7035 8075 9539 | 0516 1317 3037 4648 6205 7751 9600 |
| 1211 2745 3994 5651 7085 8209 9774 | 0522 1421 3039 4687 6447 7905 9685 |
| 1273 2823 4228 5677 7154 8260 9899 | 0550 1462 3231 4892 6661 7974 9784 |
| 1407 2847 4257 5823 7181 8416 9904 | 0583 1484 3320 5023 6687 8086 9889 |
| 1409 2956 4275 6006 7195 8754 9990 | 0641 1592 3423 5098 6778 8258 9964 |
| 1548 2971 4364 6055 7344 8827 | 0665 1646 3588 5100 7039 8409 |
| 1699 2999 4529 6168 7360 8838 | 0731 1753 3646 5436 7074 8436 |
| 1940 3089 4536 6181 7492 8954 | 0736 2258 3667 5533 7079 8473 |
| 2062 3275 4568 6530 7587 9060 | 0811 2434 3728 5537 7145 8598 |
| 2078 3625 4753 6713 7717 9073 | 0821 2484 4022 5661 7425 8688 |

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:26/11/22

| DAY - THANGAM SERIES Dr No:162 | DAY - VAIRAM SERIES Dr No:21 |
|---|---|
| 1st Prize Rs.100000/- 585624 | 1st Prize Rs.50000/- 417685 |
| 2nd Prize Rs.7000/- 65011 | 2nd Prize Rs.7000/- 29930 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02729 03240 09909 09979 38688 | 10996 19466 25055 38200 47693 |
| 50486 63552 82162 87159 97630 | 66045 73323 84070 96919 97831 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2611 3201 5569 6040 6986 7012 8140 | 0027 0931 1582 2305 4598 6285 6331 |
| 8603 9091 9172 | 6710 6967 8314 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0531 1177 2244 2796 4734 5801 6226 | 0573 3095 3622 5833 6411 6476 7264 |
| 6849 8604 9476 | 7687 7821 9684 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0266 1936 3716 4955 6210 7476 9240 | 0035 1091 2943 4863 6008 7835 9293 |
| 0347 2081 3722 5125 6222 7608 9284 | 0134 1376 2946 4990 6026 7908 9413 |
| 0386 2347 3791 5132 6373 7621 9286 | 0235 1592 3165 5062 6189 7987 9482 |
| 0478 2544 3845 5305 6392 7624 9439 | 0273 1671 3307 5277 6306 8029 9495 |
| 0584 2591 3943 5362 6538 7869 9470 | 0284 1694 3336 5309 6405 8140 9828 |
| 0706 2829 4080 5391 6811 7870 9495 | 0405 1824 3343 5329 6483 8212 9843 |
| 0907 2832 4120 5616 6826 8357 9535 | 0431 2025 3455 5359 6869 8278 9856 |
| 0991 3079 4381 5754 6968 8528 9634 | 0541 2145 3532 5430 6901 8393 9861 |
| 1049 3165 4474 5782 7034 8649 9680 | 0610 2149 4035 5515 7085 8464 9872 |
| 1285 3355 4520 5837 7068 8847 9978 | 0622 2297 4109 5581 7122 8583 9961 |
| 1520 3364 4552 5856 7104 8865 | 0662 2388 4341 5727 7422 8602 |
| 1584 3433 4553 5929 7297 9015 | 0813 2605 4510 5737 7470 8616 |
| 1591 3472 4765 5937 7399 9033 | 0987 2852 4571 5942 7494 8709 |
| 1863 3523 4813 6006 7400 9082 | 1019 2856 4714 5969 7765 8949 |
| 1883 3607 4929 6087 7415 9181 | 1034 2860 4841 5974 7804 8978 |

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:26/11/22

| DAY - NALLANERAM SERIES Dr No:162 | DAY - MANI SERIES Dr No:21 |
|---|---|
| 1st Prize Rs.50000/- 748306 | 1st Prize Rs.50000/- 925777 |
| 2nd Prize Rs.7000/- 04910 | 2nd Prize Rs.7000/- 97901 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04885 16052 33053 38451 45904 | 00828 04403 17869 19327 38719 |
| 48979 64923 68098 76679 90356 | 39378 61833 68637 86290 96504 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0906 1984 2925 4396 5969 6315 6447 | 1133 2360 2805 3199 3617 3913 5538 |
| 6502 6979 9026 | 7222 7373 7614 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1863 2248 3856 4173 4178 4739 5994 | 0013 0685 1197 2222 4745 5330 7339 |
| 7701 8675 9710 | 8244 9425 9620 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0073 1098 2024 3469 5479 7649 9202 | 0097 2402 3215 4939 5832 7375 8699 |
| 0116 1134 2101 3480 5558 7748 9203 | 0245 2429 3237 4975 6057 7591 8880 |
| 0124 1155 2268 3542 5631 7762 9336 | 0403 2494 3518 5008 6077 7628 8944 |
| 0143 1179 2475 3569 5922 7818 9361 | 0497 2495 3647 5099 6080 7677 9193 |
| 0239 1182 2479 3714 6098 7847 9516 | 0615 2510 3694 5168 6260 7684 9316 |
| 0261 1201 2555 3872 6177 8023 9518 | 0632 2550 3911 5211 6268 7814 9479 |
| 0350 1206 2576 4228 6234 8039 9520 | 0786 2669 4043 5282 6367 7846 9546 |
| 0400 1370 2664 4291 6374 8204 9640 | 0794 2900 4160 5292 6369 7862 9800 |
| 0586 1508 2693 4371 6477 8407 9655 | 0890 2949 4172 5301 6476 8052 9807 |
| 0602 1668 2757 5003 6498 8414 9945 | 1054 2951 4259 5385 6525 8194 9871 |
| 0604 1704 2918 5205 7103 8438 | 1264 3050 4343 5450 6655 8198 |
| 0641 1824 3078 5238 7299 8460 | 1273 3129 4422 5525 6668 8205 |
| 0713 1913 3121 5323 7387 8461 | 1429 3158 4577 5689 6700 8228 |
| 0794 1962 3129 5343 7522 8531 | 2000 3159 4602 5753 7212 8381 |
| 0943 2021 3224 5436 7625 8628 | 2393 3184 4652 5799 7365 8603 |

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:26/11/22

| DAY - KUMARAN SERIES Dr No:162 | DAY - VISHNU SERIES Dr No:162 |
|---|---|
| 1st Prize Rs.50000/- 523992 | 1st Prize Rs.50000/- 137241 |
| 2nd Prize Rs.7000/- 55688 | 2nd Prize Rs.7000/- 47849 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04396 25810 30665 42387 43268 | 22963 24437 49210 57183 59526 |
| 44693 47259 51614 52586 73659 | 65640 74559 83511 89449 98702 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0482 1684 2986 4048 5330 5576 5956 | 1930 2869 4429 4590 4859 5398 5459 |
| 8332 8718 8823 | 7528 8733 9798 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0257 0951 1861 2464 3075 5670 6959 | 0345 2255 3001 3852 4514 5639 6291 |
| 8887 9709 9832 | 7916 9228 9835 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0039 1552 2826 5006 6477 8010 9210 | 0076 1413 2925 4415 5773 7552 8730 |
| 0040 1637 2940 5013 6604 8064 9494 | 0139 1432 2966 4460 5781 7738 8777 |
| 0058 1932 3305 5025 6621 8129 9542 | 0436 1434 3027 4564 5911 7794 8905 |
| 0067 2062 3444 5071 6627 8174 9570 | 0578 1709 3135 4687 5936 7813 9201 |
| 0249 2075 3803 5076 6736 8229 9571 | 0654 1768 3425 4715 5993 7946 9208 |
| 0540 2131 3886 5235 6770 8418 9606 | 0680 1906 3528 4927 6014 7949 9318 |
| 0629 2167 3890 5431 6868 8512 9720 | 0744 1919 3544 4938 6394 7964 9439 |
| 0660 2258 3910 5456 6930 8621 9803 | 0914 1979 3700 5016 6604 8100 9664 |
| 1086 2348 4077 5544 7059 8630 9900 | 0919 2102 3759 5127 6664 8121 9763 |
| 1106 2360 4130 5681 7203 8634 9972 | 0973 2121 3769 5181 6756 8133 9999 |
| 1168 2439 4293 6121 7307 8698 | 1043 2344 3990 5267 6852 8271 |
| 1265 2466 4314 6162 7484 8831 | 1059 2422 4011 5309 6908 8297 |
| 1443 2500 4804 6239 7655 9076 | 1084 2851 4073 5435 6921 8329 |
| 1487 2623 4891 6293 7922 9168 | 1343 2862 4307 5496 7331 8413 |
| 1549 2806 4900 6305 7970 9199 | 1361 2866 4370 5541 7518 8553 |

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:26/11/22

| SWARNALAXMI SERIES Dr No:162 | DAY - LION SERIES Dr No:21 |
|---|---|
| 1st Prize Rs.50000/- 859718 | 1st Prize Rs.50000/- 647859 |
| 2nd Prize Rs.7000/- 61901 | 2nd Prize Rs.7000/- 71192 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15588 26438 37321 48813 59395 | 14512 25875 36504 47231 58250 |
| 61111 72301 83245 83862 94133 | 69176 69796 71865 82781 93434 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1240 2884 3434 3792 3962 4932 5152 | 0226 0355 4671 5389 5853 6346 6526 |
| 5582 5719 6857 | 7471 7799 9946 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3129 3999 4061 5223 7098 7696 8962 | 0332 1626 2656 2719 5051 6194 6275 |
| 9124 9188 9588 | 6754 8424 8854 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0390 1608 3043 4321 5587 6668 8942 | 0081 1370 2901 4089 5422 6585 8464 |
| 0447 1664 3079 4436 5676 6750 9049 | 0109 1510 3206 4269 5633 6663 8587 |
| 0450 1694 3165 4687 5704 6753 9059 | 0219 1688 3216 4295 5739 7253 8769 |
| 0605 1706 3198 4729 5713 6971 9189 | 0345 1727 3245 4361 5766 7333 8969 |
| 0621 1860 3220 4732 5767 7593 9324 | 0391 1824 3266 4411 5780 7366 9110 |
| 0623 1931 3266 4823 6023 7782 9427 | 0417 1849 3316 4445 5837 7616 9556 |
| 0659 2315 3326 4842 6092 7928 9531 | 0502 1853 3392 4470 5916 7727 9584 |
| 0681 2323 3356 4918 6190 7965 9704 | 0509 1916 3454 4472 6084 7734 9674 |
| 0686 2492 3515 5024 6282 8030 9967 | 0658 1920 3492 4558 6090 7903 9720 |
| 0773 2494 3574 5047 6294 8039 9969 | 0795 1981 3502 4808 6168 7967 9910 |
| 0783 2531 3676 5144 6338 8249 | 0838 2138 3620 4814 6172 8048 |
| 0852 2656 3782 5163 6535 8435 | 1097 2386 3721 4895 6278 8065 |
| 1103 2697 3816 5234 6541 8479 | 1127 2569 3799 4962 6279 8183 |
| 1268 2718 4136 5462 6545 8595 | 1270 2592 3812 5073 6438 8231 |
| 1362 2840 4311 5487 6580 8731 | 1331 2877 3938 5228 6564 8352 |

# మీసం మెలేసిన రాహుల్

## జోడో యాత్రలో సరదా ఇన్నింగ్స్

భోపాల్, నవంబరు 26: కన్యాకుమారినుంచి కాశ్మీర్‌వరకూ ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడోయాత్రకు ప్రజలనుంచి విశేష ఆదరణ లభిస్తోంది. దీనికితోడు రాహుల్ కూడా విభిన్న శైలిని ప్రదర్శిస్తూ అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్నారు. ప్రార్థనా మందిరాల్లో పూజలు, మఠాధిపతుల ఆశీస్సులు వంటివి తీసుకోవడంతోపాటు ప్రతిచోటా మీడియాతో ముచ్చటిస్తూ తనదైన శైలిలో వ్యాఖ్యలుచేస్తూ జోడోయాత్రకు ప్రాచుర్యం పెంచారు. యాత్ర ప్రారంభంనుంచి రాహుల్ గాంధీ వార్తల్లో నిలుస్తున్నారు. స్థానిక ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తోంది. యాత్రకు సంబంధించి ఏదో ఒక విడియో వైరల్ అవుతూ వస్తోంది. కొత్తగా ఇపుడు మధ్యప్రదేశ్‌లో పర్యటించిన రాహుల్ మీసాలు మెలేయడం కనిపించింది. ఈ విడియో ఇపుడు నెట్‌లో చక్కర్లు కొడుతోంది. ఒలింపిక్స్ మెడలిస్టు బాక్సర్, కాంగ్రెస్‌నేత విజేందర్‌సింగ్ ఆయాత్రలో పాల్గొన్నారు. అదేసమయంలో ఇద్దరూ తమతమ మీసాలు తిప్పారు. హర్యాన్వీస్టైల్‌లో తమ మీసాలు తిప్పారు. అంతేకాదు బాక్సింగ్ పంచ్ ఇస్తునన‌ట్లు కూడా ఫోజు ఇచ్చారు. ఈ విడియోను కాంగ్రెస్ పార్టీ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై పోస్టుచేసింది. రాహుల్ గాంధీ విజేందర్‌సింగ్‌తోపాటు ప్రియాక కూడా పక్కనే కనిపిస్తుంది హర్యానాలోని భివానిజిల్లాకు చెందిన విజేందర్‌సింగ్‌గత లోక్‌సభ ఎన్నికల్లో దక్షిణ ఢిల్లీసీటునుంచి పోటీచేసి ఓటమిచెందారు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో రజతపతకం గెలిచాడు. జోడోయాత్ర చేపడుతున్న రాహుల్ గాంధీగడ్డం మీసాలు పెంచుతున్న విషయంతెలిసిందే. ఇప్పటికే ఆయన వేషధారణపై బిజెపినేతలు పలువిమర్శలు ఛలోక్తులు చేస్తున్నారు. అసోం సిఎం హిమంతశర్మ రాహుల్‌గాంధీని చూస్తే సద్దాం హుస్సేన్ కనిపిస్తున్నారని ఎద్దేవాచేసిన సంగతి తెలిసిందే.

# కొత్త సిఎస్‌గా అరమణే!

≫ భిన్నంగా ఆయన కాబోయే ఏపీ సిఎస్ అవుతున్నారనే వార్తలు బలీయంగా ప్రచారంలోకి వచ్చారు. మొదట ఈ పదవికి మున్సిపల్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మిని నియమిస్తారనుకున్నారు.అయితే అనారోగ్య కారణాలు,అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే ఆమె పదవి విరమణ చేయాల్సివుంది.జవహర్‌రెడ్డి విషయంలో అనారోగ్య సమస్య లేకున్నా,పదవి విరమణ గడువు దగ్గరగా ఉందంటున్నారర.ఈ సమస్య జవహర్‌కు ఎదురవుతున్న దృష్ట్యా సీఎం జగన్ గిరిధర్ అరమణే ప్రతిపాదనపై ఉన్నట్లు సమాచారం

# త్వరలో 10 పోర్టుల రాష్ట్రంగా ఎపి

≫ అన్నారు. నెల రోజుల్లో ఏపీ సీఎం ఎంఎస్ యాప్ అందుబాటులోకి రానుందన్నారు. రాజా ్యంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు శనివారం దేశ ప్రజలందరూ గుర్తు చేసుకున్నారని, ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా కోనసీమ జిల్లాకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుపెట్టి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆ మహనీయునిపై ఉన్నగౌరవాన్ని చాటిచెప్పిందని గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా చిన్న పిల్లల్లో రోజు రోజుకీ పెరుగుతున్న మీజిల్స్ వ్యాధి కేసులు అందోళన కలిగించే అంశమని విజయసాయిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు వైద్య నిపుణులతో టీంలు, కమాండ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.

# పోలీసు ఉద్యోగాల భర్తీ

≫ సమాచారం. అభ్యర్థులు పూర్తి వివరాలకు హెచ్‌టిటిపిఎస్://పిఎస్‌సి.ఎపి.జిఓవి.ఐఎన్/ వెబ్‌సైట్ చూడవచు ్చనని అధికార వర్గాలు తెలిపాయి.పోలీసుశాఖలో 387 సివిల్ ఎస్ఐ పోస్టులు,96 ఏపీఎస్పీ ఎస్ఐ పోస్టులు,3508 సివిల్ కానిస్టేబుల్ పోస్టులు,2520 ఏపీఎస్పీ కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తారు.ఎస్ఐ పోస్టులకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలరర్షు డిగ్రీ ఉత్తీర్ణత అర్హతగా ఉంటుంది.కానిస్టేబుల్ పోస్టులకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులవ్వాలన్నారు.

# ప్రాథమిక విధులు మరవొద్దు

≫ ఆజాదికా అమృత్‌కాల్ నడుస్తోందని, ఈ పవిత్రసమయంలోనే మన విధులను మనం అంకితభావంతో నిర్వర్తించాలని కోరారు. అదేసమయంలో మోడీ 26/11 ముంబయి ఉగ్రదాడుల్లో అసువులు బాసిన వారిని స్మరించుకున్నారు. 2008లో రాజ్యాంగ దినోత్సవం రోజున మనం ఈ దుర్ఘటనను చవిచూసామని, ఉగ్రమూకల దాడిలో విలువైన ప్రాణాలు పోగొట్టుకున్నారని, సైనికవీరులు అమరులయ్యారన్నారు. రాజ్యాంగ దినోత్సవం రోజున మనం ఆ విషాదాన్ని అనుభవించామన్నారు. సుప్రీం కోర్టులోశనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కొన్ని కొత్త కార్యాచరణను కూడా ప్రారంభించారు. ఇకోర్టుప్రాజెక్టులతో కక్షిదారులు, న్యాయవాదులకు సేవలందించే కొత్తప్రాజెక్టును అమలుచేసారు. అంతేకాకుండా వర్చువల్ జస్టిస్‌బుక్ జస్టిఐఎస్ మొబైల్‌యాప్ 2.0, డిజిటల్‌కోర్టు, ఎస్3వాస్ వెబ్‌సైట్లను కూడా ప్రారంభించారు.

## వారం - వర్జ్యం

**27-11-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ
చవితి రా.08-13; పూర్వాషాఢ సా.04-47
వర్జ్యం రా.01-08 ల 02-48
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ ఖర్చులు అధికం. సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

**వృషభం:** చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరు. వాహన యోగం.

**మిథునం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. శుభ వార్తలు వింటారు. గృహ ప్రాప్తి.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. కుటుంబంలో కలతలకు ఆస్కారం.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. ఉద్యోగులకు స్థాన చలనం. వివాదాలు తీరుతాయి.

**కన్య:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. చిరకాల కోరిక తీరుతుంది.

**తుల:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి చేసుకుంటారు. ధన యోగం.

**మకరం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలవుతాయి. ప్రయాణం లాభిస్తుంది.

**కుంభం:** వృధా కాలక్షేపం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** గృహ రుణాలు మంజూరు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.50కోట్లు
మరణాలు-66.33 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 347
మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 14
మృతులు -0

# 25 రోజులకు వందకోట్లు దాటిన వెంకన్న ఆదాయం

## కానుకల రూపంలో రూ.104.98కోట్లు రికార్డు

పి.పద్మనాభమ్ /తిరుమల



కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి అశేషసంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో, అందుకు రెట్టింపుగా మొక్కుబడుల రూపంలో హుండీ కానుకలు అనూహ్యంగా రికార్డుస్థాయిలో చేకూరుతోంది. ఏనెలకానెల హుండీ ఆదాయం 120-140కోట్ల రూపాయలలైపమాటగానే లభిస్తోంది. తాజాగా ప్రస్తుత నవంబర్‌నెలలో గడచిన 25రోజుల హుండీ ఆదాయం 104.98కోట్లు రూపాయలు చేకూరింది. 17లక్షలమంది పైగా భక్తులు వెంకన్నను దర్శించుకున్నట్లు టిటిడి వర్గాల గణాంకాలు. రానున్నఐదురోజులకు కూడా సుమారుగా 25కోట్ల రూపాయల వరకు హుండీకి ఆదాయం లభించే అవకాశం ఉందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవమ్, సప్తగిరీశుడు శ్రీవేంకటేశ్వరుని పలు రకాల దర్శనాలతో సంతృప్తికరంగా దివ్యమంగళరూపాన్ని వీక్షిస్తున్నారు.రోజువారీగా సరాసరి 80వేలమంది వరకు భక్తులు దర్శించుకొంటుండటంతో ,వడ్డీకాసులవానికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. గత జులైనెలలో హుండీ కానుకలు ద్వారా 139.45 కోట్లు రూపాయలు, ఆగస్టునెలలో 140.14కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. సెప్టెంబర్‌లో 122.19కోట్లు రూపాయలు హుండీ ద్వారా రాగా, అక్టోబర్‌లో కానుకల ద్వారా హుండీ ఆదాయం 122.19కోట్లు రూపాయలు లభించింది. ఇలా ప్రతినెల నెలా హుండీ ఆదాయం రికార్డుస్థాయిలో రెట్టింపవుతోంది.

ఈనెలలో స్వామివారి హుండీకిలభించిన ఆదాయం పరిశీలిస్తే ఈనెల 5వతేదీ 82,604మంది భక్తులకు దేవుని దర్శనం కల్పించగా, కానుకల రూపంలో హుండీకి 5.57కోట్లు రూపాయలు లభించింది. 21న 5.22కోట్లు రూపాయలు, 23న 4.68కోట్లు, 18న 4.53కోట్లు, 14న 4.77కోట్లు, 13న 4.85కోట్లు, 11న 4.66కోట్లు, 19న 4.90కోట్లు 7వతేదీ4.52కోట్లు రూపాయలు ఇలా వరుసగా రోజువారీగా సరాసరి 4కోట్లు రూపాయలు దాటింది. కరోనా వైరస్ ముగిసిన తరువాత ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే నమోదుకాని హుండీ ఆదాయం గడచిన ఎనిమి దినెలలుగా అత్యధికంగా రెట్టింపవుతోంది. ప్రస్తుతం నవంబర్‌నెలలో 25రోజుల హుండీ ఆదాయమే 104.98కోట్లరూపాయలు చేరుకోవడం రికార్డుగా టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి. సరాసరిగా తిరుమలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య 25లక్షలమంది వరకు ఉంటున్నారు. లక్షలాదిమంది భక్తులు దర్శనానంతరం సమర్పించుకుంటున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది. టిటిడి వర్గాలు అంచనా వేయని రీతిలో నెలనెలా 120-140కోట్ల రూపాయలు పైగానే వెంకన్నకు హుండీ ఆదాయం చేకూరుతుండటంతో 2022-23 వార్షిక బడ్జెట్ మార్పులు (అంచనావేసింది 2,800కోట్ల వరకు) ఉంటుందని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక బడ్జెట్ అంచనాలు 3400కోట్లు రూపాయల వరకు రూపొందించే సూచనలు కనిపిస్తున్నాయి. ఒక్క హుండీద్వారానే ఆదాయం 1500కోట్లు రూపాయలు వరకు చేరుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. గత ఏడునెలల్లో దాదాపు వెయ్యికోట్లు రూపాయలు పైగానే హుండీద్వారా వెంకన్నకు ఆదాయం చేకూరడం విశేషం.



రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణేకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందిస్తున్న సిఎం జగన్

# సిఎం జగన్‌ను కలిసిన రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణే

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణే (ఏపీ క్యాడర్ ఐఏఎస్) శనివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఆయనకు సిఎం జగన్ సాదర పూర్వకంగా స్వాగతం పలికారు. ఆయనను ఘనంగా సత్కరించి, శ్రీవెంకటేశ్వరస్వామి ప్రతిమను ప్రభుత్వ పక్షాన అందజేసారు.అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ శాఖకు సంబంధించిన పలు ప్రాజెక్టులపై ఇరువురి నడమ కొద్ది సేపు చర్చ జరిగింది. రక్షణ ప్రాజెక్టులకు ప్రభుత్వ సహకరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మరిన్ని ప్రాజెక్టల ఏర్పాటుకు అవకాశాలున్నట్లు తెలిపారు.కేంద్రంకు రక్షణ ప్రాజెక్ట్‌ల విషయంలో తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని సిఎం జగన్ గిరిధర్ అరమణేకు తెలిపారు.కేంద్రం నుంచి రాష్టానికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని ంంద్ర రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణే తెలిపారు.

ముఖ్యమంత్రితో సమావేశం అనంతరం కేంద్ర రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణ వెళ్లారు. అక్కడ జరిగిన ఎన్‌సిసి పునిత్ సాగర్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని డిఫెన్స్ రంగానికి సంబంధించిన పలు అంశాలపై మార్గదర్శనం చేసారు.ఆ రంగంలో అనుసరించిన విధానాలు తదిరంశాలు తెలిపారు.



# కొండపై ట్రా(టా)ఫిక్!

## భక్తులు నడచివెళ్లలేని అవాంతరాలు

**తిరుమల, నవంబరు 26, ప్రభాతవార్తప్రతినిధి:** రోజువారీగా లక్షమంది వరకు భక్తులు వస్తున్న తిరుమలకొండపై ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భక్తులు నడచివెళ్లలేని పరిస్థితిలో వాహనాలు రోడ్డుపైనే ఆగిపోతూ ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. శనివారం మధ్యాహ్నం వరాహస్వామి అతిధిగృహాల ప్రాంతంలో భక్తులను కొండపై స్థానిక క్షేత్రాల సందర్శన, అవసరాల నిమిత్తం మరోచోటుకు తీసుకెళ్లేందుకు పలువురు ట్యాక్సీడ్రైవర్లు తమ వాహనాలను వరాహస్వామి విశ్రాంతి గృహాల ప్రాంతంలో ఆపివేశారు. దీంతో భారీగా వాహనాలు బారులుతీరి నిలచిపోయాయి. సుమారు 20నిమిషాలుపైగా భక్తులు కూడా ఇబ్బందిపడ్డారు. తిరుమలలో పెళ్లిళ్ల సీజన్ కావడం, భక్తులు, పెళ్లి బృందాలు చేరుకోవడంతో ట్యాక్సీ వాహనదారుల అవగాహనలోపంతో కష్టాలు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు కొండపై పలు ముఖ్యప్రాంతాల్లో నిలబడి నియంత్రించాలని భక్తులు కోరుతున్నారు.

# భూటాన్‌తో బలపడిన భారత్ బంధం

## భూటాన్ శాట్ ప్రయోగ విజయంలో కీరోల్ మనదే: ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), నవంబరు 26 ప్రభాతవార్త:** ఆసియా దేశాల్లో మనకు అతి సమీపంలో ఉన్న భూటాన్ దేశంతో సన్నిహిత సంబంధాలు ఒక్క ఉపగ్రహంతో బలపడ్డాయి. శనివారం మధ్యాహ్నం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ భూటాన్ శాట్ ఉపగ్రహాన్ని పిఎస్‌ఎల్‌వి సి-54 రాకెట్ ద్వారా విజయవంతంగా కక్ష్యలోకి చేర్చింది. ఐఎన్ఎస్ 2బి పేరుతో 18.28 కిలోల బరువు ఉన్న ఈ శాటిలైట్‌ను యుఆర్‌రావు స్పేస్‌సెంటర్ శాస్త్రవేత్తలు బెంగుళూరులో నిర్మించారు. భూటాన్‌కు చెందిన పలువురు శాస్త్రవేత్తలు ఈ రాకెట్ నిర్మాణంలో పాలుపంచుకున్నారు. గతంలో భూటాన్ స్వయంగా ఉపగ్రహాన్ని తయారు చేసి ప్రయోగించుకున్న దాఖలాల్లేవు. కేవలం భారతదేశం మొదటిసారి ఆసియా శాట్ ప్రయోగించినప్పుడు అందరితో కలిపి భూటాన్ కూడా ఆ ఉపగ్రహ సేవలు అందుకుంది. అయితే 2019 ఆగస్టులో భారత ప్రధాని నరేంద్ర మోడీ భూటాన్ పర్యటనలో వారికి ఒక ఉపగ్రహాన్ని తయారు చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు భూటాన్‌కు చెందిన డిఐటిటి విభాగపు శాస్త్రవేత్తలు మన ఇస్రోతో కలిసి ఉపగ్రహాన్ని తయారు చేసి శ్రీహరికోట నుంచి ప్రయోగించేలా ఏర్పాట్లు మొదలయ్యాయి.



షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

అయితే ఇంతలోనే రెండేళ్ల పాటు కరోనా ఇబ్బందులు ఎదురయ్యాయి. వాటిని అధిగమించి ఇస్రో ఈ శాటిలైట్‌ను రూపొందించి శనివారం విజయవంతంగా ప్రయోగించింది. భూటాన్ దేశానికి చెందిన సమాచార శాఖ మంత్రి థైమాడోన్యన్ వాంగ్డీ, ఆ దేశానికి చెందిన అంబాసిడర్ (ఆర్‌బిసి న్యూఢిల్లీ) నామ్‌గేల్, ఇతర శాస్త్రవేత్తలు, భూటాన్ అధికారులు షార్ కేంద్రానికి వచ్చి ఈ ప్రయోగ సన్నాహాలలో పాల్గొన్నారు. శనివారం వీరంతా ఒకరినొకరు అభినందించుకున్నారు. ఇండియా, భూటాన్ శాటిలైట్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఇస్రోకు చెందిన రవిచంద్రబాబు వ్యవహరించారు. మిషన్ డైరెక్టర్‌గా ఎస్ఆర్ బిజు ఉండగా, మన దేశీయ ఉపగ్రహం ఇఓఎస్ 06కు శాటిలైట్ డైరెక్టర్‌గా టి.సెల్వి వ్యవహరించారు. ఇదిలావుంటే భూటాన్ శాట్‌తో పాటు శనివారం విజయవంతంగా కక్ష్యలో చేరిన 1117 కిలోల బరువు ఉన్న మన ఇఓఎస్ 06 శాటిలైట్‌ను కూడా యుఆర్‌రావు స్పేస్‌సెంటర్‌లోనే రూపొందించారు. ఈ సముద్ర అధ్యయనాల ఉపగ్రహంలో అత్యంత శక్తివంతమైన ఉపకరణాలు, కెమెరాలు అమర్చారు. ఇది సముద్రంలోని వివిధ మార్పులను పసిగడతాయి. ముఖ్యంగా ఓషియన్ కలర్ మానిటర్ ద్వారా సముద్రంలో మార్పులతో పాటు సముద్రం లోతుల్లో సమూహంగా ఉండే చేపలను గుర్తించి మత్స్యకారులకు సమాచారం అందించే సౌలభ్యం ఇందులో ఉంది. ఫిక్సిల్ ఇండియా వారు 16.51 కిలోల బరువు ఉన్న ఆనంద్ శాట్‌ను రూపొందించి పిఎస్‌ఎల్‌వి సి-54 ద్వారా ప్రయోగించారు.

ఇవన్నీ ఒక ఎత్తయితే అతి చిన్న ఉపగ్రహాలను ధ్రువ స్పేస్ ఇండియా వారు థైబోల్ట్ పేరుతో నిర్మించారు. ఇవి రెండు కలిపి కేవలం 1.45 కిలోలుగా ఉన్నాయి. ఇక కమర్షియల్ శాటిలైట్లలో ఆస్ట్రో క్యాస్ట్‌కు చెందిన నాలుగు ఉపగ్రహాలు ఉన్నాయి. ఇప్పటికి ఇస్రో 385 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టి వాణిజ్య లాభాలను ఆర్జించింది. అందులో కేవలం పిఎస్‌ఎల్‌వి రాకెట్ల ద్వారా ప్రయోగించినవి 349 ఉపగ్రహాలు ఉండటం విశేషం. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఇస్రోతో ఒప్పందం చేసుకున్న తర్వాత రాకెట్ల ప్రయోగాలు విరివిగా జరుగుతున్నాయి. విదేశీ ఉపగ్రహాలు, ప్రైవేటు రాకెట్లు ఇబ్బడిముబ్బడిగా షార్‌కు తరలివస్తున్నాయి. శనివారం మధ్యాహ్నం శ్రీహరికోటలోని మీడియా సెంటర్‌లో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇనుమడించిన ఉత్సాహంతో మాట్లాడారు. సంక్లిష్ట దశలలో ఉపగ్రహాలను ప్రవేశపెట్టిన ఆనందం శాస్త్రవేత్తల కళ్లల్లో తొణికిసలాడింది.



'చెన్నకేశవ శతకం'గ్రంథాన్నిఆవిష్కరిస్తున్న అతిథులు

## 'హాస్యబ్రహ్మ' శంకరనారాయణ

# 'చెన్నకేశవ శతకం' ఆవిష్కరణ

**మార్కాపురం, నవంబర్ 26, ప్రభాతవార్త:** మార్కాపురం వాస్తవ్యుడైన ప్రముఖ జర్నలిస్టు హాస్యబ్రహ్మ శంకర నారాయణ చెన్నకేశ శతకం గ్రంథాన్ని రచించటం అభినందనీయమని శ్రీరస్తు సాహితీసాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి కెవీ. రమణారెడ్డి అన్నారు. శ్రీరస్తు సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ శంకరనారాయణ రచించిన చెన్నకేశవ శతకం గ్రంథాన్ని శనివారం సాయంత్రం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు.. మార్కాపురం హైస్కూలు, కాలేజీల్లో చదువుకున్న శంకరనారాయణ దేశ విదేశాల్లో వేలాది కార్యక్రమంలు చేసి మార్కాపురం కీర్తిని ఇనుమడింపజేశారని అన్నారు.. స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి కళాశాలలో శంకరనారాయణ తమకు సీనియర్ అని , 1974 నవంబర్ 16న శంకరనారాయణ చెన్నకేశవ ఆలయంలోనే నాటి ప్రముఖ జర్నలిస్టు ఓవి రమణయ్య అధ్యక్షతన తొలి అష్టావధానం చేశారని అన్నారు. చెన్నకేశవ స్వామి భక్తులైన సాహితీవేత్తలకు శంకరనారాయణ రచించిన ఈ శతకం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ప్రముఖ జర్నలిస్టు సమాజ సేవ రత్న ఓరుగంటి మల్లిక్ అధక్ష్యతవహించారు. జర్నలిస్టులు ఓవి రమణయ్య, ఆర్.చెంచయ్య శంకరనారాయణను ప్రోత్సహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూధనశాస్త్రి,ఎస్‌వి కెపి కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఇమ్మడిశెట్టి బాలసుబ్బారావు, సాహితీవేత్త అన్నపురెడ్డి వీరారెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని శంకరనారాయణనుఅభినందించారు. అనంతరం పుస్తక రచయిత శంకరనారాయణ మాట్లాడుతూ, తాను చిన్నతనం నుంచి మార్కాపురంతో మమేకమయ్యానని, చెన్నకేశవస్వామి మీద ఉన్న తనను అన్ని విధాలా నడిపిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ కాలేజీ ప్రిన్సిపాల్ జిసి వెంకటరెడ్డి ఈ శతకాన్ని అంకితం తీసుకున్నారు.. శంకరనారాయణ సహవిద్యార్థి జిసి వెంకటరెడ్డి ఈ గ్రంథం ప్రచురణ బాధ్యతను స్వీకరించటం విశేషం... చదువుకునే రోజుల్లో జంటకవుల్లా కార్యక్రమాలు నిర్వహించేవారమని అన్నారు. కార్యక్రమంలో శంకరనారాయణను అతిథులు ఘనంగా సత్కరించారు. శ్రీరస్తు సాహితీ సాంస్కృతిక సంస్థ కోఆర్డినేటర్ టి.ప్రతాపరెడ్డి పర్యవేక్షించారు.

# రాష్ట్రపాలనపై విమర్శలు మానుకోవడం శ్రేయస్కరం

## - ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

**రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త:** రాజ్యాంగబద్దంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం సమన్యాయ పాలనను అందిస్తుంటే ప్రతిపక్షపార్టీ ప్రభుత్వపాలనపై విమర్శలు పనిగా పెట్టుకుందని మానుకోకపోతే ప్రజలు బుద్ధిచెబుతారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక యంపిడిఓ కార్యాలయ సమీపంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసారు. అనంతరం జరిగిన పాత్రికేయులు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాలతో ప్రతీ ఇంటా సంక్షేమం కోరుతూ పధకాలను అవినీతికి అవకాశం లేకుండా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో జమచేసే పద్ధతిని ఈప్రభుత్వ పాలనలో ప్రారంభమైందన్నారు. అనంతరం రాజవొమ్మంగిలో రూ.20 లక్షలు నిధులుతో సిసి నిర్మాణ పనులు, జెడ్డంగిలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అద్యక్షతన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

# సచివాలయ సిబ్బంది వలంటీర్లపై ప్రజలే నిఘావుంచాలి

## మంత్రి అంబటి రాంబాబు



**నరసాపురం (ఇరగవరం) ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతి గ్రామంలోనూ పరిపాలనా వ్యవస్థను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని గ్రామ సచివాలయ వ్యవస్థను వాలంటీర్ల వ్యవస్థను ప్రజలకు త్వరతగతిన పనులు జరిపేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆ వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నదీ లేనిది గమనించడానికి ప్రజలే నిఘా పెట్టాలని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఏ గ్రామంలో సమస్యలు వస్తే ఆ గ్రామంలోనే పరిపాలనా కార్యాలయాలను రైతు భరోసా కేంద్రాలను వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటుచేయడం దేశంలోనే మొదటిసారిగా ఎపిలో జరిగిందని మంత్రి అన్నారు. ఇరగవరం మండలం కత్తవపాడు గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సచివాలయాల్లో 11 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని వాటి పనితీరును ప్రజలు అనునిత్యం గమనించాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన పునరుద్ఘాటించారు. పేదలకు అర్హులకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ధనవంతులకు కాదన్నారు. ఇందుకోసం ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్షా 72 వేల 516 కోట్లు ఒక్క బటన్ నొక్కి ప్రజల ఖాతాల్లోకి జమచేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు.

రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఏ పనైనా తమ కార్యకర్తల ద్వారానే చేయాలని కలెక్టర్లకు చెప్పేవారని కానీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కలెక్టర్లతో ప్రతి పేదవాడికి సంక్షేమం అందాలని చెప్పారని స్పష్టంచేసారు. ఆ ప్రభుత్వంలో పెన్షన్ తీసుకోవాలంటే అనేక చోట్ల వృద్ధులు సొమ్మసిల్లి పడిపోయే రోజులున్నాయని ఇప్పుడు వాలంటీర్లు ఇంటికివెళ్లి తెల్లవారుజామునే పెన్షన్లు ఇస్తున్నారని గుర్తుచేసారు. రైతులకు ఆన్‌లైన్ ద్వారా ధాన్యం కొనుగోలుచేసే అవకాశం రావడంతో ప్రతి బస్తాకు అదనంగా రూ.200లు లాభం వస్తుందని తెలిపారు.శెట్టిబలి కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య తదితరులు మాట్లాడారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయానికి తరలి వస్తున్న అతిధులు

## శివయ్య సేవలో దేవెగౌడ కుటుంబ సభ్యులు



**శ్రీకాళహస్తి,నవంబరు 26 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అతిధుల తాకిడి పెరుగుతుంది. వారాంతంలో ఓ వైపు అధికారులు, మరో వైపు రాజకీయ నాయకులు పాల్గొంటున్నారు. శనివారం ముక్కంటీశుని సేవలో మాజీ ప్రధాని దేవగౌడ్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. దేవగౌడ్ మనవడు ప్రస్తుత హస్సన్ నియోజకవర్గ పార్లమెంటు సభ్యుడు ప్రజ్వల్‌రేవన్న కుటుంబసభ్యులతో వచ్చారు.వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వారికి స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్షరెడ్డి స్వాగతం పలికారు. ఆలయంలో మహిమాన్వితంగా నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకోవాలని రేవన్న కోరగా వెంటనే ఆలయాధికారులు ఏర్పాట్లు చేసారు. ప్రత్యేక రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వారికి పూజలు జరిపించారు.తరువాత ఆయన కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి కర్నాటక వాసులతో పాటు మాజీ ప్రధాని దేవగౌడ్‌కు ఎంతో బంధం ఉంది. ఆయన ప్రధానిగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు.అంతేకాక ఆయన జన్మదిన వేడుకలను ఇక్కడ జరిపించుకున్నారు. ఆయన ఓ సాదాసీదా భక్తుడుగా ఇక్కడి నిత్యాన్న ప్రసాదంలో భోజనం చేసారు.ఇక్కడి పూజల పట్ల ఎంతో నమ్మకం కల్గిన ఆయన నిత్యం ఆలయంతో అనుబంధం కల్గి ఉన్నారు.ఈనేపథ్యంలో ఆయన కుమారుడు ముఖ్యమంత్రిగా ఇక్కడి ఆలయంలో పూజలు జరిపించుకున్నారు.ఇలా వారి అనుబంధంతో కర్నాటకలో భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత కాలసర్పదోష నివారణ పూజలను పంజాబ్, హర్యానా హైకోర్టు చీఫ్ జస్టిస్‌సంజీవ్‌బెర్రి కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శనివారం కుటుంబ సభ్యులతో కలసి శివయ్య సేవలో పాల్గొని పూజలుజరిపించు కున్నారు.వారికి పూజల అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఏర్పాట్లను ఎపిఆర్‌ఓ శ్రీనాథ్, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్‌రాజులు పర్యవేక్షించారు.

# బిసిలను గుర్తించిన ఘనత జగన్‌దే

## బిసి మంత్రులు, ప్రజా ప్రతినిధులు



మీడియాతో మాట్లాడుతున్న బిసి మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబడిన వర్గాలకు చెందిన వారిని ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నుముకగా గుర్తించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ అన్నారు. డిసెంబరు8న విజయవాడలో భారీ ఎత్తున బీసీ సదస్సును నిర్వహిస్తామని తెలిపారు.ఈ సదస్సుకు సీఎం జగన్ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిసిలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. ఈ క్రమంలో తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వేదికగా బీసీ మంత్రులు, నేతలు కీలకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం బిసి సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ మాట్లాడుతూ బిసిల గురించి ఎన్నికల ముందు నుంచే ఆలోచించిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు.బీసీ వర్గాల జీవన విధానంలో మార్పులు తీసుకుని రావడానికి జగన్ బిసి డిక్లరేషన్‌ను ప్రకటించారని తెలిపారు. విజయవాడలో నిర్వహించే బిసి సదస్సులో టీడీపీ బీసీలకు చేసిన ద్రోహాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు.ఈ ప్రభుత్వం బీసీల ఆత్మగౌరవాన్ని ఏ విధంగా పెంచిందనేది వివరిస్తామన్నారు.వైసీపీ బీసీల పార్టీ అన్నారు. ఈ వర్గాలన్నింటికి వైకాంగ్రెస్ ప్రభుత్వం మద్దతుగా నిలవడంతో టిడిపి తట్టుకోలేక పోతుందన్నారు.జగన్ ప్రభుత్వంలో ఎంతో న్యాయం జరిగిందన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీసీ వర్గాలు జగన్మోహనరెడ్డి నెత్తిన మెస్తాయన్నారు. బిసి విద్యార్థులకు చంద్రబాబు 1995లో ఏమీ చేయనందునే సాఫ్ట్‌వేర్ బూమ్‌లో వారు అవకాశాలు చేజిక్కించుకోలేక పోయారన్నారు. మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గ్రామ సర్పంచి నుంచి మంత్రుల వరకు బిసిల ఆత్మీయ సదస్సులో పాల్గొంటారన్నారు. విజయవాడలో నిర్వహించే బీసీల సదస్సుకు 10వేలమంది ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.మేం చేసిన మేలును ప్రజల్లోకి తీసుకుని వెళ్తామన్నారు.దీంతో పాటు సదస్సులో భవిష్యత్తులో ఇంకా ఏమీ చేయాలనే దానిపై మేథోమథనం చేస్తామన్నారు.

గత మూడున్న ఏళ్లలో బీసీ వర్గాలకు సీఎం జగన్ రూ.88 వేల కోట్లు కేటాయించార న్నారు. చంద్రబాబు హయంలో రూ.500కోట్లు లోపు కేటాయించారన్నారు.బీసీ నేత శాసనమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ 139 బీసీ కులాలను ఒకే గొడుగు కిందకు తీసుకుని వచ్చి సంక్షేమ ఫలాలను అందించారన్నారు. 56 బిసి కులాల కార్పోరేషన్లు ఏర్పాటు చేసారన్నారు. రాజమహేంద్రవరం లోక్‌సభ సభ్యులు మార్గాని భరత్ మాట్లాడుతూ బీసీలకు మేం చేసామని చెబుతున్న లెక్కలు మేం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి ఒక బటన్ నొక్కగానే వారి ఖాతాల్లో జమవుతున్నాయన్నారు.రాజమహేంద్రవరం ఎంపీ సీటును ఒక ఎంపీకి ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దన్నారు.బీసీల తోకలు కత్తిరిస్తామన్న చంద్రబాబు ఇప్పుడు తమపై మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు.

# పోడు సమస్యకు గ్రామ సభ పరిష్కారం చూపగలదా?

కనీసం రేంజర్ జీవిత త్యాగమైనా పోడు సమస్యకు పరిష్కారం చూపగలదా అంటే ఒక్కమాటలో అవుననే పరిస్థితి లేనేలేదు. 13.12.2006 తేదీకి ముందు గిరిజనులైతే రెండుతరాలు, గిరిజనేతరులైతే మూడు తరాల పాటు, అడవుల్లో పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుంటే.., అదిగో అలాంటివారిని గుర్తించి, వారికి ఆ భూములపై సకల రికార్డు హక్కులిమ్మని ఆ కేంద్ర చట్టంచెప్పింది. లబ్ధిదారుల గుర్తింపు కూడా "పెసా" కమిటీల ద్వారా గ్రామ సభలు నిర్వహించి, అప్రూవ్ చేయాలని, ఇలా ఆమోదం పొందిన వారికిమాత్రమే పోడు పట్టాలివ్వాలని చట్టంలో పొందుపరిచారు. కానీ జరిగిందేమిటి? నాటి ప్రభుత్వాల పరస్పర విరుద్ధ నిర్ణయాలతో ఈ ఫారెస్ట్‌డ్వెల్లర్స్ ఏక్ట్ కాస్తా అపార్థాలకు దారితీసి అంతా గందరగోళమైంది. ఈ చట్టం రాష్ట్రపతి ఆమోదం పొందిందో లేదో "అడవుల్ని ఎవరు నరికేసినా పట్టాలిచ్చేస్తారు" అంటూ పలు రాజకీయపార్టీలు వారి స్వార్థ ప్రయోజనాలకోసం తప్పుదారి పట్టించేశారు. అడవుల్ని నరికించేశారు. పరిస్థితులు అదుపు తప్పుతున్నాయని, అటవీహక్కుల చట్టంలోని ప్రయోజనాలను హైజాక్ చేసేందుకు, బోగస్ లబ్ధిదారులు పుట్టుకొస్తున్నారంటూ, ఆరోజుల్లోనే కేంద్రరాష్ట్ర నిఘాసంస్థలు ప్రభుత్వాలను హెచ్చరించినా, ఎవ్వరూ పట్టించుకోలేదు. ఈరోజుప్రభుత్వం చిత్తశుద్ధితో "లబ్ధిదారుల గుర్తింపుకోసం" గ్రామసభలను ముమ్మరం చేసింది. ఐతే ఈ సభల్లో 2006 డిసెంబర్ 13 తరువాత పోడు పొజిషన్‌కి వచ్చినవారూ ఉన్నారు, ఉంటారు, సహజం. కానీ వీళ్ళని ఎంపిక చేయడం జరిగే పనికాదు. చట్టంలో పొందుపరచిన కటాఫ్‌డేట్‌కి లోబడి లబ్ధిదారులను గుర్తించి, తత్తిమా వాళ్ళని వదిలేసేపరిస్థితి ప్రస్తుతానికైతే లేదని అటవీ సిబ్బందే వాపోతున్నారు. ఏం చేయలేని పరిస్థితుల్లో తాము మాత్రమే సమిధలమవుతున్నామని వారుపడుతున్న ఆవేదన హృదయవిదారకమే. ఇలాంటి సందర్భాల్లోనే వేదాంత ధోరణి పుట్టుకొచ్చి " కాలమే పరిష్కారం చూపాలి" అంటూ అందరూ మనసు దిటవు చేసుకోవడం మినహా చేసేదేముంది ?

జాగు వెంకటరత్నం

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూభాగంలో 24 శాతం అనగా 26.9లక్షల హెక్టార్లలో అటవీ ప్రాంతం కలిగి ఉంది. అట్టి అటవీప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 33శాతానికి పెంచాలనే లక్ష్యంతో హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. ఒక పక్క ఇటువంటి చెట్లను పెంచుతూ పర్యావరణాన్ని కాపాడుతూ ప్రభుత్వం వివిధ దశల్లో పథకాలను అమలు చేస్తుండగా మరోపక్క అటవీ భూముల ఆక్రమణ, చెట్లునరికివేత వంటి విధ్వంసకర చర్యలకు పర్యావరణం తీవ్రంగా నష్టపోతుంది. ఇటువంటి చర్యల వలన 2,94,693 హెక్టర్ల భూమి ఆక్రమణలో ఉన్నట్లు తెలుస్తుంది. అంటే 24శాతం ఉన్న అడవి 11శాతానికి పరిమితమైనట్లు సర్వేలు తెలియజేస్తున్నాయి. దేశంలోనే అత్యంత వేగంగా అడవులు అంతరించిపోయే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, దీనిపై దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ 2011 తరువాత ఒక్క సెంటు భూమి కూడా అటవీభూములను నరికితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడవులలో అనేక తెగలకు చెందిన గిరిజనులు నివాసం ఉంటూ అడవి తల్లినే నమ్ముకుని అడవుల్లోదొరికే రకరకాల పంటలతో పాటు గుట్టలపైన, వాగుల వెమ్మట మొక్కజొన్న, సజ్జలు, రాగులు వంటి పంటలను పండించుకుంటూ అడవి బిడ్డలుగా జీవనం సాగిస్తుంటారు. ఇట్టి ప్రశాంతమైన అటవీప్రాంతాలలోసరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌ఘడ్ నుండి వలస వాదులుగా వచ్చిన వలసగిరిజనులు (గొత్తికోయలు), గిరిజనేతరులు ఈ అటవీభూములపై కన్నేసి లక్షలాది ఎకరాలను పోడుకొట్టి అడవుల ధ్వంసానికి నాందిపలికారు. ఇట్టి పరిస్థితులను పసిగట్టిన స్థానిక గిరిజనులు సైతం కాపాడాల్సిన అడవులను పోడు పేరుతో లక్షలాది ఎకరాలను నరికి వాటికి హక్కుపత్రాలు కల్పించమని ఉద్యమబాట పట్టారు. ఓటు బ్యాంకును అస్త్రంగా ఉపయోగించుకుని రాజకీయాలు చేస్తున్న పార్టీలు పోడు భూముల సమస్యను అనువుగా మలుచుకుని పార్టీల బలాలు పెంచుకోవడం కోసం పోడుభూముల ఉద్యమానికి ఆజ్యంపోశారు. సంప్రదాయబద్ధంగా చేసుకునే వ్యవసాయం కొరకు సాగులోకి తీసుకువచ్చిన అటవీభూములపై హక్కుపత్రాలు కల్పించమని సంవత్సరాల తరబడి పోడు భూముల గిరిజన రైతులు ప్రభుత్వాలను కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 28జిల్లాల నుండి 2,845 గ్రామపంచాయతీల నుండి 4,14,353 దరఖాస్తులు 12,46,846 ఎకరాలకు పోడు భూముల హక్కు పత్రాలు కల్పించమని ప్రభుత్వానికి సమర్పించుకున్నారు. ఇట్టి ధరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం 11లక్షల ఎకరాలకు హక్కుపత్రాలు కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి



అటవీ పోడుభూముల హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేసింది. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం పోడు భూములను కలిగి ఉన్న రైతులకు హక్కులు కల్పించాల్సి ఉంటుంది. 2005 డిశంబర్ 13కు ముందు అటవీ భూములను సాగుచేసుకుంటున్న గిరిజనులందరికి ఆ భూములపై హక్కు కల్పిస్తూ పట్టాలు ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వ సర్వేప్రకారం 2006 అటవీహక్కుల చట్టం ఆచరణలోనికి వచ్చిన నాటిని 1.60వేల ఎకరాలకు మాత్రమే హక్కు కల్పించేందుకు అర్హత ఉన్నది. 2006 అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్‌వోఎఫ్‌ఆర్) క్రింద కొంతమందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. అప్పుడు చేసుకున్న దరఖాస్తులు వేలసంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయి. ఈచట్టం ప్రకారం గిరిజనులకు కానీ, గిరిజనేతరులకు కానీ మూడుతరాలుగా (కనీసం75సంవత్సరాలు) అక్కడ నివాసం కలిగిఉంటే వారికి సహజంగా అటవీ భూములపై హక్కులు కల్పించాల్సిఉంది. ఈ చట్టం ప్రకారం 2017 చివరి నాటికి 11 లక్షల ఎకరాలకు హక్కులు కల్పించాలంటూ 1,86,534 దరఖాస్తులు అయ్యాయి. వీటిలో 6,30,714 ఎకరాలకు గాను, 1,83,10 మంది రైతుల నుండి వ్యక్తిగతంగా దరఖాస్తులు తీసుకున్నారు. సామాహిక (కమ్యూనిటీ) కేటగిరి కింద 4,70,605 ఎకరాలకు 3,427 మంది దరఖాస్తులు చేసుకున్నారు. దీనిలోఅయితే అప్పటికే దరఖాస్తు చేసుకున్న పత్రాలను పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 82,572 దరఖాస్తులను రద్దు చేశారు. అదేవిధంగా 9,743 ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచారు. ఈ చట్టం ప్రకారం ఒక కుటుంబానికి గరిష్టంగా 4హెక్టార్ల భూమి మాత్రమే సాగుచేసుకునేందుకు అవకాశం ఉంది. ఈ నిబంధన ప్రకారం పోడుసాగులో ఉన్న మిగిలిన భూముల్లో ఫారెస్టు అధికారులు మొక్కలు నాటడం ప్రారంభించారు. దీంతో ఫారెస్టు అధికారులకు పోడు భూమిరైతులకు మధ్యఘర్షణ వాతావరణం మొదలైంది. ఇట్టి ఘర్షణ వాతావరణాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల పరిష్కార దిశగా కార్యాచరణ సిద్ధం చేసింది. అయితే అడవుల్లో ఆదివాసీలకే హక్కు ఉండాలని, కేంద్రం ప్రభుత్వం 5వ షెడ్యూల్డ్‌లో చేరుస్తూ 1/70చట్టాన్ని తెచ్చింది. ఆదివాసీ గిరిజన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం అంతరించిపోతుందని గిరిజన తెగలనుఉద్దేశ్యంతో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని అనేకమంది ధిక్కరిస్తూ అనేక వేలఎకరాల అటవీ భూములు గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నట్లు సర్వేలో తేటతెల్లమైంది. సంవత్సరాల తరబడి జటిలంగా ఉన్న పోడుభూముల వ్యవహారాన్ని పరిష్కరించడానికి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పోడురైతులకు పట్టాలు ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక జీవో 140ను జారీ చేసింది. ఈ జీవో ద్వారా గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను పరిగణలోకి తీసుకుని అటవీ, రెవెన్యూశాఖ అధికారులు సర్వే ప్రారంభించారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) పరిధిలో ఉన్న పోడు భూముల వ్యవహారంలో ఇప్పటికే 50శాతం సర్వే పూర్తిచేశారు. రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో పోడుభూముల కోసం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసి ఒక్కోజిల్లాలో ఒక్కొక్కమంత్రిని ఇంచార్జ్‌గా నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాలలో ఈ పోడుభూముల సమస్య అధికంగా ఉంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్, అదిలాబాద్, మహబూబాబాద్ జిల్లాలలో అధికంగా పోడు భూముల సమస్య ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామస్థాయిలో సర్వేలను నిర్వహిస్తున్నారు. ఇట్టి సర్వేలను ఆయా జిల్లాల కలెక్టర్‌లు, ఐటిడిఏ పీవోలు, అదనపు కలెక్టర్‌లు ఆకస్మికంగా తనిఖీ చేస్తూ సర్వేసిబ్బందిని పలుసూచనలు ఇస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో 349 గ్రామపంచాయతీ పరిధిలోని 750గ్రామాలలో గిరిజనులు, గిరిజనేతరులు సాగు చేసుకుంటున్నారు. గత సర్వేరిపోర్టు ఆధారంగా17,47,971ఎకరాలుండగా అటవీ విస్తీర్ణం 10,13,698 ఎకరాలున్నట్లు నివేదికలుచెప్తున్నాయి. ఇందులో పోడు భూములు2,94,890 ఎకరాలలో సాగులో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో 64,491మంది గిరిజనులు, 18,246 మంది గిరిజనేతరులు హక్కు పత్రాలు కోసం దరఖాస్తుచేసుకున్నారు. అత్యధికంగా పినపాక నియోజకవర్గంలో పోడుభూములు సాగులోఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం పోడుభూముల సమస్యను పరిష్కరించడం కొరకు140 జీవోను జారీచేయడంపై గిరిజన ప్రజాప్రతినిధులు హర్షంవ్యక్తంచేశారు. అయితే క్షేత్రస్థాయిలో సర్వేకొరకు వెళ్ళిన అధికారులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అత్యధిక శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురవ్వడంతో పోడు రైతుల నుండి తీవ్రవ్యతిరేకత వస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఇట్టిసర్వేకు సంబంధించిన సమాచారం మొత్తం ప్రభుత్వంగోప్యంగా ఉంచుతున్నట్లు సమాచారం. పోడుభూముల సమస్య క్రమేపీకల్లోల పరిస్థితులకు దారితీస్తున్నది. చాలా ఏళ్ళుగా ఈ వ్యవహారంలో ఓముగింపు రాకపోగా రానురానూ ఆరోగ్యకర వాతావరణం కనుమరుగైపోతున్నది. ఇందుకు కారణాలేవైనా, కారకులెవరైనా, నిబద్ధతగల రేంజి ఆఫీసర్ శ్రీనివాసరావుని మనం పోగొట్టుకున్నాం. రోజులు గడిచేకొద్దీ గాయాన్ని అందరం మరచిపోవచ్చుకానీ ఈ మలుపు చాలా ప్రమాదకరమైంది. పోలీస్ తరహాలో ఆయుధాలిచ్చినా, బిఎస్ఎఫ్ స్థాయిలో రక్షణ వలయాలను సమకూర్చినా, ఈ భద్రతా సమూహాలేవీ " పోడు సమస్యకు" ఏవిధమైన పరిష్కారం చూపలేవు. ఇది లేనప్పుడు పోడుభూముల ఆశావహుల డిమాండ్‌ని తీర్చలేరు. అది తీరనప్పుడు అటవీశాఖ ఇదే విధంగా ఏళ్ళతరబడి మానసిక సంఘర్షణ అనుభవించి తీరాల్సిందేనా అనేది వారి ఆందోళన. ●

రాష్ట్రం

మధ్యప్రదేశ్

# గెలుపు నడక!

ఎ.వి.వి ప్రసాద్

రాహుల్ సాగిస్తున్న 'భారత్ జోడో యాత్ర' చినుకులా మొదలై తుపానుగామారుతోంది. గతవారం, అంతకు ముందు వారం ఈ యాత్రలో రాహుల్ చేసిన ప్రసంగాలు, ఆయన యాత్రనుసాగించిన తీరుచూస్తే కొద్ది రోజులలోనే ఎంతో మార్పువచ్చిన విషయం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయనసోదరి ప్రియాంక గాంధి కూడా యాత్రలో పాల్గొనడంతో 'రాహుల్ మిషన్'కు కొత్తకళ వచ్చినట్లుయింది. గత గురువారం (24 నవంబరు)ప్రియాంక యాత్రలో పాలుపంచుకొనే సరికి దాదాపు సగందూరాన్ని రాహుల్ చుట్టేశారు. సెప్టెంబరు ఏడవ తేదీన కన్యాకుమారిలో జోడోయాత్ర ప్రారంభించేసరికి కనిపించిన రాజకీయ వాతావరణం వేరు, ఇప్పుడు కనిపిస్తున్నది వేరు. జనం మధ్యకువచ్చి, ఆ జనంతో చేతులుకలిపి, దారి పొడవునా వారి సమస్యలు తెలుసుకుంటూ, అక్కున చేర్చుకొంటూ రాహుల్ సాగిస్తున్న ఈయాత్ర రానురాను ప్రజాదరణ పెంచుకోవడమేగాక, అగ్రశ్రేణి రాజకీయ నేతలందరిని ఆలోచించేట్లు చేస్తున్నదని కూడా అనిపిస్తోంది. నిన్న శనివారానికి రాహుల్ యాత్ర 80 రోజులు పూర్తిచేసుకొంది. తమిళనాడులోని కన్యాకుమారిలో మొదలుపెట్టి కేరళ, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్రను దాటి మధ్య ప్రదేశ్ చేరుకొంది. గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడడంతో మధ్యలో అక్కడ కూడా రాహుల్ తనవంతు ప్రచారంచేసి వచ్చారు. రెండు సభల్లో ప్రసంగించి అక్కడి కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్‌ను పెంచారు. గుజరాత్ ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడానికి బిజెపి యత్నిస్తుండగా, అక్కడ అధికారాన్ని కైవసం చేసుకొనడానికి కాంగ్రెస్, ఆప్ కూడా యథాశక్తి ప్రయత్నిస్తున్నాయి. అయితే దేశమంతా యాత్రచేస్తున్న రాహుల్ గుజరాత్ ఎన్నికల ప్రచారంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించలేకపోయినా, పార్టీలోని మిగిలినముఖ్యనేతలందరు అక్కడే తిష్టవేయడంతో పార్టీలో కొంతమేరకు ఆశలు చిగురిస్తున్నాయి. ఈదశలో ప్రియాంక యాత్రలోకి ప్రవేశించడం పార్టీవర్గాలలో మరిన్ని ఆశలను చిగురింపచేస్తున్నదనే చెప్పాలి. గత గురువారం 78వ రోజున ప్రియాంక, ఆమెభర్త రాబర్ట్ వాధ్రా, కుమారుడు రెహాన్ కూడా యాత్రలో పాల్గొన్నారు. వారిని చూసేందుకు ప్రజలుకూడా పెద్దసంఖ్యలో తరలిరావడంతో, కొన్ని కిలోమీటర్ల మేర జనప్రవాహం ఒక్కటే కనిపించింది. ముఖ్యంగా గిరిజనులతో రాహుల్, ప్రియాంక మమేకంకావడం, వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టడం, అటు బిజెపిని కూడా ఆలోచింపచేశాయనడంలో సందేహంలేదు. గుజరాత్‌లో ఉధృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ప్రధానిమోడీ, అమిత్‌షాలు అందుకే రాహుల్‌పై తమ వాగ్బాణాలను గురి పెడుతున్నట్లు కనిపిస్తుంది.



రాహుల్‌గాంధీ

మధ్యప్రదేశ్‌లో ఐదు లోక్‌సభ, 26అసెంబ్లీనియోజకవర్గాల పరిధిలో దాదాపు 380కి.మీ.మేర రాహుల్ యాత్ర సాగుతోంది. తర్వాత రాజస్థాన్‌లోకి ప్రవేశిస్తుంది. అయితే అక్కడి నుంచే ఆయనకు తలనొప్పి మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మిత్రపక్షం డిఎంకె అధికారంలో ఉన్న తమిళనాడులోగానీ, ఎపి, తెలంగాణ, మహారాష్ట్రల్లోగానీ రాహుల్ యాత్రకు ఎక్కడా ఏ సమస్య ఎదురు కాలేదు. రాహుల్ తెలంగాణపర్యటనలో ఉండగానే మునుగోడు ఉపఎన్నిక జరిగింది. ఒక దశలో రాహుల్ మునుగోడు ప్రచారానికి వెళ్లవచ్చనే అంతా భావించారు. కానీ పరిస్థితిని ఊహించారేమో! మునుగోడును టచ్ చేయకుండానే యాత్రసాగిపోయింది. అలాగే ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో యాత్ర జరుగుతుండగానే పొరుగున గుజరాత్‌లో అసెంబ్లీపోలింగ్ మొదటి దశ(డిసెంబరు 1న) జరుగనుంది. పూర్తిస్థాయి అసెంబ్లీ ఎన్నికలు కావడం, అక్కడి ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా భావించడంతో సూరత్, రాజ్‌కోట్‌లోరెండు బహిరంగసభల్లో రాహుల్‌ప్రసంగించి వచ్చారు. ఇంత వరకు అంతా సజావుగానే సాగినా, మధ్యప్రదేశ్ పూర్తయి రాజస్థాన్‌లోకి ప్రవేశించగానే రాహుల్‌కుకొన్ని సమస్యలు ఎదురయ్యే సూచనలే కనిపిస్తున్నాయి. నిజానికి రాజస్థాన్‌లో కాంగ్రెస్‌ప్రభుత్వమేఅధికారంలో ఉన్నది. కానీ ముఖ్యమంత్రిగా ఉన్న అశోక్ గెహ్లోట్, ప్రత్యర్థి సచిన్ పైలట్‌మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుండంతో దాని ప్రభావం రాహుల్ యాత్రపై కూడా పడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. రాహుల్ పాద యాత్రలో ఇప్పటిదాకా కాంగ్రెస్ పాలితరాష్ట్రాలులేవు. మొదటిసారి రాజస్థాన్ ఎదురు కాబోతోంది. అక్కడ గుజ్జార్ల ప్రభావం అధికం. అక్కడ ఎవరు పర్యటించినా వారిని ఆకట్టుకొనేవిధంగా వ్యవహరించవలసిందే. విజయ్‌సింగ్ భైంస్లా గుజ్జార్లనేతగా కాంగ్రెస్‌లో కీలక పాత్రనే పోషిస్తున్నారు. వారందరు సచిన్‌పైలట్‌ను బలపరచడం, ఆయన్ని ముఖ్యమంత్రిని చేయనిపక్షంలో జోడోయాత్రను అడ్డుకొంటామని హెచ్చరించడం ప్రస్తుతం వివాదాస్పదమవుతోంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రెండూ వచ్చేయేడాది అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతూండడంతో అన్నివర్గాల మధ్యసయోధ్యకుదుర్చుతూ యాత్ర సాగించడం రాహుల్‌కు కొంత సమస్యగానే మారవచ్చు. మధ్యప్రదేశ్ ప్రచారంలో ఉండగానే పర్యావరణవేత్త మేధాపాట్కర్ వంటివారు కూడా యాత్రలో పాల్గొనడంతో అదికూడా కొంత వివాదాస్పదమవుతోంది. రాహుల్ పర్యటనలో చాలా చోట్ల విద్యావేత్తలు, సినీనటులు, కళాకారులు కూడా రాజకీయనేతలతో పాటుపాల్గొనడం, సంఘీభావం ప్రకటించడం జరుగుతోంది. అయితే కొందరు పాల్గొనడాన్ని బిజెపి వంటి పార్టీలు వివాదాస్పదం చేయడంతో రాహుల్‌కు అది కూడా ఒకసమస్యగా మారుతోంది. ఇప్పుడు ప్రియాంక గాంధీకూడా యాత్రలోకి వచ్చారుగనుక ఆమె మద్దతుదారులుకూడా నేరుగా యాత్రలో పాల్గొనడం జరుగుతుంది. యాత్ర బలోపేతానికి ఇది తోడ్పడినా, వివాదాస్పదం కాకుండా కాశ్మీర్ చేరగలిగితే లోక్‌సభ ఎన్నికల్లో కనీసం8నుంచి 10శాతం ఓట్లు కాంగ్రెస్ పెంచుకునే సూచనలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే రాహుల్ ప్రయత్నం జయప్రదమైనట్లే అనుకోవాలి. ●

ప్రపంచం

మలేసియా

# మలేసియాలో మళ్లీ సంకీర్ణం

గన్ని మోహన్

ఆసియా ఖండంలోని కీలక దేశం మలేసియాలో ఎట్టకేలకు రాజకీయ అనిశ్చితికి ఆదేశ రాజు తెరదించారు. రాజు అల్‌సుల్తాన్ అబ్దుల్లా సుల్తాన్ అహ్మద్‌షా ప్రధాని పదవికి మాజీ డిప్యూటీ ప్రధానిగా పని చేసిన అన్వర్ ఇబ్రహీంను ఎంపిక చేసారు. అయితే అన్వర్ కూటమి 83 సీట్లు గెలుచుకున్నప్పటికీ మలేసియా ప్రజలు ఎక్కువగా ఆయన అతివాద సిద్ధాంతాల ప్రాబల్యం తమకు చేటుతీసుకురాగలదన్న భావనలో ఉన్నారు. అంతేకాకుండా 3.30 కోట్ల జనాభా ఉన్న మలేసియాలో మూడింట రెండొంతుల మంది చైనా, భారతీయ మైనార్టీజాతులకు సంబంధించిన వారే ఎక్కువ మందిఉన్నారు. ఈదశలో రెండేళ్లలోనే నాలుగోప్రధానిని ఎన్నుకోవాల్సిన దుస్థితి మలేసియాకు ఎదురైందన్న భావనను తుడిచిపెట్టేందుకు దేశ రాజు తన ఎంపికలో అన్వర్ ఇబ్రహీంకే మొగ్గు చూపించారు. ఇబ్రహీం పార్టీ పకాటన్ హారపన్ కూటమి పీపుల్స్ జస్టిస్‌పార్టీ ఈ నేత అన్వర్ ఇబ్రహీం ప్రస్తుత ఎన్నికల్లో 82సీట్లు గెలిచింది. ఇది కాకుండా పెరికతాన్ నేషనల్ కూటమిలో ప్రధానపార్టీ బిఇఆర్ ఎస్ఎటియు ఈపార్టీనే మలేసియన్ యునైటెడ్ ఇండిజీనియస్ పార్టీగా పేర్కొంటారు. ఆపార్టీకి మొహి యుద్దీన్ యాసిన్ నేతగా కొనసాగుతున్నారు. ఆ పార్టీకి ఈఎన్నికల్లో 73 సీట్లు వచ్చాయి. ఇదేకూటమిలో మరో కీలకపక్షం పాన్ మలేసియన్ ఇస్లామిక్‌పార్టీ ముద్దుగా పిఎఎస్ అని పిలుచుకుంటారు. ఇవి కాకుండా బారిసాన్ నేషనల్ కూటమి యునైటెడ్ మలేసియా నేషనల్ ఆర్గనైజేషన్ ఈపార్టీకి నాయకుడు ఇస్మాయిల్ సబ్రీ యాకూబ్ నేతగా ఉన్నారు. ప్రస్తుతం 30 సీట్లు గెలుచుకుంది. ఏదిఏమైనా 222 స్థానాలున్న మలే సియా పార్లమెంటుకు ఏ ఒక్కపార్టీకి మెజార్టీ స్థానాలు రాలేదు. ఏపార్టీకైనా అధికారంలోకి రావాలంటే కనీ సం 122 స్థానాల మెజార్టీ అవసరం అవుతుంది. మెజార్టీమార్కు రాకుండా హంగ్ పార్లమెంటువైపు నడవడంతో మలేసియా రాజు తనకున్న విశేషాధికా రాలతో అన్వర్ ఇబ్రహీంను ఎంపిక చేసారు. అన్వర్ ఎంపికపట్ల ఇతర పార్టీనేతల్లో భారీ ఎత్తున నిరసన ఉన్నప్పటికీ అంతర్గతంగా అసమ్మతి పెరుగుతున్నప్పటికీ రాజాజ్ఞతో ఎవ్వరూ నోరుమెదపలేకపోతున్నారు. దీనికితోడు గత ప్రభుత్వాలన్నీ కూడా అవినీతితో కూరు కునిపోయి ఇతర ప్రధానులు జైలుశిక్షను అనుభవిస్తున్న దాఖలాలు కూడాఉన్నాయి. ప్రస్తుతం పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ప్రధాన పార్టీలు కాకుండా చిన్న పార్టీలుకూడా సీట్లు సాధించాయి. గబుంగాన్ పార్టీ సరావక్ ప్రధాన పక్షంపార్టీ



అన్వర్


పెసాకా భూమి పుత్ర బెర్సాతు పార్టీనాయకుడు అబాంగ్ జోహారి ఒపాంగ్ ఈ కూటమికి 23స్థానాలు వచ్చాయి. ఇక గబుంగాన్ రక్యాత్‌సభా ఈ కూటమిలో బెర్సాతు సభావర్గంతోపాటు ప్రధాన నేత హాజీజీ నూర్ కొనసాగుతున్నారు. ఈ కూటమికి ఆరుసీట్లు వచ్చాయి. వీటితోనపాటె షఫీ అబ్దాల్ నాయకత్వంలోని వారిసాన్ పార్టీ మూడు సీట్లు గెలిస్తే లారీ షీన్‌జురైద కుమారుద్దీన్ పిబిఎంపార్టీ ఒకే ఒక్కసీటు గెలిచింది. ఇక మాజీ ప్రధాని మహతీర్ మహ్మద్ నాయకత్వంలోని పెజుయాంగ్‌పార్టీ ప్రధాన పక్షంగా ఉన్న జిటిఎ కూటమి ఒక్కసీటుకూడా గెలిచింది లేదు. ఉపఎన్నికల్లో భారీ స్థానాలు గెలుచుకుంటున్న యుఎం ఎన్ఒ ముందస్తు ఎన్నికలకోసం తీవ్రంగా కృషిచేసిసాధించినా మెజార్టీ స్థానాలు సాధించలేకపోయింది. ఆరుదశాబ్దాలకు పైగా పాలించిన యుఎంఎన్ఒ లెక్కలు తప్పడంతో ఇపుడు కొత్తగా ఏర్పడే సంకీర్ణంలో చిన్న పార్టీగానే కొనసాగుతోంది. ఎన్నికల ప్రచారంలో పెరికతాన్ నేషనల్‌కు గ్రామీణ ప్రాంతాల మలయ్ తెగల మద్దతు కూడా ఎక్కువ లభించింది. పిఎస్‌నేత మహియుద్దీన్ యాసిన్ గతంలో యుఎంఎన్ఒలోనే కొనసాగారు. కానీ 2015లో అధికారంలో ఉన్న పార్టీయుఎంఎన్ఒ నేత. అప్పటిప్రధాన మంత్రి నజీబ్‌రజాక్ అవినీతిని యాసిన్ ప్రశ్నించడంతో పార్టీ నుంచి వైదొలగాల్సి వచ్చింది. నజీబ్ ప్రస్తుతం 12ఏళ్లజైలు శిక్షలో ఉన్నారు. అవినీతి ఆరోపణలతో యుఎంఎన్ఒపై 2018 ఎన్నికల్లో మరో సంకీర్ణం విజయం సాధించింది. కానీ రెండేళ్లకే పతనం అయింది. 2020లో యాసిన్ మలేసియా ప్రధానిగా కొనసాగారు. 2021లో యాసిన్ కూడా పదవీచ్యుత్యుడై యుఎంఎన్ఒకు చెందిన ఇస్మాయిల్ యాకూబ్ సబ్రీ ప్రధాని పీఠంలోకి వచ్చారు. ఆయనహయాంలో ద్రవ్యోల్బణం పెరిగి ఆర్థిక అస్థిరత పెరిగిపోవడంతో కరోనా లాక్‌డౌన్‌కాలం నాటి నష్టాలు వంటివి ఆయనకు చెడ్డపేరు తెచ్చాయి. పిఎన్ పార్టీ సొంతంగా 44 స్థానాలు సాధించినా ఆ పార్టీనేత హదీ అవాంగ్‌కు నోటి దురుసుతనం కారణంగా దేశాన్ని నడిపించలేరన్న భావన కూడా వ్యక్తం అవుతోంది. వీటన్నింటి నేపథ్యంలోనే ఇపుడు కొత్తనాయకుడిగా గతంలో ప్రధాని చేసిన అనుభవం ఉన్న అన్వర్ ఇబ్రహీంను నియమించారు. 1997లో ప్రధాని మహతీర్ మహ్మద్ సెలవులో వెళ్లినపుడు ఆయన రెండు నెలల ఆపద్ధర్మ ప్రధానిగా కూడా వ్యవహరించారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న హంగ్‌పార్లమెంటు నుంచి గట్టెక్కించి రాజకీయ అస్థిరతను పారద్రోలేందుకు ఇపుడు మలేసియా రాజు మలేసియా జాతీయ పాలనపై అవగాహన ఉన్న అన్వర్ ఇబ్రహీంకే మొగ్గు చూపించారు. ఇపుడు పాలన దిశగా ఇతర మిత్రులను కలుపుకుంటేతప్ప విశ్వాసపరంగా అన్వర్‌అధిగమించే స్థాయిలేదు. ఆ దిశగానే ఇపుడు కీలకమైన మంత్రి పదవులను తోటి మిత్రులకు కట్టబెట్టడం, వారి రాజకీయ చరిత్రను ముందేపసిగట్టి ఆ దిశగా అడుగులు వేస్తేతప్ప అన్వర్‌కు రాజకీయంగాను, పాలనాపరంగాను భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండబోదని చెప్పుకోవచ్చు. ప్రస్తుతం ఎన్నికైన ప్రధాని ఇపుడు ఆదిశగానే చేస్తున్న కసరత్తులు ఆయనకు రాజకీయ భవిష్యత్తును ప్రసాదిస్తాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●

# మోడీ 'కంచుకోట'పై మళ్లీ కాషాయజెండా?



పతకమూరు దామోదర్ ప్రసాద్

జాతిపిత మహాత్మా గాంధీ, భారత తొలి హోంమంత్రి 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్, ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ 'జన్మభూమి' కర్మభూమి అయిన గుజరాత్‌రాష్ట్రంలో 15వ శాసనసభ 182 స్థానాలకు డిసెంబర్ 1, 5వ తేదీలలో జరిగే ఎన్నికల ప్రచారం ఉధృతస్థాయికి చేరుకొంది. 1995లో 121 స్థానాలు గెలిచి అధికారంలోకి వచ్చిన కమలం పార్టీ అప్రతిహతంగా గత 27 ఏళ్లుగా అధికారం చెలాయిస్తూ మళ్లీకూడా అధికారం తమదేననే ధీమాతో ఉన్నా, సాంప్రదాయకంగా తలపడే కాంగ్రెస్ పార్టీతోబాటు ఈసారి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీపార్టీ బరిలోకి దిగడంతో ముక్కోణపు పోటీ నెలకొంది. ఆమ్ ఆద్మీపార్టీ ఉచిత విద్యుత్, మెరుగైన విద్య, వైద్యం అంటూ నినాదాలతో గుజరాత్ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తుండటంతో కమలనాథులు ఎన్నికల్లో గెలవడానికి సర్వశక్తులూఒడ్డుతున్నారు. ఆమ్ ఆద్మీపార్టీ కేజ్రీవాల్ ఆరునెలల ముందునుండే గుజరాత్ ఎన్నికలపై కేంద్రీకరించి ఇసుదాన్‌గద్వీ (బిసి)ని తమ సిఎం అభ్యర్థిగా ప్రకటించి ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. హిందుత్వాన్ని ఆలంబనగా చేసుకున్న కేజ్రీవాల్ పార్టీ 'జై శ్రీరామ్' నినాదాలిస్తూ భారతీయ కరెన్సీపై లక్ష్మీ, గణేశుల చిత్రాలు ముద్రించాలని కోరుతూ, తాము అధికారంలోకి వస్తే అయోధ్య రామాలయ సందర్శనకు ఉచిత యాత్రా సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేస్తూ పట్టణాలు, నగరాలలోని బిజెపి మద్దతుదార్ల ఓట్లను ఆకర్షించేప్రయత్నంచేస్తోంది. ఈ యేడాది మార్చినాటికి ఏడుకోట్ల జనాభాకు చేరుకున్న గుజరాత్‌లో మొత్తం ఓటర్లు నాలుగుకోట్ల 91లక్షలు కాగా వారిలో మహిళలు రెండుకోట్ల 37లక్షలు, పురుషులు రెండు కోట్ల 53 లక్షలు. తొలి విడతగా 89 స్థానాలకు డిసెంబర్ 1న, రెండోవిడత ఉత్తరమధ్య గుజరాత్ 93స్థానాలకు డిసెంబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 8న ఫలితాలు ప్రకటిస్తారు. విస్తీర్ణంలో 6వ పెద్దరాష్ట్రంగా, జనసంఖ్యలో దేశంలో 9వస్థానంలో ఉన్న గుజరాత్‌లో వ్యవసాయం, వర్తక, వాణిజ్యాలు పరిశ్రమలే ప్రధాన జీవనాధారాలు. దాదాపు 1శాతం జనాభాగల గిరిజన ఆదివాసీలకు 27, తొమ్మిది శాతంజనాభాగల దళితులకు 13అసెంబ్లీ స్థానాలు రిజర్వుచేశారు. మూడు దశాబ్దాలుగా అధికారంలోలేకపోయినా కాంగ్రెస్ పార్టీ 40 శాతం ఓటుబలం కలిగి గట్టిపోటీ ఇస్తున్నా మోడీప్రభ, కమలనాథుల ఎన్నికల రణతంత్రంతో నిలబడలేకపోతోంది. పటేళ్లను దువ్వి ఆకర్షించడానికి బిజెపి అధినాయకత్వం అనేక చర్యలు చేపట్టి ఒకశాతం జనాభాలేని జైనులకుచెందిన విజయ్ రూపానిని సిఎం పదవినుండి తప్పించి భూపేంద్ర పటేల్‌కు ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టింది. భూపేంద్ర ప్రస్తుతం ఘట్లోడియా స్థానం నుండి పోటీ చేస్తున్నారు. పటేదార్ అనామత్ ఆందోళనకు నాయకత్వంవహించిన యువతనేత హార్దిక్‌పటేల్ (29)ని బిసిల సమస్యలపై పోరుకు దిగిన అల్పేష్‌ఠాకుర్‌ను బుజ్జగించి కమలం పార్టీలో చేర్చుకున్నారు. ఉనాలో దళితులకోసం పోరాటంచేసి అందరిదృష్టిని ఆకర్షించిన జిగ్నాష్‌మేవానీ కాంగ్రెస్‌లోచేరి ఆపార్టీ తరపున గాంధీనగర్‌నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. గుజరాత్ జనాభాలో దాదాపు 15శాతం ఉన్నపటేళ్లు ప్రధానంగారైతువర్గం. 50అసెంబ్లీ స్థానాల్లో పటేళ్ల పాత్రకీలకం. మరో 40స్థానాల ఫలితాలనుసూరత్ నగరంలో నాలుగు అసెంబ్లీ ఫలితాలను ప్రభావం చేయగలరు. అందుకే కాంగ్రెస్ 42, బిజెపి 45, ఆమ్ ఆద్మీపార్టీ 46 స్థానాలను పటేల్ కులస్తులకు కేటాయించాయి. యువనేత హార్దిక్‌పటేల్ ఇప్పుడు అహ్మదాబాద్‌లోని విరామ్‌గావ్ నుండి కమలం గుర్తుపై కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే లఖాబోయ్ చార్వాడ్‌నుండి గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. బిజెపి లేవాపటేళ్లకు 25, కద్వాపటేళ్లకు 20, బిసిలకు అత్యధికంగా 58మంది అభ్యర్థులకు (వారిలో ఠాకుర్లే అధికం)15మంది ఎస్సీలు, 28మంది ఎస్టీలకు టికెటిచ్చి అందరి ఆదరణతో ఈసారి 150స్థానాలు గెలవగలమని ధీమాతో ఉంది. ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల తేదీల ప్రకటనకుకొన్ని నెలల ముందే ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి కమలం పార్టీ గెలిపించడానికి గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. భారత్ జోడో యాత్రకు రెండు రోజులు విరామం ప్రకటించి కాంగ్రెస్‌నేత రాహుల్ సూరత్ సౌరాష్ట్రలలో ఎన్నికల ప్రచారం చేస్తూ కేంద్రం, గుజరాత్‌లలోని బిజెపి ప్రభుత్వాలు బడాపెట్టుబడిదార్ల కోసమే పనిచేస్తున్నాయని, పేదలూ రైతుల



కోసం కాదని నిశితంగా విమర్శించారు. పెద్ద పారిశ్రామికవేత్తలకు లక్షలకోట్ల రుణాలు మాఫీచేస్తూ పేద మధ్యతరగతి, రైతువర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నారనీ ప్రధాని మోడీ డాంబికాలుపోతున్నారనీ కమలం పార్టీ ఓటు ద్వారా గద్దెదించాలనీ రాహుల్ గుజరాత్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ రాహుల్ విమర్శలను తిప్పికొడుతూ వారిది రాజవంశం. తాను సామాన్యుడిననీ, రాముడు, కృష్ణుడు కాలం నుండి ఆదివాసీలున్నా కాంగ్రెస్ వారి బాగోగులు పట్టించుకోలేదన్నారు. తొలి విడత ఎన్నికలు జరిగే కచ్, సౌరాష్ట్ర ప్రాంతాలలో ఎన్నో ప్రచారం సభల్లో ప్రసంశించిన మోడీ గుజరాత్ అభివృద్ధికి కమలం సుపరిపాలనే కారణమన్న ఆదునిక గుజరాత్‌ను నిర్మించింది తామేనన్నారు. కమలం గుర్తుకు ఓటేస్తే తనకు ఓటేసినట్లేనీ, మళ్లీ గెలిపించి నవ గుజరాత్ నిర్మాణానికి నాంది పలకాలనీ, రెండింజన్ల (కేంద్ర, రాష్ట్రం) ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత వేగంగా అమలు చేసి సుపరిపాలన అందిస్తామనీ ప్రధాని ఎన్నికలన సభల్లో హామీఇస్తున్నారు. మోడీ ప్రధానిగా ఉన్నందుకే ఎన్నో భారీ ప్రాజెక్టులు గుజరాత్‌కు వచ్చాయి. 38,837 పరిశ్రమలకో తమిళనాడు దేశంలో తొలిస్థానంలో నిలవగా, మహారాష్ట్ర రెండో స్థానంలో ఉండేది. ప్రధాని చొరవ వల్ల గుజరాత్‌లో పరిశ్రమల సంఖ్య 28,479కి పెరిగి, రెండోస్థానంలో నిలిచి 20లక్షలమందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. మహారాష్ట్ర (11 కోట్లజనాభా)3వ స్థానంలోకి వెళ్లింది. 2020-21లో మహారాష్ట్రద్రవ్యలోటు రూ.54,618 కోట్లు కాగా గుజరాత్ ద్రవ్యలోటు రూ.33,516 కోట్లు. ఇదే కాలంలో గుజరాత్ స్థూల ఉత్పత్తి (జిఎస్‌డిపి) రూ.18,79,826. ఇది అంతకుముందు సంవత్సరం కంటే 13శాతం అధికం. మోడీ ఆయన బృందం గుజరాత్ నమూనా గురించి ఊదరగొడుతున్నా అభివృద్ధి ఫలాలు అందరికీ అందడంలేదనీ, ఆరోగ్య, వైద్యరంగాలలో సాధించాల్సింది ఎంతోఉందని స్పష్టమవుతోంది. అహ్మదాబాద్‌లో మంచినీరు, విద్యుత్, సౌకర్యాలు మెరుగ్గాఉన్నా గుజరాత్ పల్లెల్లో ఎక్కడ చూసినా మురుగునీరు పారుతూ, చెత్తాచెదారం పేరుకుని అపరిశుభ్రంగా ఉండటం. మట్టిరోడ్లే గతికావడం చూస్తే స్వచ్ఛభారత్ అవశ్యకత గుజరాత్‌లోనే మరింతకాలం కొనసాగాల్సిన అవసరం ఉంది. గుజరాత్ నమూనా వల్ల పట్టణాలు నగరాల్లో మధ్యతరగతి, కొత్త మధ్యతరగతి వర్గాలువెరిసి బిజెపి వారి ఓట్లతోనే 73 స్థానాలకుగాను బిజెపి 55 గెలిచింది. ఈసారికూడా అదే ధీమాతోవున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఇళ్లకు 300యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచితవిద్య, మెరుగైన వైద్యసౌకర్యాలు కల్పిస్తామని, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.వెయ్యి, యువతకు రూ. మూడువేల నిరుద్యోగ భృతి, రూ.మూడు లక్షల వరకు రైతుల రుణాల రద్దువంటి వాగ్దానాలు చేసింది. దీంతో కలవరపడిన బిజెపికూడా బాలికలకు ఉచిత సైకిళ్లు, కాలేజీ యువకులకుస్కూటర్లు, రైతులకువడ్డీలేని రుణాలవంటి ఉచిత హామీలిస్తోంది. కాంగ్రెస్ కూడా వంటగ్యాస్ సిలెండర్ రూ.500కే ఇస్తామనీ, 300 యూనిట్లవరకు ఉచితవిద్యుత్, పది లక్షల ఉద్యోగాల్పన, రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం, రూ.3వేల నిరుద్యోగ భృతి, మత్స్యకారులకు రూ.మూడు లక్షల వరకు రుణమాఫీ వంటి ఎన్నికల హామీలతో ఆకట్టుకుంటోంది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోట్ గుజరాత్ ఎన్నికలను పర్యవేక్షిస్తూ పార్టీ జాతీయనేతలతో ప్రచారం చేయిస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ప్రచారం చేయనున్నారు. ఎన్‌సిపికి మూడు స్థానాలిచ్చి కాంగ్రెస్ 179 స్థానాలకు పోటీ చేస్తోంది. భారతీయ గిరిజన పార్టీ బలం ఆదివాసీల ప్రాంతాలకే పరిమితం. కాంగ్రెస్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బిసి ఓట్లే కీలకం. ఒవైసీ మజ్లిస్‌పార్టీ పోటీకి దిగడం వల్ల పరోక్షంగా బిజెపికి మేలు జరిగి కాంగ్రెస్‌కు కొంత నష్టం జరగవచ్చంటున్నారు. 2021 ఫిబ్రవరిలో 8నగరపాలక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో ఆరు బిజెపికి దక్కాయి. సూరత్‌నగర పాలక సంస్థ ఎన్నికల్లో 28కార్పొరేట్ స్థానాలు దక్కడంతో ఆమ్ ఆద్మీపార్టీలో గుజరాత్ పీఠంపై ఆశలు చిగురించాయి. నగరంలో బిజెపి ఓట్లను ఆమ్ ఆద్మీ పార్టీ ఆకర్షిస్తే తమకు ఎక్కువ స్థానాలు వస్తాయని కాంగ్రెస్ ఆశ. గ్రామీణ ఓట్లు చీలితే మేలని కమలం నమ్మకం. గుజరాత్‌లో 90 లక్షల రైతులున్నారు. సేద్యపురంగం సంక్షోభం, కనీస మద్దతు ధర రాకపోవడం వారినిక్రుంగదీస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ 2014నుండి గుజరాత్ నుండి విస్తరించడానికి యత్నిస్తున్నా ఒక్కసీటు గెలవలేదు. ఈసారి ముక్కోణపు పోటీ వల్ల ఓట్లు చాలా వచ్చి పోటీ ప్రధానంగా కాంగ్రెస్, బిజెపిల మధ్య ఉంటుందని మోడీ ప్రధానిగా ఉండటం, అనేక అభివృద్ధి పథకాలు చేపట్టడం వల్ల ఏడవసారి కూడా విజయం తమదేనని, మోడీ కోటపై మళ్లీ కాషాయ జెండా ఎగరడం తథ్యమని కమలనాథుల ధీమా. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# ఆస్ట్రేలియా యువతి హత్యవెనుక మిస్టరీ!

**ఆస్ట్రేలియా, నవంబరు 26:** ఆస్ట్రేలియాలో ఓ యువతిని హత్య చేసి భారత్‌కు పారిపోయిన వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. ఆ యువతిని అతడు ఎందుకు చంపాడో నాలుగేళ్ల తర్వాత కారణం వెల్లడైంది. 2018లో క్వీన్స్ లాండ్‌లో రజ్వీందర్ సింగ్ అనే భారతీయ వ్యక్తి, బీచ్‌లో టోయా కార్డింగ్లే అనే అమ్మాయిని



కడతేర్చాడు. హత్య చేసిన రెండ్రోజుల తర్వాత రజ్వీందర్ ఆస్ట్రేలియా నుంచి పరారయ్యాడు. ఆస్ట్రేలియా ప్రభుత్వం అతడిపై రూ.5.50 కోట్ల నజరానా ప్రకటించింది. అతడిని పట్టించడంలో సాయపడాలంటూ భారత కేంద్ర ప్రభుత్వాన్ని సాయం కోరింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని జిటి కర్నాల్ రోడ్డు వద్ద రజ్వీందర్ సింగ్‌ను స్పెషల్ సెల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని కోర్టులో హాజరుపర్చగా, ఐదు రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించారు. కాగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్న అధికారి ఆసక్తికర సంగతులు వెల్లడించారు. రజ్వీందర్ సింగ్ ఇన్నిస్ ఫాయిల్‌లోని ఓ ఆసుపత్రిలో నర్సుగా పనిచేసేవాడు. హత్య జరిగిన రోజున రజ్వీందర్ సింగ్ భార్యతో గొడవపడి బీచ్‌కు వెళ్లాడు. ఓ ఫార్మసీ వర్కర్ అయిన టోయా అదేసమయంలో తన కుక్కతో షికారుగా బీచ్‌కు వచ్చింది. అక్కడే ఉన్న రజ్వీందర్‌ను చూసి కుక్క అరవడం మొదలుపెట్టింది. దాంతో ఆగ్రహానికి గురైన రజ్వీందర్ సింగ్, కుక్క యజమాని టోయాతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం ఆవేశంతో తన వద్ద ఉన్న కత్తితో టోయాను పొడిచి చంపాడు. ఆమె మృతదేహాన్ని ఇసుకలో పూడ్చివేసి, కుక్కను అక్కడే ఓ చెట్టుకు కట్టేసి పరారయ్యాడు. అరెస్టు భయంతో ఉద్యోగం వదిలేసి, భార్య, ముగ్గురు పిల్లలను కూడా వదిలేసి భారత్‌కు పారిపోయి వచ్చాడు. అతడి అరెస్ట్ కోసం ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇంటర్ పోల్‌ను అప్రమత్తం చేసింది. రజ్వీందర్ సింగ్‌ను అరెస్ట్ చేయడం కోసం ఇంటర్ పోల్ రెడ్ కార్నర్ నోటీసులు జారీచేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు ఈ నెల 21న అతడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీచేసింది. రజ్వీందర్‌ను అరెస్టు చేసిన నేపథ్యంలో త్వరలోనే అతడిని క్వీన్స్ లాండ్ పోలీసులకు అప్పగించనున్నారు.

# గుజరాత్ ఎన్నికల బిజెపి మేనిఫెస్టో విడుదల



## ఆస్తుల విధ్వంసం రికవరీకి ప్రత్యేక చట్టం

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

**గాంధీనగర్, నవంబరు 26:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. కాసేపటి క్రితం బిజెపి మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇందులో ప్రజలకు భారీ హామీలను బిజెపి గుప్పించింది. అయితే ఉచితాలకు పెద్ద పీట వేయకపోవడం గమనార్హం. అభివృద్ధే లక్ష్యంగా మేనిఫెస్టోను రూపొందించినట్లు తెలిపింది. గాంధీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, గుజరాత్ బిజెపి అధ్యక్షుడు సిఆర్ పాటిల్ మేనిఫెస్టోను విడుదల చేశారు. మేనిఫెస్టోలో : 2036లో ఒలింపిక్ గేమ్స్ నిర్వహణకు గాను గుజరాత్ ఒలింపిక్ మిషన్ ప్రారంభిస్తాం. ఉగ్రముప్పు నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు యాంటి రాడికలైజేషన్ యూనిట్ ఏర్పాటు. ఉమ్మడి పౌరస్మృతి అమలు. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన. మహిళలకు లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు. వ్యవసాయ మార్కెటింగ్ మౌలిక వసతులకు రూ.10 వేల కోట్ల కేటాయింపు. విద్యార్థినులకు కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య. రూ.10వేల కోట్లతో రాష్ట్రంలోని 20 వేల స్కూళ్ల అభివృద్ధి. ఆయుష్మాన్ భారత్ కింద వార్షిక బీమా మొత్తం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు. మహిళలు, వృద్ధులకు ఉచిత బస్సు ప్రయాణాలు. ఒబిసి, ఇడబ్ల్యుఎస్ విద్యార్థులకు ఆర్థిక సాయం. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసంచేసే వారిపై కఠిన చర్యలు. బాగా చదివే కాలేజి విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు. డిసెంబర్ 1,5 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 8న ఫలితాలు వెలువడనున్నాయి. గత ఎన్నికల్లో బిజెపి 99 సీట్లను గెలుచుకోగా, కాంగ్రెస్ 77 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. అయితే ఎన్నికల అనంతరం 14 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపిలో చేరారు. అలాగే సంఘ వ్యతిరేకశక్తులు చేపట్టే ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల విధ్వంసం జరిగితే వారినుంచే నష్టం రికవరీకి ప్రత్యేక చట్టం అమలుకు తెస్తామని ప్రకటించింది.

## మహిళలపై రామ్‌దేవ్‌బాబా వివాదాస్పద వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,నవంబరు 26:** యోగా గువురురామ్‌దేవ్‌బాబా చేస్తున్న వ్యాఖ్యలు అనేకసార్లు వివాదాస్పదం అవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన మహిళల దుస్తులపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. దాంతో ఆయన మరోసారి వివాదాలు కొనితెచ్చుకున్నట్లయింది మహిళలు ఎటువంటి దుస్తులుధరించకపోయినా బాగుంటారని బాబా అన్నారు. పతంజలి యోగపీఠ్ ఆధ్వర్యంలో థానేలో నిర్వహించిన యోగా సైన్స్ శిబిరం, మహిళల సమావేశంలో బాబా ప్రసంగించారు. మహిళలు చీరెల్లో అందంగా కనిపిస్తారు. సల్వార్‌సూట్‌లలోకూడా అందంగా కనిపిస్తారు. నాకళ్లకు అయితే వాళ్లు దుస్తులు ధరించకున్నా బాగుంటారని అన్నారు. యోగా క్లాసుకు వస్తున్న మహిళలనుద్దేశిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. కొద్దిరోజులుగా మహారాష్ట్రలో మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యలపై దుమారం చెలరేగేఉతోంది. ఇదేసందర్భంలో యోగా గురు చేసిన వ్యాఖ్యలు మరోసారి కలకలం సృష్టించాయి. పైగా రామ్‌దేవ్ వ్యాఖ్యల సమయంలో మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృతా ఫడ్నవిస్; సిఎం ఏక్‌నాథ్‌షిండే కుమారుడు శ్రీకాంత్ షిండేకూడా ఉన్నారు. వీరి సమక్షంలోనే ఆయన ఈ ప్రకటనచేసారు. రామ్‌దేవ్ వ్యాఖ్యలను మహారాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సచిన్ సావంత్ తీవ్రంగా వ్యతిరేకించారు. రామ్‌దేవ్ అసలు రంగు బయటపడిందన్నారు. మహిళలకు ఆయన ఇచ్చే గౌరవం ఎలాంటిదో అర్థమయిందని ఆయన విమర్శించారు.

## ప్రపంచ దేశాల్లో 64.58 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

**66.35 లక్షలకు చేరుకున్న మృతులు**

**జెనీవా, నవంబరు 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు స్వల్పంగాపెరుగుతూ వస్తున్నాయి. రోజురోజుకూ చిన్న దేశాల్లో ఈ వైరస్‌పట్ల కలవరం పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 64.57 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.35 లక్షలమందిచనిపోయారు. మరో 36,427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.43కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 23.77 కోట్లమందికి వైరస్‌సోకి19.59 లక్షలమందిచనిపోయారు. మరో 7617 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.28 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 11.90 కోట్లకుపైగా నమోదుకాగా 15.63 లక్షలమందిచనిపోయారు. మరో 8120 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.44 కోట్లకుపైగా ఉంటే మరో 29.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.84 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.96 లక్షలమంది చనిపోయారు. మరో 9546 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19. కోట్లకుపైబడితే మరో 69.16 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.49 కోట్లకుపైగా నమోదుకాగా 13.35 లక్షలమందిచనిపోయారు.మరో 10,160 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31కోట్లకుపైగా ఉంటే మరో 5,36,994 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా నమోదుకాగా 2,58,073 మంది చనిపోయారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాకేసులుంటే వారిలో 2,58,073 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,30,736 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.29 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయ్యాయి. వారిలో 22.157 మందిచనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,95,758 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

## బాలివుడ్ సీనియర్ నటుడు విక్రమ్‌గోఖలే కన్నుమూత



**ముంబయి,నవంబరు 26:** వృద్ధతరం బాలివుడ్ నటుడు విక్రమ్‌గోఖలే కన్నుమూసారు. చలనచిత్రాలతోపాటు పలు టివిసీరియళ్లలోకూడా గోఖలే నటించారు. పూణెలో శనివారం ఆయన తుదిశ్వాస విడిచారని కుటుంబసభ్యులు తెలిపారు. 80 ఏళ్ల గోఖలే హమ్‌దిల్‌దే చుకే, సనమ్, భూభలైయా వంటి సినిమాల్లో నటనకు మంచి గుర్తింపు పొందారు. అనారోగ్యంతో ఆయన్ను పూణెలోని ప్రైవేటు ఆసుపత్రిలో కుటుంబసభ్యులు చేర్పించారు. దీనానాథ్‌మంగేష్కర్ ఆసుపత్రిలోచేరిన గోఖలే చికిత్స పొందుతూనే మృతిచెందినట్లు తేలింది. సకాలంలో చికిత్సలద్వారా ఆయన ఎంతో కోలుకున్నారు. తిరిగి మళ్లీ ఆయన ఆరోగ్యం క్షీణించి విషమపరిస్థితిలోకి వెళ్లింది. ఆసుపత్రిలోనే ఆయన తుదిశ్వాస విడిచినట్లు అటు వైద్యులు, కుటుంబసభ్యులు కూడా తెలిపారు. ఆయన అంతిమ సంస్కార క్రియలు శనివారమే వైకుంఠ్ శ్మశానవాటికలో పూర్తిచేసారు. గోఖలే అగ్నిపీఠ్; ఖుదాగవా చిత్రాల్లోకూడా మంచి పాత్రలు పోషించారు. 2010లో ఉత్తమ నటుడి అవార్డుకూడా సాధించారు. ఘర్ ఆజా పర్దేశి, అల్పివిరామ్, జానా నదిల్‌సే దూర్,సంజీవిని, ఇంద్రధనుష్ వంటి సీరియళ్లలో మంచి పాత్రలుపోషించారు. చంద్రకాంత్‌గోఖలే కుమారుడయిన గోఖలే ముందు మరాఠి సినిమాలతోనే కెరీర్‌ప్రారంభించారు. అఘాత్ సినిమా ఆయన దర్శకత్వంలోనే వచ్చింది. ఆయన చివరిగా అభిమన్యుదాసాని, శిల్పాశెట్టిలు నటించిన నికమ్మ చిత్రం.

## బెంగాల్ సిఎం మమతకు గ్జేవియర్స్ వర్శిటీ గౌరవ డాక్టరేట్

**కోల్‌కత్తా, నవంబరు 26:** పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రికి కోల్‌కత్తాలోని సెయింట్ గ్జేవియర్స్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ప్రధానంచేస్తోంది. రాష్ట్రంలో ఉన్నత విద్యకు ఆమె అందించిన సేవలు, కృషికి నిదర్శనంగా



ఆమెకు గౌరవ డాక్టరేట్ ఇస్తున్నట్లు ప్రకటించింది. వైస్‌ఛాన్సలర్ ఫాదర్ ఫెలిక్స్‌రాజ్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీ పంపించిన ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి కార్యాలయం ఆమోదం తెలిపిందని వచ్చే ఏడాది ఫిబ్రవరి ఆరవ తేదీ జరిగే సంస్థ స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి గౌరవ డాక్టరేట్ ప్రధానంచేయనున్నట్లు తెలిపారు. ఆమెనుంచి అధికారికంగా ఆమోదం లభించిందని ఆమె స్వయంగా అసెంబ్లీలోనే వెల్లడించారని, ఉన్నత విద్యారంగం మరింత విస్తృత వ్యాప్తికి ఆమెచేసిన కృషికి నిదర్శనంగా ఈ డాక్టరేట్‌ప్రధానం చేయాలని నిర్ణయించినట్లు ఫెలిక్స్‌రాజ్ తెలిపారు. అలాగే 2017లో సంస్థ స్థాపనకు ఆమె ఇతోధిక సహకారం అందించా రన్నారు. కోల్‌కత్తాలోని కొత్తనగరంలో ఈ యూనివర్సిటీని ప్రైవేటు రంగంలో స్థాపించారు. తృణమూల్‌కాంగ్రెస్ హయాంలోనే ఈ యూని వర్సిటీకి స్థలం కేటాయించారు. 2018 జనవరిలోనే ప్రభుత్వరంగంలోని కల్‌కత్తా యూనివర్సిటీ ముఖ్యమంత్రికి గౌరవ డాక్టరేట్‌ప్రధానంచేసింది.

# సైనికుల కుటుంబ సభ్యులతో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాటా మంతి



**మాస్కో, నవంబరు 26:** రష్యా సైన్యం ఉక్రెయిన్ ప్రధాన నగరాలపై క్షిపణి దాడులు తీవ్రతరం చేసిన వేళ ఎట్టి పరిస్థితుల్లోనే వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ఉక్రెయిన్ నాయకత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ తమ దేశ సైనికుల కుటుంబసభ్యులను కలిశారు. యుద్ధంలో మరణించిన సైనికుల మాతృమూర్తులకు ఆయన ధైర్యం చెప్పారు. మీ బాధను అర్థం చేసుకోగలను. కుటుంబసభ్యులు లేని లోటును ఎవరూ తీర్చలేరు. నాతో సహా, రష్యా ప్రభుత్వ నాయకత్వం, ఉన్నతాధికారులు మీ బాధను పంచుకుంటున్నాం. మీ ఆప్తుల మరణాలకు సాధారణంగా సంతాపం తెలిపి దానిని చిన్న విషయంగా చూపించే ధైర్యం చేయను. కొడుకులను కోల్పోయి దుఃఖంలో ఉన్న మాతృమూర్తులకు రష్యా ఎప్పటికీ రుణపడి ఉంటుంది. వయసులో చిన్నా, పెద్ద అనే వ్యత్యాసం లేదు. ఏ వయసువారైనా తల్లికి కుమారుడే. మీ కుమారులు దేశం కోసం క్లిష్ట పరిస్థితుల్లో పోరాటం చేస్తున్నారు అని పుతిన్ వారితో చెప్పారు. ఆదివారం రష్యాలో మదర్స్‌డే నిర్వహిస్తున్న నేపథ్యంలో పుతిన్ సైనికులు మాతృమూర్తులకు అభినందనలు తెలిపారు. సైనిక కుటుంబాలకు ఆయన కీలక సూచన చేశారు. యుద్ధం గురించి టివి, ఇంటర్నెట్‌లో నకిలీ సమాచారం వ్యాప్తి చెందుతోందని అన్నారు.

కాబట్టి మీరు చదివే, చూసే ప్రతి విషయాన్ని నమ్మవద్దని సైనికుల కుటుంబసభ్యులను ఆయన కోరారు. వాటిలో చూపించే చెప్పే దానికంటే పరిస్థితులు మరింత క్లిష్టంగా ఉన్నాయని పుతిన్ వారితో చెప్పినట్లు స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి.

ఉక్రెయిన్‌పై యుద్ధానికి ఫిబ్రవరి 27న రష్యా సేనలను పంపిన తర్వాత వారి కుటుంబసభ్యులతో పుతిన్ భేటీ కావడం ఇదే తొలిసారి. యుద్ధం కోసం రష్యా అనుసరిస్తున్న విధానాలపై సైనిక కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పోస్ట్ చేసిన నేపథ్యంలో వారితో పుతిన్ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

# భారత్‌లో కరోనా కేసులు 388, మృతులు 3

## మొత్తం కరోనా బాధితులు 4,46,71,219

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 388 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,71,219కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,35,216 మంది కోలుకోగా 5395 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,608కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,522కి చేరగా,79,86,586 మంది వరకు కోలుకున్నారు.1,48,405మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,819కి చేరింది.అందులో 67,52,512 మంది కోలుకున్నారు.71,487మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,054కి చేరింది.అందులో 40,29,168మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,035కి చేరింది.అందులో 35,55,666 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## రైల్వే ఇంజన్లనూ ఎత్తుకుపోతున్న దొంగలు బీహార్‌లో పెచ్చుమీరుతున్న చేతివాటం

**పాట్నా, నవంబరు 26:** బీహార్‌లో దొంగలు పేట్రేగిపోతున్నారు. ఇప్పటివరకూ నగదు, నగలు, ఇతరత్రా విలువైన ఆభరణాలను దోచుకుని వెళ్లేదొంగలు బీహార్‌లో అయితే ఏకంగా రైలు ఇంజన్‌నే ఎత్తుకెళ్లిపోయారు. బరౌనీలోని గడారా యార్డుకు రిపేర్లకోసం తరలించిన రైలు డీజిల్ ఇంజన్‌భాగాలను దొంగలు ఎత్తుకుపోయారు. దానికోసం ఆ దొంగలు ఒక సొరంగం కూడా తవ్వారు. ఆ సొరంగం గుండా దొంగలు యార్డులోకి ప్రవేశించి ఇంజన్లను విప్పి విడిభాగాలను బస్తాల్లో వేసుకుని ఎత్తుకుపోయారు. ముజఫరాపూర్‌లోని ఓ ఇనుప తుక్కు గోడౌన్‌పై పోలీసులు దాడిచేసారు. ఈ సందర్భంగా 13 బస్తాల రైలు ఇంజన్ విడిభాగాలుకనిపించాయి. దాంతో దొంగలు దేన్నీ వదిలిపెట్టడంలేదని తేలిపోయింది. చివరకు పాతకాలంనాటి వారసత్వ సంపదలో భాగమైన ఇంజన్లను ఎత్తుకుపోయి ముక్కలుగాచేసి విక్రయిస్తున్నారు. ముజఫరాపూర్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ పిఎస్ దూబే మాట్లాడుతూ గర్హారా యార్డుకు మరమ్మతులకోసం తీసుకువచ్చిన డీజిల్ ఇంజన్ దొంగిలించినందుకు బరౌని పోలీస్‌స్టేషన్‌లో గత వారం కేసునమోదుచేసి ముగ్గురిని అరెస్టుచేసినట్లు తెలిపారు. రైల్వే యార్డుకు సొరందం తవ్వారని దాని ద్వారా ఇంజన్‌కు సంబంధించి లోకోమోటివ్‌భాగాలు ఇతర వస్తువులను బస్తాల్లోకి తీసుకువెళ్లినట్లు తెలిపారు. అయితే దొంగలేకాకుండా అధికారులు కూడా తమ చేతివాటంచూపిస్తున్నారు. గత ఏడాది సమస్తిపూర్ లోకో డివిజన్‌కు చెందిన ఓరైల్వే ఇంజనీర్ పూర్ణియా కోర్టు ఆవరణలో ఉంచిన పాత ఆవిరి ఇంజన్‌ను విక్రయించుకోవడం సంచలనం కలిగించింది.

## అఫ్తాబ్‌పూనావాలాకు 13రోజుల జ్యుడిషియల్‌కస్టడీ

### శ్రద్ధ హత్యతర్వాత డాక్టర్‌తో అఫ్తాబ్ డేటింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 26:** దక్షిణ ఢిల్లీలో తన ప్రియురాలిని 36 ముక్కలుచేసిన దుం హంతకుడు అఫ్తాబ్ పూనావాలాను 13 రోజుల జ్యుడిషియల్‌కస్టడీకి కోర్టు ఆదేశించింది. తన ప్రియరాలు శ్రద్ధావాకర్‌ను 35 ముక్కలుచేసి హత్యచేసిన ఈ దుండగుడికి కోర్టు శనివారం జ్యుడిషియల్‌కస్టడీకి పంపిస్తున్నట్లు ప్రకటించింది. పోలిగ్రాఫ్ పరీక్షలునిర్వహించిన తర్వాత నార్కో విశ్లేషణాపరీక్షలు కూడా నిర్వహించాల్సి ఉంది. సోమవారం నిందితుడికి నార్కో ఆనాలిసిక్ పరీక్షలు కూడా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. పాలిగ్రాఫ్‌పరీక్షలపరంగా అన్ని దశల్లోను పూర్తిచేసామన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు అఫ్తాబ్‌ను తీసుకువచ్చారు. ఢిల్లీలోని రోహిణిలో ఉన్న ల్యాబ్‌కు పాలిగ్రాఫ్ మూడోదశ పరీక్షకోసం తీసుకువచ్చారు. సుమారు ఎనిమిది గంటలపాటు అఫ్తాబ్‌కు పరీక్ష నిర్వహించారు. అఫ్తాబ్ వైఖరి సక్రమంగా ఉండక పోవడంతో అధికారులు ఆతని వాంగ్మూలాలను నమోదుచేయడం కూడా కష్టంగానే భావించారు. శ్రద్ధా వాకర్ హత్యతర్వాత అఫ్తాబ్ డేటింగ్ యాప్‌లో పడిన మహిళను కూడా సంప్రదించారు. వృత్తిరీత్యా డాక్టర్ అయిన మహిళ డేటింగ్ యాప్ బంబుల్‌లో పరిచయం అయింది. అదే ప్లాట్‌ఫామ్‌పై రెండేళ్లక్రితం శ్రద్ధాతో పరిచయం పెంచుకున్నాడు. ఆమహిల ఒక సైకాలిస్టు అని పోలీసులు తెలిపారు. కాగా శ్రద్ధా వాకర్ మృతదేహం విడిభాగాలను వివిధ ప్రాంతాల్లో విసిరేసిన అఫ్తాబ్ ఇప్పటికీ ఆమె తలభాగాన్ని సాధించలేకపోతున్నారు.దొరికిన విడిభాగాలు కూడా శ్రద్ధ శరీరానివేనని చెప్పలేకపోతున్నట్లు తేలింది.

## వచ్చే బడ్జెట్‌లోనే 400కుపైగా వందే భారత్ రైళ్లు

### రైల్వేశాఖ ప్రతిపాదనలు



**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశప్రజలందరికీ వందేభారత్‌రైళ్లలోప్రయాణించే వెసులుబాటు కలుగుతోంది. వచ్చే బడ్జెట్‌లో 300నుంచి 400వరకూ వందేభారత్ రైళ్లనుప్రవేశపెట్టేప్రనకటన చేయవచ్చని రైల్వేశాఖ చెపుతోంది. మూడునాలుగేళ్లలో 475 వందేభారత్‌రైళ్లను పట్టాలెక్కించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. వీటికి అదనంగా మరిన్ని వందేభారత్‌రైళ్లనుప్రవేశపెట్టేప్రకటన చేస్తుందని రైల్వేలనుంచే సమాచారం లీక్ అయింది. ప్రస్తుత రైళ్లతోపోలిస్తే వేగంగా ప్రయాణిస్తున్న వందేభారత్‌రైళ్లు సెమీ హైస్పీడ్ రైళ్లుగా భావిస్తున్నారు. గంటకు 180 కిలోమీటర్ల వేగంతో వెళ్లే సామర్థ్యం వీటి సొంతం. ప్రస్తుతం 130 కిలోమీటర్లకే వేగాన్ని పరిమితంచేస్తున్నారు. ప్రస్తుత రైల్వేట్రాక్‌లపై వీటిని వేగంగా నడిపించేలా డిజైన్‌లోనూ మార్పులుచేయనున్నారు. మొదటి స్లీపర్‌కోచ్ వందేభారత్‌రైలు 2024 మొదటి మూడునెలల్లోప్రారంభం అవుతుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ప్రస్తుతం వందేభారత్ రైళ్లను బ్రాడ్‌గేజ్‌నెట్‌వర్క్‌కు అనుగుణంగా తయారుచేస్తుండగా వచ్చే ఏడాదిలో స్టాండర్డ్‌గేజ్‌కు అనుగుణంగా తయారుచేస్తారనితెలిపారు. స్టాండర్డ్‌గేజ్ అయితే అధికవేగంతో రైళ్లుప్రయాణించేందుకు అనుకూలంగా ఉంటుంది. 220 కిలోమీటర్ల వేగంతో వెళ్లేందుకు అనుకూలంగా రాజస్థాన్‌లో ఒకటెస్ట్‌ట్రాక్‌ను నిర్వహిస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు.

## ఓటు హక్కు ఉంటేనే మహారాష్ట్రలో కాలేజీ సీటు

**ముంబై, నవంబరు 26:** ఓటరుగా నమోదుపై యువతలో పేరుకుపోయిన నిర్లక్ష్యాన్ని తొలగించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాలేజీల్లో ప్రవేశాలను ఓటు హక్కుతో ముడిపెట్టాలని నిర్ణయించింది. అడ్మిషన్ కావాలంటే ఓటు హక్కు తప్పనిసరిగా ఉండాలని రూల్ తీసుకురానున్నట్లు తెలిపింది. పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కొత్త నిబంధన అమలు చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు వచ్చే యేడాది జూన్ నుంచి జాతీయ విద్యావిధానం ద్వారా రాష్ట్రంలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. రాష్ట్ర ఉన్నత విద్యావ్యవస్థలో చదువుతున్న 50 లక్షల మంది విద్యార్థులను ఓటర్లుగా నమోదు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే కేవలం 32 లక్షల మంది మాత్రమే ఓటు హక్కు కోసం ముందుకొచ్చారు. దీంతో యూనివర్సిటీలు, కాలేజీలలో అడ్మిషన్ కావాలంటే ఓటు హక్కు ఉండాల్సిందేనని రూల్ తెచ్చారు. యూనివర్సిటీలలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సును వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# విదేశీ విద్యార్థులపై రిషి సునాక్ ఆంక్షలు

**లండన్, నవంబరు 26:** బ్రిటన్‌లో రిషి సునాక్ ప్రభుత్వాన్ని వలసలు కలవరపెడుతున్నాయి. దేశంలో వలసదారుల సంఖ్య నానాటికీ పెరుగుతుండడంతో దీన్ని నియంత్రించేందుకు కొత్త విధానాన్ని తీసుకురావాలని ప్రధాని సునాక్ యోచిస్తున్నారు. ఇందుకోసం విదేశీ విద్యార్థుల సంఖ్యను తగ్గించడంతో పాటు ఇతర మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలిసింది. వలస వ్యవస్థలను పటిష్టం చేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నాం. వలస దారుల సంఖ్యను తగ్గించేందుకు ప్రధాని సునాక్ పూర్తిగా కట్టుబడి ఉన్నారు అని డౌనింగ్ స్ట్రీట్ అధికార ప్రతినిధి మీడియాకు తెలిపారు. ఇందులో భాగంగానే యుకేకు వచ్చే విదేశీ విద్యార్థులపై కొన్ని ఆంక్షలు విధించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దగా ప్రాధాన్యం లేని డిగ్రీల కోసం వచ్చే విద్యార్థులు, డిపెండెంట్ వీసాలతో వచ్చే విద్యార్థులపై ఈ ఆంంలు ఉండే అవకాశముంది. అయితే ఈ ఆంక్షలు ఏంటీ, ప్రాధాన్యం లేని డిగ్రీలు అని వేటిని నిర్ణయిస్తారనే దానిపై ఆ అధికార ప్రతినిధి స్పష్టతనివ్వలేదు. బ్రిటన్‌లో ఇటీవల వలసల సంఖ్య భారీగా పెరిగింది. 2021లో 1.73 లక్షల మంది వలసదారులు ఉండగా, ఈ యేడాదికి ఆ సంఖ్య 5 లక్షలు దాటడం విశేషం. అయితే అంతర్జాతీయ విద్యార్థుల్లో ఎక్కువ మంది భారతీయులే ఉన్నారు. దీంతో సునాక్ ప్రభుత్వం ఆంక్షలు విధిస్తే, భారతీయులపైనే అధిక ప్రభావం ఉండే అవకాశముందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అయితే విదేశీ విద్యార్థుల సంఖ్యను తగ్గించడం



ద్వారా వలసలను నియంత్రించడం అనేది చాలా క్లిష్టమైన ప్రక్రియ అని నిపుణులు చెబుతున్నారు. బ్రిటన్‌లో కొన్ని విశ్వవిద్యాలయాలు పూర్తిగా విదేశీ విద్యార్థులపైనే ఆధారపడి నడుస్తున్నాయి. ఒకవేళ ఆంక్షలు విధిస్తే, ఆ యూనివర్సిటీలు దివాలా తీసే ప్రమాదం ఉంది.

# టిడిపి గెలుపులో మాదిగలు ప్రధాన భూమిక వహించాలి
## పోలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



**మంగళగిరి, నవంబర్ 26, ప్రభాతవార్త :** మాదిగ జాతి అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కృషిచేస్తుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య అన్నారు. శనివారం తాడేపల్లి మండలం వడ్డేశ్వరం నాయుడు తోటలో మంగళగిరి నియోజకవర్గ టిడిపి మాదిగ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సభకు ముఖ్యఅతిధిగా హాజరైన వర్లరామయ్య మాట్లాడుతూ జగన్ సీఎం అయ్యాక మూడున్నరేళ్ళ కాలంలో మందకృష్ణ మాదిగకు జగన్ అపాయింట్‌మెంట్ కూడా దొరకని పరిస్థితి నెలకొందన్నారు. మాదిగలను ఇష్టపడని వ్యక్తి సీఎం జగన్ అన్నారు. మాదిగలు వెనుకబాటు తనం నుండి బయట పడాలంటే యువత చదువుపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. మాదిగలకు ఒక రాజకీయ పార్టీ అవసరం అన్నారు. దానికి తెలుగుదేశం పార్టీయే వేదిక అన్నారు. ఓ పోలీసు ఉన్నతాధికారి తనతో మాట్లాడుతూ రాష్ట్రంలో 82శాతం దళితులపై కేసులు నమోదు అయితే దానిలో 73శాతం మాదిగలన్నారు. ఇప్పటికైనా మాదిగలు విద్య, ఉద్యోగ, ఉపాధి రాజకీయంగా ముందడుగు వేయాలన్నారు. మాదిగల సీట్ల పెంపుకై టిడిపి అధిష్టానంతో పోరే : న్యాయవాది చందోలు శోభారాణి.. టిడిపికి అండగా ఉన్న మాదిగల సీట్ల పెంపుకై అధిష్టానంతో పోరాడి సీట్లు సాదించుకుతిరుతామని హైకోర్టు న్యాయవాది చందోలు శోభారాణి అన్నారు. మాదిగలకు న్యాయం చేయాల్సిన బాధ్యత టిడిపి అధిష్టానంపై ఉందన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మంగళగిరి ఎమ్మెల్యే గా మంగళగిరి నియోజకవర్గంలోని మాదిగలు గెలిపించుకోవాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు అన్నారు. కార్యక్రమంలో అమరావతి దళిత జేఏసి నాయకులు గడ్డం మార్టిన్, నల్లకట్ల సుధారాణి, కంభంపాటి శిరిషా, కోడూరి అనిల్ తదితరులు ప్రసంగించారు. కార్య క్రమంలో కుక్కమళ్ళ సాంబశివరావు, ఈపూరి కోటయ్య, మల్లవరపు వెంకట్రావు, కట్టెపోగు వెంకయ్య, కొదమల సైమన్, చొప్పర బుల్లిబాబు, మోరంపూడి నాగేశ్వరరావు, మోరంపూడి ప్రభాకర్, ఈపూరి పెద్దబ్బాయి, కుక్కమళ్ళ దానియేలు, యర్రగుంట్ల భాగ్యరావు తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్‌లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** కొంగరకలాన్‌లోని నారాయణ సీఓ ఒలింపియాడ్ బాలికల హాస్టల్ వేదికగా మోడల్ యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. గురువారం జరిగిన గ్రాండ్ ఫినాలే కార్యక్రమం ఆసక్తిని రేకెత్తించింది. ఫైనల్‌కి చేరిన 55 మంది విద్యార్థులు గెలిగేట్స్‌గా వ్యవహరించి తమ ప్రతిభను కనబరిచారు. ప్రపంచంలో శాంతిస్థాపన, ఉన్నతవిద్య, మెరుగైన ఆరోగ్యం, మరియు ఆర్థిక సమస్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు, సూచనలు పంచుకున్నారు. విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని రేకెత్తించి ప్రపంచ దేశాల పట్ల పరిజ్ఞానాన్ని పెంపొందించటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని నారాయణ గ్రూప్ స్కూల్స్ డీజీఎం గోపాల్‌రెడ్డి తెలిపారు.

కార్యక్రమం అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏజీఎంలు, ఆర్ అండ్ డి హెడ్స్, హైస్కూల్ కో ఆర్డినేటర్స్, ప్రిన్సిపాల్స్, సాఫ్ట్‌స్కిల్స్ డిపార్ట్‌మెంట్ హెడ్స్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయాలి

**- విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి**

**- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఎఐఎస్‌ఎఫ్ నాయకుల ధర్నా**



**అనంతపురం, నవంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటించాలని, విభజన హామీలు వెంటనే అమలు చేయాలని జిల్లాకు చెందిన ఎఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు, కుల్లాయ్ స్వామి, చిరంజీవి నేతృత్వంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శనివారం ఎఐఎస్‌ఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చ లేక పోయాడని దుయ్యబట్టారు. ఏపికి ప్రత్యేక హోదా కల్పిస్తామని నమ్మబలికి ఓట్లు దండుకుని గద్దెనెక్కిన ప్రధాని మోదీ నేడు ఏపిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రంపై ఒత్తిడి పెంచి ప్రత్యేక హోదా విభజన హామీలను సాధించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎఐఎస్‌ఎఫ్ నాయకులు హనుమంతు, రమణయ్య, ఉమామహేష్, వెంకట్‌నాయక్, వినోద్, చంద్ర, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రైలు మార్గానికి సిఆర్ఎస్ గ్రీన్ సిగ్నల్
## అందుబాటులోకి వచ్చిన కొత్త రైలు మార్గం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 26 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో కొత్తగా నిర్మించిన బైపాస్ రైలు మార్గంపై రైళ్ల రాకపోకలను నిర్వహించేందుకై, రైల్వే భద్రత కమిషనర్ అభయ్‌కుమార్ రాయ్ పచ్చ జెండా ఊపారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రేణిగుంట-ధర్మవరం రైల్వే స్టేషన్లను కలుపుతూ గుత్తి సమీపంలో రైల్వే శాఖ 3.172 కిలోమీటర్లతో జక్కల చెరువు-తురకపల్లిల మధ్య నిర్మించిన నూతన రైలుమార్గం పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేశారు. దీంతో ఈ మార్గంలో రైళ్లను నిర్వహించేందుకై, కేంద్ర పౌర విమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రత కమిషనర్ అభయ్‌కుమార్ రాయ్ బృందం శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించింది. ప్రారంభంలో 40 కిలోమీటర్లతోను, క్రమేనా 50కిలోమీటర్లతోరైళ్లను నడిపేందుకు అనుమతులు మంజూరు చేసింది. ఈ తనిఖీల్లో గుంతకల్లు డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి, జోనల్ ఉన్నతాధికారులు అమిత్‌గోయెల్, రవీంద్రనాథ్‌రెడ్డి, మల్లికార్జునరావు, సిహెచ్ఎస్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఎంకె గుప్తా, నిరజ్ అగర్వాల్, లక్ష్మణ్, వరుణ్‌బాబు, ఆర్.మల్లికార్జున, సుదర్శనరెడ్డి, గంగరాజు, సాయిప్రసాద్, మురళీదర్, ఇంజినీరింగ్, విద్యుత్, సిగ్నల్, టెలికాం, ఆపరేటింగ్ ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినేటర్లు రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.



గుత్తిలో నూతనంగా నిర్మించిన రైల్వే బైపాస్ లైన్ మార్గాన్ని తనిఖీలు నిర్వహిస్తున్న రైల్వే భద్రత కమిషనర్ అభయ్ కుమార్ రాయ్ బృందం

# రూ.34వేల కోట్ల బిసి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారు: అచ్చెన్నాయుడు

**మంగళగిరి, నవంబర్ 26, ప్రభాతవార్త :** టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన వంద సంక్షేమపథకాలను రద్దుచేసి, రూ. 34వేల కోట్ల బిసి నిధులను దారిమళ్ళించిన జగన్‌రెడ్డి బిసి ద్రోహి అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు మండి పడ్డారు. బీసీలను మరోసారి మోసం చేసేందుకు జగన్‌రెడ్డి శనివారం వైసీపి బిసి మంత్రులు, నేతల సమావేశం జరిపి వారితో అబద్దపు ప్రకటనలు చేయించారని అచె ్చన్నాయుడు మండిపడ్డారు. మూడున్నరేళ్లలో రూ. 34వేల కోట్లు బిసి సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్ళించి బిసి సాధికారితను మంటగలిపారు. స్థానిక సంస ్థల్లో 10శాతం రిజర్వేషన్లు కోతకోసి సుమారు 16,800రాజ్యాంగ బద్ధ పదవులను బీసీలకు దూరం చేశారు. 26మంది బీసి నేతల్ని హత్యచేశారు. 650మంది బీసీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారు. బిసి శవాలపైనే జగన్‌రెడ్డి కుటుంబ వైభవం ప్రారంభమైంది. జీవో నెంబర్ 217తో మత ్స్యకారుల వృత్తికి ఉరితాడు బిగించారు. ఎన్‌హెచ్‌డిపి పథకాలను రద్దుచేసి చేనేత వర్గాల వారికి కేంద్ర సబ్సిడీలు దూరం చేశారు. వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్లుగా ఇద్దరు బీసీలను పెట్టివారిని సెట్ చేయడానికి రిమోట్ కంట్రోల్‌గా తన సొంతవర్గం నేతలను నియమించారు. 56కార్పొరేషన్లు పెట్టి వాటికి నిధులు ఇవ్వలేదు,. బిసి మంత్రులను డమ్మీలను చేసి మొత్తం జగన్‌రెడ్డి అధికారం చెలాయిస్తున్నారు. సామాజిక న్యాయాన్ని ఇలా గొంతుకోసు ్తంటే బీసీ మంత్రులు నిలదీయలేని దుస్థితిలో ఉన్నారు. దారి మళ్ళించిన రూ. 34వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి రద్దుచేసిన బీసీ రిజర్వేషన్లు, ఆధరణ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని తెలుగుదేశం డిమాండ్ చేస్తుంది.

# కోనసీమ జిల్లా అంబేడ్కర్ పుట్టినిల్లు!
## అంబేడ్కర్ మునువడు రాజారత్నం ప్రకాష్ అంబేడ్కర్

**అమలాపురం, నవంబర్ 26 (ప్రభాతవార్త):** కోనసీమ జిల్లా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పుట్టినిల్లని అంబేడ్కర్ మనువడు రాజారత్న ప్రకాష్ అంబేడ్కర్ అన్నారు. దేశంలో అంబేడ్కర్‌ను అభిమానించే అత్యధిక జనాభా కోనసీమలో ఉన్నారని ప్రాణం కన్నా మిన్నగా అంబేడ్కర్‌ను అభిమానించే గొప్ప మనసు కోనసీమ ప్రజలకు ఉందని రాజారాత్న అంబేడ్కర్ కొనియాడారు. 73వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శనివారం జరిగిన భారత్న రాజ్యంగ దినోత్సవం మాలల సమైఖ్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దినోత్సవాన్ని లక్షలకు పైగా మాలలు హాజరై ఘనంగా నిర్వహించుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. భారత దేశానికి దిక్సూచి రాజ్యాంగం అన్నారు. ఈ ఆత్మీయ కలయిక ద్వారా సత్తా చాటారని మంత్రి కొనియాడారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా చేసిన సీఎం జగన్‌కు మంత్రి కృతజ్ఞతలు అని, ఇది అందరి స్వప్నాన్ని నిజం చేశారన్నారు. ఈ సభ ఎవ్వరికీ వ్యతిరేకంగా పెట్టింది కాదని, ప్రతీ ఏటా ఇలా జరుపుకోవాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ మాలలంతా సమైఖ్యంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం లక్షలాదిగా తరలివచ్చి సమైఖ్యతను చాటారన్నారు. ఇది ఎంతో అరుదైనదని.. ప్రతీ ఏటా ఇలా జరుపుకోవాలన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఇది మాలల ఐక్యతకు నిదర్శనమని, ఇదే స్ఫూర్తితో ఉండాలని, ఇది ఎవ్వరికీ వ్యతిరేకంగా ఏర్పాటు చేసినది కాదని అన్నారు. విర్రవీగిన వారికి ఇదో హెచ్చరికని, అందరితో కలసి పార్టీలకతీతంగా అందరూ కలవడం ఇది మొదటిసారన్నారు. జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన జనంతో అ ప్రాంతం అంతా కిక్కిరిసిపోయింది. ఇందులో మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్, ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు, ఎమ్మెల్యేలు కొండేటి చిట్టిబాబు, రాపాక వరప్రసాద్, పొన్నాడ సతీష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గొల్లపల్లి సూర్యారావు, చిల్లా జగదీశ్వరి, అయితాబత్తుల అనందరావు, పాముల రాజేశ్వరిదేవి, చెల్లి వివేకానంద, పీవీ రాఘవులు, అయితాబత్తుల బుచ్చిమహేశ్వరరావు, హితకారిణీ ట్రస్టు ఛైర్మన్ కాశీ బాలమునికుమారి తదితరులు పాల్గొన్నారు. కాపు ఉద్యమ నాయకుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణుమూర్తి, టీడీపీ నాయకుడు మెట్ల రమణబాబులను సన్మానించారు. నాయకులు డీబీ లోక్, జంగా బాబూరావు, గెడ్డం సురేష్‌బాబు, నక్కా చంద్రశేఖర్, ఇసుకపట్ల రఘుబాబు, డీఎమ్మార్ శేఖర్, గంటి హరీష్‌మాధుర్ బాలయోగి, ఎంఏకే భీమారావు, పోతుల సుభాష్ చంద్రబోస్, చెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఎపి ఎన్‌జిఓస్ జగ్గయ్యపేట నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సంఘ నాయకులు.

# రాష్ట్ర ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి: ఎన్‌జిఓ నేత విద్యాసాగర్

**జగ్గయ్యపేట, నవంబర్ 26, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఉదో ్యగులకు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబం ధించిన సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని, పెండింగ్‌లోని ఫైళ్ళను తక్షణమే పరిష్కరించాలని ఏపి ఎన్‌జిఓస్ పశ్చిమకృష్ణ అధ్యక్షులు ఏ విద్యాసాగర్ కోరారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్‌జిఓల కార్యాలయంలో శనివారం నిర్వహించిన జగ్గయ్యపేట మండల నూతన కార్యవర్గం ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం నాయకత్వంపై గురుతర బాధ్యత ఉన్నదని, నూతనంగా ఎన్నికైన నాయకత్వం స్ఫూర్తిదాయక సేవలు అందించాలని ఆకాంక్షించారు. జగ్గయ్యపేట ఏపి ఎన్‌జిఓస్ నూతన కార్యవర్గ అధ్యక్షునిగా బి వెంకట్రావు, కార్యదర్శిగా టి బాబూరావు, కోశాధికారిగా కె సంక్రాంతి, సహాధ్యక్షునిగా ఎం విజయ వర్ధన్, ఉపాధ్యక్షులుగా వి శివ కోటేశ్వర రావు, ఏ కుమార్, వై వ్యవహరించారు.



జగ్గయ్యపేట పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ యువనేత, కౌన్సిలర్ వెంకటకృష్ణప్రసాదు, ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్ కాశీ అనురాధ తదితర పార్టీ నాయకులు.

# రాష్ట్రంలో సచివాలయ వలంటీర్ వ్యవస్థ విజయవంతం

**జగ్గయ్యపేట, నవంబర్ 26, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని, ఎలాంటి విషమ పరిస్థితులు ఉన్నా సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని, సచివాలయ వాలంటీర్ వ్యవస్థ విజయవంతంగా కొనసాగుతుందని వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ యువనేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాదు, ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. శనివారం పట్టణంలోని మూడవ వార్డులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు వార్డు కౌన్సిలర్ కాశీ అనురాధ కిషోర్ తదితర పార్టీ నాయకులతో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ ఫలాల వివరాలు వెల్లడిస్తూ కరపత్రాలు పంపిణీచేశారు. గడచిన మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నందునే ప్రజలు అడుగడుగునా ఘనంగా స్వాగతం పలుకుతున్నారన్నారు.

# వైభవంగా ఆంజనేయస్వామి రథోత్సవం..
## అలరించిన నందికోల సేవ

**పెద్దభూంపల్లి(కోసిగి), నవంబరు 26, ప్రభాతవార్త** కార్తీక పూజల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో శనివారం సాయంత్రం కర్నూలు జిల్లా పెద్ద భూంపల్లి గ్రామంలో జరిగిన రథోత్సవంలో అంజినేయ స్వామి నామ స్మరణ మారు మ్రోగింది. గ్రామంలోని అంజినేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. అంజనీ పుత్ర నమోనం: అంటూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.. ఈ రథోత్సవ కార్యక్రమానికి మండల ఇంచార్జి మురళీమోహన్‌రెడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్నలు ముఖ్య అతిధులుగా హాజర య్యారు.. ప్రతి సంవత్సరం మార్గ శిర పాద్యమి రోజు నిర్వహిస్తున్న ఈ రథోత్స వంకు కోసిగి మండల ప్రజలే కాక మంత్రాలయం, ఎమ్మిగ నూరు, ఆదోని ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముఖ్యంగా దేవాలయం నుండి బయలుదేరిన రథోత్సవం గ్రామవీధుల గుండా వెళ్లింది. ఈ రథోత్సవంకు ముందుగా భక్తులు చేసిన జయజయ ధ్వనులు పలువురిని అలరించింది.

# రేపటి నుండి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

**- ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ప్రతినిధుల వెల్లడి**



సమావేశంలో గోల్డెన్ జూబ్లీ పత్రికను చూపుతున్నే ఎఐఎల్ఆర్ఎస్ఎ' ప్రతినిధులు

**విజయవాడ, నవంబరు 26, ప్రభాతవార్త :** ఈ నెల 28 నుండి 1970లో స్థాపించబడిన ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ సెక్రటరీ ఎస్.గురుమూర్తి, కన్వీనర్ టి.హనుమయ్య, ట్రెజరర్ కె.రామకృష్ణ శనివారం వెల్లడించారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలను పెద్ద ఎత్తున్న నిర్వహిస్తామన్నారు. 3రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను 28న విజయవాడ ఎంబివికె భవన్‌లో మాజీ ఎంపి, సిఐటియు జనరల్ సెక్రటరీ తపన్‌సేన్ ప్రారంభిస్తారన్నారు. ముఖ్య అతిధిగా మాజీ ఎంపి బసుదేబ్ ఆచార్య, ముఖ్య ఉపన్యాసకులుగా ‘ ఎఐఎల్ఆర్ఎస్ఎ' సెక్రటరీ జనరల్ ఎం.ఎన్ ప్రసాద్, ప్రారంభ ఉపాన్యాసకులుగా ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఎంబివికె భవన్ నుండి భారీ ఎత్తున ర్యాలీ ప్రారంభమై జింఖానా గ్రౌండ్స్‌కు చేరుకొని పబ్లిక్ మీటింగ్ జరుగుతుందన్నారు. ప్రభుత్వ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా రైల్వే ప్రయివేటైజేషన్‌కు వ్యతిరేకంగా, రైల్వే ఆస్తులను ప్రయివేటు యాజమాన్యాలకు కట్టబెట్టడం వంటి విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలియచేస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా రైల్వే ఉద్యోగస్తులకు సంబంధించిన పలు డిమాండ్లను వారు వెల్లడిస్తారన్నారు.

# కనుమరుగు కానున్న గొర్రెల పెంపక క్షేత్రం

**మెడికల్ కళాశాలకు 49 ఎకరాలు, జగనన్న టౌన్‌షిప్‌కు మరో 51 ఎకరాల కేటాయింపు**

**- లక్ష్యం నిర్వీర్యం చేస్తున్న సర్కారు - వేసవిలో గొర్రెలకు గడ్డి కొరత**

**పెనుకొండ, నవంబర్ 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైశాల్యం పరంగా అతి పెద్ద జిల్లా ఉమ్మడి అనంతపురం కరువుకు కూడా జిల్లా పెట్టింది పేరు. వ్యవసాయం ఇక్కడ అంత లాభసాటిగా ఉండదు. ఈ ఉద్దేశ్యంతో వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మేలు జాతి గొర్రెలను ఉత్పత్తి చేసి వాటిని రైతులకు అమ్మి వాటి పోషణతో రైతులు అభివృద్ధి చెందేందుకు 1959లో అనంతపురంజిల్లా పెనుకొండకు 3కి.మీ సమీపంలో గొర్రెల పెంపకం క్షేత్రం ప్రారంభించారు. గొర్రెల పెంపకానికి ఆస్ట్రేలియా తరహాలో ఇక్కడ వాతావరణం అనువుగా ఉండడంతో 578 ఎకరాల విస్తీర్ణంలో గొర్రెల పెంపక క్షేత్రం ఏర్పాటు చేశారు. ఈ క్షేత్రంలో ఫ్రెంచ్, మెరినో, కరిడేల్, బళ్లారి (డక్కన్ ) జాతికి చెందిన గొర్రెలను పెంచాలని సంకల్పించారు. వీటితో సంతానోత్పత్తి జరిపి ఆ పిల్లలను రైతులకు అమ్మడానికి ఈ క్షేత్రం ఏర్పాటు చేశారు. ఈ గొర్రెల ద్వారా లభించే ఉన్నితో నాణ్యమైన ఉన్ని వస్త్రాలు తయారు చేయాలని కూడా భావించారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది కోసం నివాస గృహాలు, గొర్రెల కోసం షెడ్లను నిర్మించారు. ఈ నేపథ్యంలో వాతావరణంలో అనూహ్య మార్పులు రావడంతో ఉష్ణోగ్రతలు భాగా పెరిగాయి. దీనికి తోడు కాలుష్యం తోడవడంతో ఈ జాతి గొర్రెలు అభివృద్ధి చెందలేదు. దీంతో నెల్లూరుకు చెందిన ఎర్రబల్లి జాతి (బ్రౌన్) గొర్రెల పెంపకం చేపట్టారు. ఈ గొర్రెల పెంపకం ద్వారా ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయం లభజంచేది. ఒక్కడు ఈ క్షేత్రం గొర్రెలు, సిబ్బందితో కళకళలాడింది. కాలక్రమంగా ఈ గొర్రెల పెంపక క్షేత్ర ఆదరణ కొరవడటంతో నేడు శిథిలావస్తకు చేరుకుంది. 758 మేలు జాతి గొర్రెలు.. ప్రస్తుతం ఈ గొర్రెల పెంపక చిత్రంలో 758 మేలు జాతి గొర్రెలు ఉన్నాయి. ప్రతి ఏడాది ఈ గొర్రెల ద్వారా 150 గొర్రెలను ఉత్పత్తి కోసం పెంపక దారులకు ఈ క్షేత్రం నుంచి అందిస్తారు. ఈ క్షేత్రంలో గొర్రెల పెంపకంపై ప్రతి ఏడాది 200 మందికి శిక్షణను కూడా ఇస్తున్నారు. ఈ గొర్రెల పెంపకం క్షేత్రంకు సంబంధించి భూముల్లో గొర్రెలకు గడ్డిని పెంచి వాటి పోషణకు ఉపయోగిస్తున్నారు. వేసవి కాలంలో తీవ్ర గడ్డి కొంత ఏర్పడే నేపథ్యంలో ఈ క్షేత్రం భూముల్లో విరివిగా గడ్డి పెంపకాన్ని చేపట్టి గొర్రెలను పోషిస్తున్నారు. ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకుంటే గొర్రెల పోషణ భారం అవుతుందని తీవ్ర గడ్డి కొంత ఏర్పడుతుందని ఆ శాఖకు సంబంధించిన అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంకు గొర్రెల పెంపక క్షేత్రం.. గొర్రెల పెంపక క్షేత్రం భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు జగన్ ప్రభుత్వం పూనుకుంది. ప్రస్తుతం ఆ భూములపై ప్రభుత్వ కన్ను పడింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం లాగా జగనన్న టౌన్‌షిప్ కోసం 51.2 ఎకరాలను అహుడా భూమిని స్వాధీనం చేసుకుంది. ఇప్పటికే మెడికల్ కళాశాల కోసం 60 ఎకరాల భూమిని ప్రభుత్వ స్వాధీనంచేసుకుంది. ప్రభుత్వ అవసరాల కోసం గొర్రెల పెంపక క్షేత్రం భూములను స్వాధీనం చేసుకుంటూ పోటే ఈ గొర్రెల పెంపక క్షేత్రంకు ఉన్న 578 ఎకరాల్లో వాణిజ్య అవసరాల కోసం ప్రభుత్వం కొంత భూమిని సేకరించి మొదలు పెట్టింది. మెడికల్ కాలేజ్ నిర్మాణం కోసం అప్పట్లో 60 ఎకరాలను కేటాయించింది. ఇప్పుడు ప్రభుత్వం మరో 50 ఎకరాలను అహుడా ప్లాట్లు వేసి అమ్మకం కోసం సిద్ధమవుతోంది. పశు సంవర్ధక శాఖ భూమి ఇవ్వడానికి మొదట్లో వీలు పడదని చెప్పిన పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ జిల్లా కలెక్టర్లకు భూమిని అహుడా ప్లాట్లకు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదని పేర్కొనడం విడ్డూరంగా ఉంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అత్యధిక పశు సంపద కలిగి ఉంది. అనంతపురం, సత్యసాయి జిల్లాలో దాదాపు 48 లక్షల గొర్రెలె, 9 లక్షల వరకు మేకలను పెంచుతూ రైతులు ఉపాధి పొందుతున్నారని లెక్కలు చెబుతున్నాయి. ఇంత భారీగా పశు సంపదను కలిగి ఉన్న ఈ జిల్లాలో వాటి పెంపకానికి ఊతం ఇచ్చేలా మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేయవలసిందిపోయి, ప్రభుత్వ లే ఔట్‌ల కోసం ఈ భూమిని కేటాయించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రియల్ ఎస్టేట్‌కు గొర్రెల పెంపక క్షేత్రం భూములు తీసుకోవడం విడ్డూరం : బికె.పార్థసారధి రైతుల అభివృద్ధి కోసం ముందు చూపుతో కేటాయించిన భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం జగన్ ప్రభుత్వానికి తగదని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశ పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి పేర్కొన్నారు. భవిష్యత్ తరాల కోసం ఈ భూములను ఉపయోగించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని రియల్ ఎస్టేట్ వ్యాపారం మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భూ సేకరణ చేసి టౌన్ షిప్ ఏర్పాటు చేయాలి : జిఎం శేఖర్ ప్రైవేట్ భూములను భూ సేకరణ చేసి జగనన్న టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయాలన్నారు.



విజ్ఞానజ్యోతి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, దుగ్గపాటి సురేష్ బాబు

# యువతతోనే దేశభవిత

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), నవంబరు 26 ప్రభాతవార్త:** విజ్ఞానజ్యోతి పబ్లిక్ స్కూల్ 30వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విజ్ఞానజ్యోతి అధ్యక్షులు దుగ్గపాటి సురేష్‌బాబు అధ్యక్షత వహించి ఈ కార్యక్రమానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరవగా, విజ్ఞానజ్యోతి సంస్థ ప్రధాన కార్యదర్శి జె.శేషగిరిరావు, ఉపాధ్యక్షులు కోడె దుర్గాప్రసాద్, వి.రాజశేఖర్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్ జె.అరుణకుమారి విద్యార్థులు, అధ్యాపకులు సాధించిన విజ యాలను వివరిస్తూ పాఠశాల వార్షిక నివేదికను ఆహుతులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా వెం కయ్య నాయుడు బిజెపిఎస్ ఎస్ఎంఎస్ పేటెం స్కూల్ మేనేజిమెంట్ సిస్టమ్ మొబైల్ అప్లికేషన్‌ను ఆవిష్కరించారు. అనంతరం వెంకయ్యనాయుడు మాట్లాడుతూ యువ విద్యార్థుల్లో దేశభవిత ప్రతిబింబిస్తుందని, విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదన్నారు. సంస్కృతి అన్నది జీవన విధానమని, తల్లిదండ్రులను, జన్మభూమిని, మాతృభాషని, గురువు లను ఎప్పటికీ గుర్తించుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఆధునిక విజ్ఞానం సంపాదించటం పట్ల మక్కువతో చదివితే మంచి భవిష్యత్తు వారిదవుతుందని, తల్లిదండ్రులు కూడా ఆ దిశగా తమ పిల్లలని ప్రోత్సహించాలని, కష్టపడి ఇష్టపడితే నష్టపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. విజ్ఞానజ్యోతి లాభాపేక్ష లేకుండా అన్ని స్థాయిల్లోనే కాక వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే విధంగా వృత్తివిద్యా కళాశాలలు కూడా విద్యను అందిస్తోందని యాజమాన్యాన్ని ప్రశంసించారు. విజ్ఞానజ్యోతి అధ్యక్షులు సురేశ్‌బాబు మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలకి విజ్ఞానజ్యోతి ఎప్పుడూ తగిన ప్రోత్సాహాన్నిస్తుందని చెప్పారు. విజ్ఞానజ్యోతి ఉపాధ్యక్షులు కోడె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకయ్యనాయుడిలా నిరాడంబరత, సమయపాలన, మాతృభాష మీద మక్కువ, ఇతర భాషమీద పట్టుసాధించాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన వివిధ పోటీల్లో విజేతలకు అతిథులు పతకాలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు సంగీత నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు.

# 29 నుంచి డీఈఈసెట్ కౌన్సెలింగ్

## డిసెంబర్ 1 నుంచి 4 వరకు వెబ్ ఆప్షన్లు
## డిసెంబర్ 10న సీట్ల కేటాయింపు,15 వరకు కాలేజీల్లో చేరాలి: కన్వీనర్ శ్రీనివాస్ చారి

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ), డిప్లమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ)లో అడ్మిషన్ల కోసం నిర్వహించే డీఈఈసెట్-2022 కౌన్సెలింగ్ 29 నుంచి ప్రారంభం కానుంది. డైట్ సెట్‌లో అర్హత సాధించి ఇప్పటి వరకు సర్టిఫికెట్ వెరిపికేషన్‌కు హాజరుకాని వారు 29న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాల్సి ఉంటుంది. డిసెంబర్ 1 నుంచి 4 వరకు విద్యార్థులు పొందిన ర్యాంకుల ఆధారంగా వెబ్‌ఆప్షన్లను ఇవ్వాల్సి ఉంటుందని డైట్‌సెట్-2022 కన్వీనర్ శ్రీనివాసాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 10న విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన అభ్యర్థులు డిసెంబర్ 11 నుంచి 14 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. సీటు పొందిన విద్యార్థులు డిసెంబర్ 15లోపుగా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. డిసెంబర్ 17 నుంచి క్లాసులు ప్రారంభించనున్నారు.

# ఎనిమిదేండ్ల పాలనలో ప్రజలకు గుండుసున్నా

## తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల



**నల్లబెల్లి, నవంబరు 26, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు ముఖ్యమంత్రి అయిన కేసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వం 8 ఏండ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదని వైఎస్ఆర్ పార్టీ తెలంగాణ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ప్రజా ప్రస్థానం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని బోల్లోనిపల్లికి షర్మిల రాగానే అక్కడి ప్రజలకు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాదయాత్ర ద్వారా రామతీర్థం, శనిగరం గ్రామాల మీదుగా నల్లబెల్లి గ్రామానికి చెందిన షర్మిల బస్టాండు కూడలిలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఆమె శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మహిళలతో, గ్రామస్తులతో పలు సమస్యలపై మాటా మంతి పంచుకున్నారు. అనంతరం సమస్యలను అడిగిన గ్రామస్తులతో ఆమె మాట్లాడుతూ గత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాయని నేడు ఆ పథకాలకు చిరునామా లేకుండా చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని ఆమె పేర్కొన్నారు. పలు సమస్యలను మండల ప్రజలు షర్మిల దృష్టికి తీసుకుపోవడంతో ఈ గ్రామవాసి స్థానిక ఎమ్మెల్యే ఏమ్ చేస్తున్నారని ఆమె సూటి ప్రశ్న వేశారు. మండలంలోని నీటి వసతి, రోడ్ల వసతి లేకపోవడం స్థానిక ఎమ్మెల్యే చేతకాని తనమే అని ఆమె ఎద్దేవా చేశారు. అనంతరం మండల కేంద్రం నుండి కొండాయిల్‌పల్లి గ్రామానికి వెళ్లిన షర్మిల అక్కడనే బస చేశారు. ఆదివారం ఉదయం అక్కడి నుండి నర్సంపేట మండలం రాంనగర్ మీదుగా పాదయాత్ర కొనసాగుతుందని హన్మకొండ, వరంగల్ జిల్లాల పార్టీ ఇన్‌చార్జి నాడెం శాంతికుమార్ పేర్కొన్నారు.

# దళితుల భూముల రక్షణకు ప్రత్యేక భూకమిషన్ ఏర్పాటు చేయాలి

## తెలంగాణ భూపరిరక్షణ సమితి డిమాండ్

**హైదరాబాద్, నవంబర్ 26,ప్రభాతవార్త:** దళితుల భూముల రక్షణకు ప్రత్యేక భూకమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ భూపరిరక్షణ సమితి (టిబిఆర్ఎస్)డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో టిబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు కోదండరెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బిజెపి నేత రవీంద్రనాయక్‌లతోపాటు పలువురు హైకోర్టు అడ్వకేట్లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన భూములపై లబ్దిదారులకు యాజమాన్య హక్కులు కల్పించాలన్నారు. ప్రభుత్వాలు గుంజుకున్న భూమికి బదులుగా సరిసమానమైన అంతే భూమిని వెంటనే ఇవ్వాలన్నారు. అలాగే కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను జీవోలను అమలు చేయాలని ఎస్‌టి, ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు, లవాణి, భూములకు పట్టాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కార్యదర్శి కమ్మెట రామస్వామి, టిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చింత స్వామి, టిబిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి బురికి రాములు, అమృతయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మాతాశిశు సంరక్షణలో విప్లవాత్మక మార్పులు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని మాతాశిశు సంరక్షణ కోసం విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చినట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుట్టబోయే పిల్లల్లో లోపాలను గర్భంలో ఉండగానే గుర్తించడం కోసం టిఫా(టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫీటల్ అనామలీస్ స్కాన్)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 44 ప్రభుత్వ ఆసుపత్రుల్లో వీటిని ప్రారంభించినట్లు తెలిపారు. శనివారం పేట్లబురుజు ప్రభుత్వ ఆసుపత్రిలో టిఫా స్కాన్ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, డీఎంఈ రమేష్‌రెడ్డి, తెలంగాణ వైద్య, విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయన కుమార్ పాల్గొనగా, మంత్రి హరీష్ రావు వర్చువల్‌గా ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ పుట్టబోయే పిల్లల్లో లోపాల్లను గర్భంలో ఉండగానే గుర్తించేందుకు టిఫా దోహం చేస్తుం దని హరీష్ రావు అన్నారు. వైద్య సిబ్బంది కృషితో కేవలం 2 నెలల్లోనే ఆసుపత్రుల్లో వీటిని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. నిత్య పర్యవేక్షణ, గర్భిణిలకు ఉచిత స్కానింగ్ సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేసినట్లు చెప్పారు. ఒకే రోజు ఏకకాలంలో 56 టిఫాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. జూన్ 2, 2017లో సీఎం కేసీఆర్ కేసీఆర్ కిట్స్ పేట్లబురుజు ఆసుపత్రిలో ప్రారంభించగా ఇప్పుడు టిఫా స్కాన్లను ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. ప్రభుత్వ దవఖానాల్లో ఇప్పటికే 155 అల్ట్రాస్కానింగ్ మిషన్లు ఉన్నాయని నెలకు సగటున 11 వేల నుంచి 12 వేల పరీక్షలు జరుగుతున్నాయన్నారు. టిఫా స్కాన్ కోసం రూ. 20 కోట్లను ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులకు శిక్షణ ఇచ్చామన్నారు. ప్రైవేటులో టిఫా స్కానింగ్‌కు రూ. 2 వేల నుంచి రూ. 3 వేల వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి నెలా సగటున 20వేల మంది గర్భిణులు ఈ సేవలను ఉచితంగా ఉపయోగించే అవకాశం ఉందన్నారు. గర్భిణిలకు 18 వారాల నుంచి 22 వారాల మధ్య ఈ స్కాన్ చేయాల్సి ఉంటుందన్నారు. మాతాశిశు సంరక్షణ కోసం ప్రభుత్వం మూడంచల వ్యూహం అమలు చేస్తుందన్నారు. ప్రసవానికి ముందు సేవలు.. ప్రసవ సమయంలో సేవలు ప్రసవానంతరం సేవలు ఇలామూడంచల్లో ప్రభుత్వం మాతాశిశు సంరక్షణా చర్యలు తీసుకుంటుందని మంత్రి హరీష్ రావు తెలిపారు.



పుట్టబోయే పిల్లల్లో లోపాలను గుర్తించేందుకు స్కాన్‌లు ఏర్పాటు
44 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రారంభించాం: మంత్రి హరీష్ రావు

# టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులను నిలిపివేయాలి

## ప్రభుత్వానికి టిపియుఎస్ డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల కోసం ప్రారంభించిన తొలిమెట్టు(ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం పర్యవేక్షణ కోసం జిల్లాస్థాయిలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలంటూ పాఠశాల విద్య డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను నిలుపుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) డిమాండ్ చేసింది. ఎఫ్ఎల్ఎన్ అమలులో రోజు రోజు ఉపాధ్యాయులపై అధికారుల ఒత్తిడి పెరిగిపోవడం వలన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి నవాతు సురేష్ అన్నారు. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో, అలాగే మండల, పాఠశాల సముదాయ స్థాయిలోనూ అధికారులు అందరూ కలిసి ఒక సమూహంగా వెళ్లి ఇప్పటికే విద్యార్థులు, ఉపాధ్యాయుల పనితీరును పరీక్షిస్తున్నారని గుర్తు చేశారు. ఇది చాలదన్నట్టు నేర వ్యవస్థను కట్టుదిట్టం చేయడానికి ఉపయోగించే టాస్క్‌ఫోర్స్ బృందాలను జిల్లాస్థాయిలో ఏర్పాటు చేయడం అంటే అధికారుల ఆలోచనా ధోరణి ఏ విధంగా ఉందో తెలుస్తుందన్నారు. పాఠశాలల్లో కనీస వసతులు లేవని వాటిని పరిష్కరించకుండా పాఠశాలల పర్యవేక్షణ పేరుతో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి విద్యార్థులను, ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. ప్రభుత్వం తక్షణమే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటును రద్దు చేయాలని టీపీయూఎస్ డిమాండ్ చేసింది.

**టాస్క్‌ఫోర్స్ పేరుతో ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేయొద్దు: టీయూటీఎఫ్**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలల్లో కొనసాగుతున్న ఎఫ్ ఎల్ఎన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం కోసం జిల్లా అకడమిక్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీయూటీఎఫ్) డిమాండ్ చేసింది. ఇప్పటికే ఈ కార్యక్రమ పర్యవేక్షణ కోసం కాంప్లెక్స్ హెచ్ఎం నుంచి జిల్లా కలెక్టర్ వరకు అధికారులు ఉన్నారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం, ప్రధాన కార్యదర్శి పి రఘునందన్‌రెడ్డి గుర్తు చేశారు. ఇంత మంది పర్యవేక్షణ కోసం ఉండగా.. ఇప్పుడు కొత్తగా టాస్క్‌ఫోర్స్ ఎందుకని ప్రశ్నించారు. పైగా విద్యాశాఖకు సంబంధం లేని ఎన్‌జీవోలను తీసుకొచ్చి పర్యవేక్షణ చేయించడం అంటే ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమేనని మండిపడ్డారు.

# త్వరలో యాదాద్రిక్షేత్రంలో అఖండ నరహరినామ సంకీర్తన

## తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి



భక్తిభజన బృందంతో డా. కె.వి.రమణాచారి, కేశవులు, వెంకటేశ్వర్లు, పురుషోత్తమ్‌రావు తదితర అతిథులు


**హైదరాబాద్ (రవీంద్రభారతి), నవంబరు 26 ప్రభాతవార్త :** సమాజంలో ఆధ్యాత్మిక చింతన, దైవభజన ఎంతో అవసరమని, నిరంతరం భక్తిభజన బృందాలు తప్పకుండా చేస్తూ ఉండాలన్న సంకల్పంతో తాను టిటిడి ఈఓగా 2007వ సంవత్సరం, 7వ నెల, 7వ తేదీ, 7గంటల 7నిముషాలకి తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనా మందిరాన్నిపెట్టగా నాటినుండి నేటికీ నిర్విరామంగా భక్తిభజన బృందాల ద్వారా నిర్వహింపబడుతున్నాయని, త్వరలో అన్నిహంగులతో అభివృద్ధి చేయబడ్డ తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రిక్షేత్రంలో కూడా అఖండ నరహరినామ సంకీర్తనా మందిరాన్ని ఏర్పాటుచేసి ఇక్కడి భజన బృందాలకు భక్తిభజనలు చేసే సదవకాశం కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి. రమణాచారి తెలిపారు. నేడు రాజకీయ భజనలెక్కువైన తర్వాత దైవభజనలు తక్కువయ్యాయని, సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి స్థాయివరకు రాజకీయ నాయకులను కలవడానికి, తిరగడానికి, సమావేశాల్లో పాల్గొనడం కోసమో జనం వారి భజనతో బిజీ అయిపోయి దైవభజన తక్కువైందని, కానీ దైవభక్తి ఎంతో అవసరమని, రాజకీయాల్లోకి వచ్చినా వ్యక్తిత్వాన్ని నిలుపుకొంటే లభించే గౌరవం, ప్రతిభలే వేరని 1972లో ఐఎఎస్‌గా ప్రభుత్వ సర్వీసులోకి వచ్చి 2022లో ఏడుదశకాలు నిండినా ప్రభుత్వంలో భాగస్వామినై ఆచరణాత్మకంగా తాను తెలుసుకొన్న పరమసత్యమని, ఎంతోమంది ప్రలోభ, మొహమాటం, చాడీలు చెప్పేవారున్నా మనమేమిటో తప్పకుండా సమాజానికి తెలపాలని, ఆ విశ్వాసమే నా ఎదుగుదలకు కారణమని రమణాచారి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో భక్తిభజన మండలి హయత్‌నగర్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జానపదరత్న సూదం కేశవులు భక్తిబృంద భక్తిగీతాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు ఆచార్య బిట్టు వెంకటేశ్వర్లు, పి.పురుషోత్తమ్‌రావు, సూదం కేశవులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ప్రారంభించగా సూదం కేశవులు, జి.సంగమేశ్వర్, అంజన, బి.వెంకటేశంగౌడ్, వి.కిషన్‌రావు, టి.విష్ణుమూర్తి, జి.వెంకటేష్ యాదవ్ బృందం భక్తిగీతాలాపన ఆహుతులను భక్తిమార్గంలో పయనింపజేసి ఆధ్యాత్మికలోకంలో విహరింపజేసింది. ముందుగా సభకు సూదం కేశవులు స్వాగతం పలుకగా అనంతరం బి.వెంకటేశ్వర్లు, పురుషోత్తమ్‌రావులు ప్రసంగించారు. చివరిగా డా. కె.వి.రమణాచారి తదితర అతిథుల చేతులమీదుగా భక్తిభజన కళాకారులను ఘనంగా సత్కరించారు.

# పాఠశాల భద్రతను విస్తృత కోణంలో చూడాలి

## విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** పాఠశాల భద్రత అంటే కేవలం సదుపాయాలు మరియు భౌతిక భద్రతకు మాత్రమే పరిమితమై చూడకుండా విస్తృతకోణం నుంచి చూడాల్సిన అవసరం ఉందని విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పిల్లలు గౌరవంగా జీవించే మరియు సురక్షితమైన వాతావరణంలో విద్యను పొందే అవకాశాలను కల్పించాల్సి అవసరం ఉందన్నారు. విద్యార్థుల రక్షణ, భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం శనివారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగింది. సమావేశంలో డీజీపీ మహేందర్‌రెడ్డి, అదనపు డీజీపీ స్వాతిలక్రా, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన, స్త్రీశిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివ్య, డీఐజీ సుమతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబిత మాట్లాడుతూ పిల్లలు ఎక్కువ సమయాన్ని పాఠశా లల్లోనే గడుపుతున్నందున పరిసరాలతో సహా పాఠశాల వాతావరణాన్ని సౌకర్యవంతమైన వాతావరణంతోపాటు సురక్షితమైనదిగా, రక్షణాత్మకమైనదిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలను సురక్షితంగా ఉంచడం వలన పిల్లల సామాజిక మరియు సృజనాత్మకమైన అభ్యాసాన్ని పెంపొందించే వీలు కలుగుతుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల్లో అభద్రతాభావం నెలకొంటే విద్యపై సరైన దృష్టి సారించలేకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. విద్యార్థుల భవిష్యత్ విషయంలోనూ మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను స్వేచ్ఛగా పాఠశాలలకు పంపించే వాతావరణం కల్పించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని మార్గదర్శకాలను సూచించిందన్నారు. వాటిని తప్పకుండా పాటించేలా చూడటం తోపాటు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఎలాంటి చర్యలు చేపడితే బాగుంటుందో ప్రభుత్వానికి సూచనలు, సలహాలు అందజేయాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు.

# విత్తన సమస్యలపై కేంద్రంపై వత్తిడి: వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



శనివారం విత్తన సదస్సు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** విత్తన పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కేంద్రంపై వత్తిడి తెస్తామని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. నాణ్యమైన విత్తన ఉత్పత్తిదారుల్లో తెలంగాణ ముందుందని చెప్పారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన విత్తన సదస్సులో మాట్లాడుతూ వ్యవసాయం సుస్థిరం, సమర్థవంతం కావాలంటే నాణ్యమైన విత్తనమే ప్రధానమన్నారు. కరోనా విపత్తులో విత్తన ఉత్పత్తి, దీనికి సంబంధించిన పరిశ్రమ రంగం ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను దేశమంతటా అనుసరించడం గర్వకారణమని చెప్పారు. విత్తన రంగం పటిష్టానికి తాము పలు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. విత్తన రంగానికి ప్రోత్సాహమిచ్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడే నాటికి నకిలీ విత్తనాలు పెద్ద సమస్య అని, వాటిని అరికట్టేందుకు దేశంలోనే తెలంగాణలో తొలిసారి పిడీ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. విత్తన సదస్సులో విక్రేతలు, పరిశోధకులు, ఉత్పత్తిదారులు, పరిశ్రమ వర్గాలు లేవనెత్తిన అంశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే తరాలకు విత్తన పరిశ్రమ ఉత్తమ ఫలితాలను అందించాల్సిన ఆవశ్యకత ఉందని వెల్లడించారు. ఈ సదస్సులో కేంద్ర క్వాలిటీ కంట్రోల్ డిప్యూటీ కమిషనర్ దిలీప్‌కుమార్ శ్రీవాస్తవ, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, తెలంగాణ సీడ్స్ ఎండి కేశవులు, ఇష్టా వైస్ ప్రెసిడెంట్ ఎర్నెస్ట్ అల్లెన్ తదితరులు పాల్గొన్నారు.

# సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రాజుపై వేటు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** శివార్లలోని వనస్థలిపురంలో ఓ మహిళతో అభ్యంతరకరంగా కారులో వుండగా భార్య చేతిలో చిక్కిన సిటీ పోలీసు విభాగం లోని సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజు తదనంతరం జరిగిన పరిణామాల కారణంగా సస్పెండ్ అయ్యారు. నవంబర్ నాలుగవ తేదీన రాజు బంధారాన్ని ఆయన సతీమణి రట్టు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా రోడ్డుపై రాజుతో ఆయన భార్యగొడవ పడుతుండగా అదే సమయంలో అక్కడ విధులు నిర్వహించేందుకు వచ్చిన వనస్థలిపురం గస్తీ పోలీసులు రగడను సద్దుమణిగేలా చూశారు. అయితే ఇన్‌స్పెక్టర్ రాజు తాను సిసిఎస్ ఇన్‌స్పెక్టర్‌ని, తనకే ఎదురు చెబుతావా? అంటూ గస్తీ బృందంలోని కానిస్టేబుల్‌పై దాడి చేశారు. దీనిపై కానిస్టేబుల్ వనస్థలిపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇన్‌స్పెక్టర్ రాజుపై కేసు నమోదు చేశారు. అనంతరం ఆయన్ను అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ ఘటనపై సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ నుంచి నివేదిక తెప్పించుకున్న కొత్వాల్ ఆనంద్ ఇన్‌స్పెక్టర్ రాజును సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. 2002 బ్యాచ్‌కు చెందిన రాజుపై గతంలోనూ అనేక ఫిర్యాదులు వున్నాయి.

# భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా మహోన్నతమైంది

## రాజ్యాంగ దినోత్సవంలో రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా మహోన్నతమైందని తెలంగాణరాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో విశిష్టమైనదని తెలిపారు. భావస్వేచ్ఛ ప్రకటన, లౌకికవాదం, అందరికీ సమాన హక్కులు, వివక్ష రహిత నవసమాజ నిర్మాణాన్ని రాజ్యాంగం కాంక్షించిందని పేర్కొన్నారు. ఖైరతాబాద్‌లోని రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో శనివారం(నవంబర్ 26) భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు కిషోర్ గౌడ్, సీహెచ్ ఉపేంద్ర, శుభప్రదపటేల్ పాల్గొన్నారు. రాజ్యాంగ రచనలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషి అమూల్యమైందని వకుళాభరణం పేర్కొన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల సమున్నతికి హక్కులు, ప్రయోజనాల విషయంలో రాజ్యాంగం భరోసా కల్పిస్తుందన్నారు. ఉపేంద్ర మాట్లాడుతూ రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు ప్రభుత్వానికి దిక్సూచి వంటిందన్నారు. శుభప్రద పటేల్ మాట్లాడుతూ రాజ్యాంగం దేశ ప్రజలకు వరంలాంటిందన్నారు. కిషోర్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశం సర్వసత్తాక ఘణతంత్ర దేశంగా వర్ధిల్లడానికి రాజ్యాంగమే ప్రధాన భూమిక అన్నారు. ఏ దేశంలో లేని అనేక ప్రయోజనాలు, హక్కులు మన రాజ్యాంగం ప్రజలకు కల్పిస్తుందన్నారు.

# రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

## రాజ్యాంగ దినోత్సవ సదస్సులో ప్రొఫెసర్ లక్ష్మీనాథ్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ డాక్టర్ ఏ లక్ష్మీనాథ్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం అంటూ ఏదో ఒక రోజు రాజ్యాంగం గురించి మాట్లాడుకోవడం కాకుండా ప్రతి రోజూ రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలన్నారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బాగ్‌లింగంపల్లిలోని బీఆర్ అంబేద్కర్ లా కాలేజీలో నిర్వహించిన లా డే కార్యక్రమంలో ప్రొఫెసర్ లక్ష్మీనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సృజనతోపాటు కాలేజీ అధ్యాపకులు, లా విద్యార్థులు పాల్గొన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించినప్పుడే దాని విలువ పెరుగుతుందని లక్ష్మీనాథ్ అన్నారు. మనిషి మనిషిగా గౌరవించలేని జాతి మనలేదన్నారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా మనిషి ప్రవర్తిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం పట్ల మనిషి భస్మాసురుడిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజలే రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు. అందుకోసం సామాజిక విప్లవం రావాల్సిన అవసరం ఉందన్నారు. మనిషి తన పరిధిలో తాను ఉంటూ.. రాజ్యాంగానికి లోబడి వ్యవహరించాలన్నారు. కొందరు రాజ్యాంగం పట్ల బాధ్యతలేని తనంతో వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి నిలువుటద్దం సింగరేణి: జీఎం సురేష్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాజ్యాంగ స్ఫూర్తికి నిలువుటద్దంగా సింగరేణి కాలరీస్ నిలుస్తోందని సంస్థ జీఎం సురేష్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ సింగరేణి భవన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ రాజ్యాంగంలో పేర్కొన్న స్వేచ్ఛ, సమానత్వం, సమ న్యాయం, సౌభ్రాతృత్వం వంటి ఉన్నత ఆశయాలను సింగరేణి పునికిపుచ్చుకుందన్నారు. సుదీర్ఘ చర్రిత కలిగిన సింగరేణి సంస్థలో భిన్న రాష్ట్రాలు, సంస్కృతులకు చెందిన ఉద్యోగులంతా కలసిమెలసి పనిచేస్తున్నారని చెప్పారు. రాజ్యాంగంలో పేర్కొన్న చట్ట బద్ధ హక్కులను ఉద్యోగులకు కల్పించడంతో ప్రభుత్వ సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

# ఆర్టీసీలో ఎంల పదోన్నతులకై 29 న ఇంటర్వ్యూలు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ)లో అసిస్టెంట్ మేనేజర్ల (ఎఎం) పదోన్నతలకు సంబంధించి ఈ నెల 29వ తేదీన ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని పలు డిపోల్లో సూపరింటెండెంట్ క్యాడర్‌లో కొనసాగుతున్న 30 మంది ఉద్యోగులను ఈ ఇంటర్వూలకు హాజరుకావాలని హైదరాబాద్‌లోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని బాన్సువాడ, సూర్యాపేట్, బోధన్, గోదావరిఖని, మిర్యాలగూడ, మహబూబ్‌నగర్, నల్లగొండ, గద్వేల్, నిజామాబాద్-1, కొత్తగూడెం,హన్మకొండ,మధిర,హైయత్‌నగర్-1, జీడిమెట్ల, దిల్‌షుక్‌నగర్, బిహెచ్ఇఎల్, ఇబ్రహీంపట్నం, చింతల్, మిధాని డిపోల్లో పని చేస్తున్న సూపరింటెండెంట్‌లు ఈ ఇంటర్వ్యూకు హాజరు కానున్నారు.

# 17న జీఎస్టీ 48వ కౌన్సిల్ సమావేశం

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** జీఎస్టీ (వస్తు సేవల పన్ను) కౌన్సిల్ సమావేశం డిసెంబరు 17వ తేదీన జరగనుంది. దీనికి సంబంధించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ అధ్యక్షతన 48వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించనున్నారు. ఈ మేరకు వీటి వివరాలను శనివారం ట్విట్టర్ ద్వారా జీఎస్టీ కౌన్సిల్ వెల్లడించింది. గత 47వ జీఎస్టీ సమావేశం జూన్ 29వ తేదీన చండీగఢ్‌లో జరిగింది. అయితే అనివార్య కారణాల వల్ల ఈసారి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా జరుపనున్నట్లు పేర్కొంది. ఈ సమావేశంలో ముఖ్యంగా క్యాసినో, ఆన్‌లైన్ గేమింగ్‌పై చర్చ జరుగుతుంది. వీటిపై 28 శాతం జీఎస్టీ విధించే అవకాశం ఉంది. మేఘాలయ ముఖ్యమంత్రి సంగ్మా నేతృత్వంలో ఏర్పాటైన మంత్రుల బృందం దీనిపై ఒక నివేదికను ఈ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో సమర్పించనుంది. కాగా గత సమావేశంలో సోలార్ వాటర్ హీటర్లు, ఎల్ఇడి ల్యాంప్స్, మెట్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులు, టెట్రా ప్యాకెట్లు తదితర అంశాలపై జీఎస్టీని 12 శాతం నుండి 18 శాతానికి పెంచారు.

# నీటి విడుదలపై త్రిసభ్య కమిటీ భేటీ

## జలసౌధలో డిసెంబర్ 6న సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్26:** యాసంగి పంటలకు నీటి విడుదలపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డుతో ఆంధ్ర,తెలంగాణ ఈఎన్సీలు సమావేశం కానున్నారు. ఈ త్రి సభ్య కమిటీ డిసెంబర్ 6న జలసౌధలో ఈ సమావేశం జరగనుంది. తెలంగాణ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ సి.మురీధర్,ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డితో కెఆర్ఎంబీ సమావేశం కానుంది. తెలుగు రాష్ట్రాలకు నీటి విడుదలపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. జల విద్యుత్,రూల్ కర్వ్స్,వరద జలల అంశాలపై చర్చించనున్నారు. 2022-23 సాగు,తాగునీరు అవసరాలకు నీటి విడుదలపై కూడా ఈ సమావేశంలో కృష్ణా బోర్డు సభ్య కార్యదర్శి రెండు రాష్ట్రాల ఈఎన్సీలతో భేటీ అయి నీటి విడుదల ఉత్తర్వులు జారీ చేయనున్నారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-4

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్26: రాష్ట్రంలో** కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 4 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,070 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతిచెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6129 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,94,107 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటివరకు కరోనానుంచి 8,36,886మందికోలుకోగా (99.50శాతం)శనివారం 14మంది కోలుకున్నారు.

# విద్యుత్ వ్యవహారంలో లొసుగులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి పద్మనాభరెడ్డి డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో వివిధ ప్లాంట్ల ఏర్పాటు, విద్యుత్ ఉత్పాదకత తదితర అంశాలపై పలు లొసుగులు ఉన్నాయని వాటిపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల పనితీరులో పారదర్శకత, జవాబుదారీ తనం లోపించిందని ఆరోపించారు. ఈ మేరకు ఆయన వివిధ అంశాలను ప్రస్తావిస్తూ వాటికి రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థలు ప్రస్తుతం సుమారు 45 వేల కోట్ల రూపాయల మేర నష్టాల్లో ఉన్నాయని దీనికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. ఏ ఏ సంస్థల నుండి విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నారు, వాటి ధర, అలాగే భద్రాద్రి ప్లాంటు ఉత్పత్తి చేసే యూనిట్ ధర ప్రజలకు తెలియచేయాలన్నారు. రాష్ట్రానికి కావాల్సిన విద్యుత్ ఉత్పత్తి చేసుకోలేక సాలీనా సుమారు 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలు చేస్తున్నారని, వాటికి స్వయం సమృద్ధి ఎప్పటికి సాధ్యమవుతుందని ప్రశ్నించారు. అంతేకాకుండా 7,290 కోట్ల రూపాయలతో పూర్తి కావాల్సిన భద్రాద్రి పవర్ ప్లాంట్ పని 10 వేల కోట్ల రూపాయలకు చేరిందని, దీనికి బాధ్యులు ఎవరని నిలదీశారు. నత్తనడక నడుస్తున్న యాదాద్రి ఎప్పటికి పూర్తవుతుందన్నారు. భద్రాద్రికి ప్రతీ రోజు కావాల్సిన 13 వేల టన్నుల బొగ్గు రైలు మార్గం ద్వారా కాక, రోడ్డు మార్గం ద్వారా రవాణా చేయడంతో ప్రతీ నిముషానికి ఒక లారీ రోడ్డుపై ప్రయాణం చేస్తోందని, ఇందువల్ల అక్కడి ప్రజలకు ప్రమాదాలు, ఆరోగ్య సమ్యలు, పంటలపై ప్రభావం వంటి వాటికి ఎవరు బాధ్యత వహిస్తారన్నారు. భద్రాద్రి ప్లాంటు సబ్ క్రిటికల్ టెక్నాలజీ వాడకం వద్దని కేంద్రం పలుమార్లు చెప్పినా ఎందుకు వినలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. సరైన అనుమతులు లేకుండా తొందరపాటుగా పనులు ఎందుకు మొదలు పెట్టాల్సి వచ్చిందనో చెప్పాలని డిమాండ్ చేశారు.

# ధమాకా నుంచి డు డు. సాంగ్



మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాధరావు నక్కి, మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవితేజ సరసన టాలీవుడ్ భామ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టిజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తు న్నారు.. ఇప్పటికే విడుదలైన ధామా కా పాటలు, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో సినిమాపై భారీ అంచనాలు పెంచాయి.. ధమాకా నుంచి విడుదలైన డు డు సాంగ్ ప్రోమో పాటపై అంచనాలు పెంచింది. శనివారం పూర్తి పాటను విడుదల చేశారు. బీమ్స్ సిసి రోలియో ఈ పాటను మాస్ మహారాజా రవితేజ ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చే ఎక్స్‌ట్రార్డినరీ మాస్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. ఈపాటలో రవితేజ స్టైలిష్ డ్యాన్స్ మూమెంట్, స్వాగ్ మైండ్ బ్లోయింగ్‌గా ఉన్నాయి.. రామ జోగయ్యశాస్త్రి సాహిత్యం ఈచిత్రంలో రవితేజ పవర్‌ఫుల్ రోల్‌ని తెలియ జేస్తోంది.. ఈ పాటను పృధ్వీ చంద్ర ఫెంటాస్టిక్‌గా అలపిం చారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై రూపొందుతోంది.. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహ రిస్తున్నారు. డిసెంబర్ 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# 'ఎపి04 రామాపురం' ట్రైలర్ విడుదల

ఆర్‌ఆర్ క్రియేటివ్ క్రియేషన్స్ పతాకంపై ఎస్‌వి శివరెడ్డి సమర్పణలో రామ్‌జాక్కల, అకిల ఆకర్షణ, సిఎన్‌రాజ్, సునీల్ మల్లెం, నటీనటులుగా హేమ రెడ్డి దర్శకత్వంలో రామ్‌రెడ్డి అంధూరి నిర్మించిన చిత్రం ఎపి04 రామాపురం.. ఈసినిమా టైటిల్, మోషన్ పోస్టర్లను ప్రముఖ సినీ, రాజకీయ నాయకులు ఆవిష్కరించారు.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, జెస్సీలతపాటునటుడు పృధ్వీ పాల్గొన్నారు. నిర్మాత



మాట్లాడుతూ, చిన్నసినిమా పెద్ద సినిమా అని కాకుండా మా సినిమాను ఎంకరేజ్ చేయటానికి వచ్చిన అందరికీ థాంక్స్ అన్నారు. మాకున్న చిన్న బడ్జెట్‌లో ఈసినిమాను చేశామని, ఇంకొంచెం ఎక్కువ డబ్బులు ఉటే ఇంకా మంచి సినిమా తీసేవాళ్లమన్నారు.. మా సినిమాను ఆదరిస్తారని కోరుకుంటు న్నట్టు తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, 19 ఏళ్ల అపుడు సినిమా రాయటం స్టార్ట్‌చేశానని, 23 ఏళ్లకు డైరెక్షన్ చేశానన్నారు. సినిమా ఇండస్ట్రీలో సపోర్ట్ ఉండదని అంటారని, కానీ నా సినిమా కోసం ఇంతమంది వచ్చి ఎంకరేజ్ చేశారని అందుకు చాలా పెద్ద థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, నటుడు పృధ్వీరాజ్, బిగ్‌బాస్ జెస్సి, హీరో నందు తదితరులు మాట్లాడారు.

# వచ్చేనెల్లో రాబోతున్న 'పంచతంత్రం'

డాక్టర్ బ్రహ్మానందం, స్వాతిరెడ్డి , సముద్రఖని రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్, నరేష్ అగస్త్య, దివ్య ద్రిష్టి ,వికాస్‌ముప్పల తదితరులు నటిస్తున్న యాంథాలజీ పంచతంత్రం.. టికెట్ ఫ్యాక్టరీ ఒరిజినల్స్‌పతాకాపలై అఖిలేష్ వర్దన్, సృజన్ యరబోలు నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి హర్ష పులిపాలక దర్శకత్వం వహిస్తున్నారు.. డిసెంబర్ 9న ఈచిత్రం గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది.. శనివారం ఈసినిమాట్రైలర్‌ను స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న విడుదల చేసి యూనిట్‌కు అభిందనలు తెలిపారు. పంచతంత్రం ట్రైలర్ ను గమనిస్తే.. ఇది 5 జ ంటలకు సంబం ధించిన కథ అని అర్థమవుతుంది. డాక్టర్ బ్రహ్మానందం ఈ అయిదు కథలకు పంచేంద్రియాలు అనే పేరుపెట్టి తన కోణంలో స్టార్ట్‌చేస్తారని ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది.. జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఉంటాయి.. సంతోషాలే కాదు, బాధలు కూడ వస్తుం టాయి.. అలా వచ్చినపుడు మనం వాటిని ఎలా స్వీకరించాం.. మన పనులను ఎంత బాధ్యతగా పూర్తిచేస్తూ ముందుకెళ్లామనేది కథాంశం అని క్లియర్‌గా తెలుస్తుంది.. సినిమాలో మనకు కన్పించబోయే అయిదు జంటలకు ఒక్కో కథ.. ఒక్కోరకమైన ప్రయాణం.. అవన్నీ ఎలాంటి ముగింపుతో ఎండ్ అయ్యాయనే పంచతంత్రం సినిమా ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా హార్ట్ టచింగ్ ఎమోషన్స్‌తో ముందుకు సాగుతుంది.. ప్రతి కథలో మన చుట్టూ ఉన్న సమాజాన్ని అందులో వ్యక్తుల వ్యక్తిత్వాలను దర్శకుడు హర్ష ఎంతో అర్థవంతంగా ముందుకు తీసుకెళ్లినట్టు తెలుస్తోది.. ఇలాంటి ఫీల్‌గుడ్ యాంథాలజీని దర్శకుడు ఎలా ట్రీట్ చేశారనే ఎగ్జయిట్‌మెంట్ కూడ కలుగుతుంది..విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది.







# లవ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'నేనెవరు'



కౌశల్ క్రియేషన్స్ పతాకంపై భీమి నేని శివప్రసాద్, తన్నీరు రాంబాబు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం నేనెవరు.. యువ ప్రతిభాశాలి నిర్ణయ్ పల్నాటి దర్శకత్వంలో లవ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈచిత్రంరూపొందుతోంది.. ఈచిత్రానికి పూనమ్ చంద్, కుమావత్, కిరణ్‌కుమార్ మోటూరి సహనిర్మాతలు. ప్రముఖ ఎడిటర్ దివంగత కోలా భాస్కర్ తనయుడు కోలా బాలకృష్ణ హీరోగా, సాక్షిచౌదరి హీరోయిన్‌గా నటిస్తు న్నారు. తనిష్క్ రాజన్, గీత్ షా,భాహుబలి ప్రభాకర్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తు న్నారు. రాధ గోపీ తనయుడు ఆర్‌జి సారధి ఈచిత్రం ద్వారా సంగీత దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం డిసెంబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోది. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. లవ్, సస్పెన్స్ అండ్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందింది.. ఈచిత్రం కచ్చితంగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి పంచుతుందని దర్శకుడు నిర్ణయ్ పల్నాటి తెలిపారు.. హీరో కోలా బాలకృష్ణ, దర్శకుడు నిర్ణయ్, సంగీత దర్శకుడు ఆర్‌జి సారధిలకుచాలా మంచి పేరు తెస్తుందని నిర్మాతలు భీమినేని శివప్రసాద్, తన్నీరు రాంబాబు పేర్కొన్నారు. ఈచిత్రంలోరాజా రవీంద్ర, దిల్ రమేష్, డిఎస్ రావు, తాగుబోతు రమేష్, వేణు, సుదర్శన్‌రెడ్డి, నీరజ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.

**హీరో విష్ణు విశాల్ హీరోగా చెల్ల అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫ్యామిలీ, స్పోర్ట్స్ డ్రామా 'మట్టికుపస్తీ'.. ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్.. ఆర్‌టి టీమ్ వర్క్స్ , విష్ణువిశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.. ఈ నేపథ్యంలో హీరో విష్ణు విశాల్ మీడియాతో మాట్లాడారు.**

# మాస్ కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్: హీరో విష్ణు విశాల్



**'మట్టి కుస్తీ' గురించి చెప్పండి?**

మట్టి కుస్తీ భార్యభర్తల ప్రేమకథ.. భార్యభర్తల మధ్య జరిగే ఇగో కుస్తా కథలో కుస్తీ స్పోర్ట్స్ కూడ భాగంగా ఉంటుంది.. కేరళలో మట్టికుస్తీ అనే స్పోర్ట్ ఉంది. ఇందులో హీరోయిన్ కేరళ అమ్మాయి.. అలా ఈచిత్రానికి మట్టికుస్తా. అనే పేరుపెట్టాం.. పెళ్లి తర్వాత భార్యభర్తలకు కొన్ని అంచనాలు ఉంటాయి.. ఆ ంచాలను అందుకోలేనపుడు ఇగోలు మొదలవుతాయి.. మట్టికుస్తీ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీఎంటర్‌టైనర్. స్పోర్ట్స్ కూడ లైట్ హార్టెడ్‌గా ఉంటుంది. సినిమాచాలా వినోదాత్మకంగా ఉంటుంది. మట్టికుస్తా నా కెరీర్‌లో మొదటి అవుట్ అండ్ అవుడ్ మాస్ కమర్షియల్ మసాలా ఫిల్మ్..

**స్పోర్ట్స్ 20 నిమిషాలే ఉంటుందా?**

ఇందులో చాలా సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్ ఉంటాయి.. స్పోర్ట్స్ ఇరవై నిమిషాల కంటే ఎక్కువే ఉంటుంది.. ఇందులో నేను కబడ్డీ ప్లేయర్‌ని, కానీ కుస్తా ఆటకు వెళ్తాను.. అలా ఎందుకు వెళ్లాల్సి వచ్చిందో.. సినిమా చూసినపుడు ఇది చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది.. మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ బలంగా ఉంటాయి.. ట్రైలర్‌లో వెయ్యి అబద్ధాలాడైనా ఒక పెళ్లి చేయమని చెప్పారు.. కానీ రెండు అబద్ధాల ఆడి ఈ పెళ్లి చేశాం.. అని డైలాగ్ ఉంటుంది.. ఈ రెండు అబద్ధాలు మీకు సినిమా చూసినపుడు తెలుస్తాయి. ఈసినిమా ట్రైలర్ కట్ చేయటం నా కెరీర్‌లో పెద్ద సవాల్‌గా అన్పించింది.. సర్‌ప్రైజ్ రివీల్ చేయకుండా కంటెంట్‌ను చెప్పటం ఒక ఛాలెంజ్.. ఫస్ట్‌ఉలక్ నుంచి ట్రైలర్ విడుదల చేయటం వరకు చాలా జాగ్రత్తలు తీసుకున్నాం.. ఫస్ట్‌లుక్ చూస్తే ఇది స్పోర్ట్స్ మూవీ అన్పించింది.. తర్వాత ఒక్కొక్కటిగా రివీల్ చేస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచి థియేటర్‌లో చూడాలనే ఆసక్తిని కల్గించే ప్రయత్నంచేశాం..

**భార్య భర్తల నేపథ్యం అంటే హాస్యానికి కూడ అవకాశం ఉంటుంది కదా?**

మట్టికుస్తీలో కూడ చాలా కామెడీ ఉంది.. ఒక రిలేషన్‌షిప్‌లో ఉన్నపుడు కచ్చితంగా ఇగో ఉంటుంది.. అయితే ఇందులో ఆడ, మగ సమానమని చెప్పే సందేశం కూడ ఉంది.. అయితే దీన్ని ఒక సందేశంలా కాకుండా వినోదాత్మకంగా చెప్పాం.. మహిళా ప్రేక్షకులు కూడ ఈచిత్రాన్ని చాలా ఇష్టపడతారు..

**రవితేజ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

ఎఫ్‌ఐఆర్ సినిమాను తెలుగులో విడుదల చేసే సమయంలో ఒక ఫ్యామిలీ ఫ్రెండ్ ద్వారా రవితేజగారిని కలిశాను. నేను చేసే సినిమాలు రవితేజ గారికిచాలా నచ్చాయి.. ఎఫ్ఐఆర్ ట్రైలర్ ఆయనకు చాలా బాగా నచ్చింది. ఆసినిమాను ప్రజెంట్ చేశారు. ఆ సమయంలోనే తక్వాత ఏం చేస్తున్నావని అడిగారు. ఇపుడు ఈ లైన్ చెప్పాను.. అది వినగానే కచ్చితంగా విజయం సాధిస్తుందని ప్రొడ్యూస్ చేస్తా నని అన్నారు. అలా జర్నీ మొదలైంది.. రవితేజగారు నన్ను ఎంతో నమ్మారు.. 14ఏళ్లుగా తమిళ ఇండస్ట్రీలో ఉన్నాను.. ఏదైనా ఒక ప్రాజెక్టు గురించి ఎవరినైనా కలిస్తే నా బిజినెస్, మార్కెట్ గురించిమాట్లాడేవారు. కానీ రవితేజ గారు ఒక్క మీటింగ్‌లో నన్ను సంపూర్ణంగా నమ్మారు. ఆయన నమ్మకం నాకు ఎంతో కాన్ఫిడెన్స్ ఇచ్చింది.. ఆయనకి మనసులో ఎపుడూ ప్రత్యేకస్థానం ఉంటుంది.

**డ్రీమ్‌రోల్స్ ఏమైనా ఉన్నాయా?**

క్రికెటర్‌గా చేయాలని ఉంది.సూపర్‌హీరో పాత్ర చేయాలని ఉంది.

**ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీపై తమిళ ఇండస్ట్రీ దృష్టికోణం ఎలా ఉంది?**

ప్రతి ఇండస్ట్రీకి ఒ యూనిక్ నెస్ ఉంటుంది.. బాహుబలితో తెలుగు సినిమా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.ఆర్‌ఆర్ ఆర్, పుష్ప, కేజీఎఫ్, కాంతారా, విక్రమ్, సిఎస్ 1 ఇలా అన్ని పరిశ్రమల నుంచి మంచి చిత్రాలు వస్తున్నాయి. ఇపుడు సౌత్‌లో గొప్ప వాతావరణం ఉంది. సౌత్ గురించి మాట్లాడుకోవటం చూస్తున్నాం.

**కొత్త సినిమాల గురించి?**

నా నిర్మాణంలో ఇంకా మూడు చిత్రాలు ఉన్నాయి. మోహన్‌దాస్ చిత్రం చిత్రీ కరణలోఉంది.. సత్య జ్యోతి దర్శకత్వంలో ఓ సినిమా ఉంటుంది. జనవరిలో మరోసినిమా ప్రకటన వస్తుంది. అంతే కాకుండా రజనీకాంత్‌గారి లాల్ సలాం చిత్రంలో నటిస్తున్నా.

# వరుస ప్రాజెక్టుల్లో యంగ్ హీరో



టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ హీరో కిరణ్ అబ్బవరం ఇపుడు వరుస హిట్ చిత్రాలతో కెరీర్‌లో అడుగులు వేస్తున్నారు.. 2019లో 'రాజావారు రాణిగారు'తో ఎంట్రీ ఇచ్చిన ఈ హీరో ఆ సినిమా మంచి హిట్ అందుకోవటంతో యువతను ఆకట్టుకున్నారు. 2021లో కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఎస్‌ఆర్ కల్యాణ మండపం బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లు రాబట్టుకుంది.కాగా ఈ ఏడాదిలో ప్రేమకథ. కమర్షియల్ సినిమా తర్వాత ఆయన కాన్సెప్ట్ బేస్డ్‌థ్రిల్లర్ సెబాస్టియన్ పిసి 524ను ప్రయత్నించారు. ఇందులో ఆయన నైట్ బ్లైండ్ పోలీసు పాత్రలో ఆకట్టుకున్నారు. ఆ తర్వాత సమ్మతమే, హిట్ అందుకుంది.. ఈచిత్రం మల్టీప్లెక్స్ ప్రేక్షకులను ఎంతగానో అలరించింది.. సెప్టెంబర్‌లో విడుదలైన నేను మీకు బాగా కావాల్సినవాడిని విడుదలైంది. మైత్రీ మూవీ మేకర్స్, గీతా ఆర్ట్స్, ఏఎం రత్నం, ఏషియన్ సినిమాస్ వంటి బ్యానర్లలతో ఆయన లైనప్‌ను పరిశీలిస్తే తెలుస్తోంది.. 2023లో ఫుల్ బిజీగా వరుస ప్రాజెక్టులను లైన్‌లో పెట్టారాయన.. కాగా వినరో భాగ్యము విష్ణుకథపై అందరి దృష్టి ఉంది. దీని తర్వాత మరో 2 సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి..




# 'ఇంటింటి రామాయణం' టీజర్



ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా'కు తోడుగా ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ చేతులు కలిపింది. వీరి కాంబినేషన్‌లో రూపొందిన తెలుగు ఒరిజినల్ ఫిల్మ్ ఇంటింటి రామాయణం.. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఆహాలో డిసెంబర్ 16 నుంచి స్ట్రీమింగ్‌కానుంది.. ఈ మూవీ టీజర్‌ను తాజాగా విడుదల చేశారు.. ప్రముఖ దర్శకుడు మారుతి ఈసినిమాకు షో రన్నర్‌గా వ్యవహరించారు. టీజర్ లాంచ్ సందర్భంగా మారుతి మాట్లాడారు.. ఆహాలో ఇంతకు ముందు త్రీ రోజెస్‌ను రూపొందించిన సంగతి తెలిసిందే అన్నారు. ఆ అనుభవంతో చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఇంటింటి రామాయణంను రూపొందించినట్టు తెలిపారు. ఈ కథ మీ హృదయానికి హత్తుకోవటమే కాకుండా, మీరు ప్రేమించిన వ్యక్తుల్లో గడిపిన మధుర క్షణాలను గుర్తుకుతెస్తుందన్నారు.. నేటి రోజుల్లో మన వ్యక్తిగత జీవితాల్లోని భావోద్వేగాలను ఎమోజీల రూపంలో వ్యక్తంచేస్తున్నామని, కానీ ఆహాలో రాబోతున్న ఈ ఇంటింటి రామాయణం సినిమాను వీక్షించేటపుడు మీ ఇంటి సభ్యులకు ఫోన్‌చేసి మాట్లాడతారన్నారు.. ఒకవేళ వారు ఇతర ప్రాంతాల్లో ఉంటే వెంటనే టికెట్ బుక్ చేసుకని వెళ్లి వారిని కలుసుకుకోవాలనే కోరిక కలుగుతుందన్నారు. అంత సరళంగా అందరికీ అర్థమయ్యేలా ఉండటమే ఈసినిమాకు ప్రధాన బలం అన్నారు.. మనం ఇది వరకు చూసిన గ్రామీణ మధ్యతరగతి జీవిత కథలను ప్రతిబింభించే సినిమాయే ఇంటింటి రామాయణం అన్నారు.. కరీంనగర్ నేపథ్యంలో సినిమా తెరకెక్కిందన్నారు. ఇప్పటికే ఆహా క్యాటలాగ్‌లో ఎన్నో విలువైన చిత్రాలున్నాయని, వాటి సరసన ఇంటింటి రామాయణం కూడ చేరనుందని అన్నారు. డిసెంబర్ 16నుంచి అందరూ వీక్షించవచ్చని అన్నారు.



ఎక్కువ వాడకూడదు.

**టూత్ బ్రష్‌లు :** మనం రోజూ వాడే టూత్ బ్రష్‌లు కూడా కనీం మూడు నెలలకోసారి మార్చుతుండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**దిండ్లు..** తలగడ లేకపోతే నిద్ర పట్టదు కొంతమందికి. అయితే వాటిని కూడా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మార్చాలి.

**మసాలా దినుసులు ..** కొన్ని రకాల లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క వంటివి ఎక్కువ రోజులు నిల్వచేయరాదు. వీటిని అరునెలలకంటే ఎక్కువ రోజులు వాడొద్దు.

**దువ్వెనలు ..** దువ్వెనల్ని కూడా వారినికి లేదా కనీసం 15 రోజులకు ఒకసారి శుభ్రం

# ఎక్స్‌పైరీ డేట్ చూసి కొనండి..

ఇంట్లో సరకులు కొనేటప్పుడు ఎక్స్‌పైరీ డేట్ చూసి మరీ తీసుకుంటాం. మరి ఆ డేట్ లేకుండా మన ఇంట్లోనే ఎక్స్‌పైరీ అయిన వస్తువులను మాత్రం అలాగే వదిలేస్తాం. కానీ వాటి వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి అని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ అవేంటంటే..!

**తడి టవల్లు..** తడిగా ఉన్న టవల్ మీద బ్యాక్టీరియా త్వరగా చేరుతుంది. కాబట్టి వీటిని వీలైనంత త్వరగా ఆరబెట్టాలి. అలాగే ఒక టవల్‌ను సంవత్సరం కన్నా ఎక్కువ వాడకూడదు.

చేయాలి. అలాగే ఒక సంవత్సరం కంటే ఎక్కువ రోజులు దువ్వెనని వాడకూడదు.

**జాగింగ్ షూస్..** రోజూ వేసుకునే జాగింగ్ షూలను కూడాసంవత్స రం కంటే ఎక్కువ రోజులు వాడకూడదు. అలా వాడటం వల్ల కీళ్ల నొప్పులు వస్తాయి. ❏

# 19 యేళ్లుగా సేవాపథంలో..

అడుగడుగునా ఎన్నో ఇబ్బందులు.. అన్నీ ఆమె సంకల్ప బలాన్ని పరీక్షించినవే ! వాటికి సమాధానం చెబుతూనే 19 ఏళ్లుగా సేవాపథంలో నడుస్తున్న **యల్లా శ్యామల**కి ఎదురైన కఠిన పరీక్ష.. రొమ్ము క్యాన్సర్. 1200 మందికి విద్యాదానం చేసిన ఈ కండక్టరమ్మ స్ఫూర్తిగాథ చదవండి..



కష్టాలు ముంచెత్తినప్పుడు గట్టెక్కించే ఆధారం కోసం చూస్తాం. అదిదొరగ్గానే.. మళ్లీ వెనక్కి చూడాలనుకోం. కానీ శ్యామల అలా అనుకోలేదు. 'తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం తారుమంచివారి కండ్రిగ మా సొంతూరు. నేను ఐదుగురు ఆడపిల్లల్లో ఒక్కరిగా పుడితే.. ఆయన పద్నాలుగు మందిలో ఒక్కరు. చదువుకోవాలని ఉన్నా వీలు కాలేదు. మా వారు కృష్ణయ్యం మేకలు కాశారు. ధాన్యం లోడ్ ఎత్తేవారు. ఊరికి అధికారులు వస్తే మంచి దుస్తులు వేసుకున్న వారినే పలకరిస్తారు కదా. చదువుకొంటే మనకి ఆ గౌరవం దక్కుతుంది కదాని ఆలోచించారాయన. అందుకే మా పెళ్లయ్యాక నన్ను కాలేజీకి పంపి.. ఆయన ఓపెన్ స్కూల్లో చదివారు. మా వరకూ చూసుకుంటే సరిపోతుంది అనిపించింది. అడుక్కునే పిల్లలనీ, దుకాణాల్లో పనిచేసే వాళ్లూ. అనాథలూ, చెత్త ఏరుకొనే పిల్లల్ని చేరదీసి ఉన్నంతలో పెట్టి, చదువు చెప్పేవాళ్లం. లేదా బడిలో చేర్పించే వాళ్లం. అనాథలైతే మా అద్దె ఇంట్లోనే ఉంచుకొనే వాళ్లం. నాకు ఇంటర్ అయ్యాక కండక్టర్ ఉద్యోగం వచ్చింది. ఆయన డిగ్రీ పూర్తి చేశారు. నా జీతం ఉందన్న ధైర్యంతో మరో యాభై మందిని చేరదీసి బడి మొదలు పెట్టాం. రోజంతా ఉద్యోగం, సాయంత్రం పిల్లల బాగోగులు, చదువులు, వంటతో సరిపోయేది. ఇదంతా 2004 నుంచీ చేస్తున్నా.. 2007లో 'చేయూత' సంస్థను రిజిస్టర్ చేయించాం. పిల్లలు పెరగడంతో మరో భవనాన్ని అద్దెకు తీసుకున్నాం. నా జీతంలో సగం అద్దెకే ఖర్చయ్యేది. ఇక పిల్లలకు భోజనం కోసం.. చాలా మంది కంట్రోల్ బియ్యం ఇచ్చేవారు. కాయగూరల దుకాణాల వాళ్లు.. సాయంత్రం మిగిలినవి ఇచ్చే వాళ్లు. ఇలా సామాన్యుల సహకారంతో రోజులు గడిచిపోయేవి. మా సంస్థ సీడబ్ల్యూసీ పర్యవేక్షణలో పనిచేస్తుంది. ఏటా 20 నుంచి 50 మంది చిన్నారులకు విద్యా బుద్ధులు నేర్పి వెలుగు, గురుకులాల్లో చేర్చేవాళ్లం ప్రస్తుతం స్థానిక పాఠశాలల్లో చేర్చి, బాగోగులు చూస్తున్నాం' అనే శ్యామల ఇంతవరకూ 1200 మందిని చదువు బాట పట్టించారు.

**క్యాన్సర్ వచ్చాక ...** రెండేళ్ల క్రితం ఓ శరాఘాతం.. శ్యామలకి రొమ్ము క్యాన్సర్ వచ్చింది. చికిత్స తీసుకుంటూనే ఉద్యోగం, సేవా కొనసాగిస్తున్నారు. 'కొవిడ్ సమయంలో చాలా ఇబ్బంది పడ్డాం. పిల్లల ఆకలి ఎలా తీర్చాలో అర్థం కాలేదు. కొంతమంది అయిన వాళ్ల దగ్గరకు వెళ్లినా, అనాథల్ని ఎక్కడికీ పంపలేం కదా. ఆ కష్టాల నుంచి ఎలానో దాటాం అనుకొనే సమయానికి నాకీ జబ్బు. ఆరు నెల్లకు పైగా ఆసుపత్రి పాలయ్యా. ఇంటినమ్మేసి ఆ డబ్బునీ వైద్యానికి ఖర్చుపెట్టాం. చాలామంది మీ సంపాదన దాచుకొని ఉంటే ఆ డబ్బులు మిగిలేవి.. ఇవన్నీ తలకెత్తుకోవడం ఎందుకు అన్నారు. నాకు మాత్రం సేవకు మించిన సంతృప్తి లేదనిపించింది. ఇప్పుడు మందులు వాడుతూ ఉద్యోగానికి వెళ్తున్నా' అనే శ్యామలకి ఇద్దరు పిల్లలు. ఒకరు డిగ్రీ పూర్తి చేస్తే.. మరొకరు ఎంబియే చదువుతున్నారు.



# మటన్ సూప్

**మాంసాహారం** శరీరానికి ఎంతో మేలును చేస్తుంది. రోగ నిరోధక శక్తి కూడా పెంచుతుంది. అయితే ఎప్పుడూ మటన్ కర్రీ తిని బోర్ కొడుతుందా. అయితే ఈ సారి విభిన్నంగా మటన్ సూప్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం.

మాంసాహారం శరీరానికి ఎంతో మేలును చేస్తుంది. శరీరానికి తగిన ప్రోటీన్లను అందించడంతో పాటు నిర్మాణ ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. అయితే మాంసాహారాల్లోనూ మటన్‌కు ప్రత్యేకమైన



స్థానముంది. అంతే కాకుండా విభిన్నరకాలైన వంటకాలనఉదీంతో చేసుకోవచ్చు. ఎప్పుడూ మటన్ కూర అయితే ఏం బాగుంటుంది. ఈ సారి విభిన్నంగా మటన్ సూప్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. మటన్ సూప్ ఆరోగ్య పరంగానూ ఎంతో మంచిది. దీన్ని మాంసారసమ్ అని అంటారు.

మటన్ సూప్ తయారీకి

**కావాల్సిన పదార్థాలు:**

మటన్ (మేక కాళ్ల మాత్రమే) - 200 గ్రాములు
నల్లమిరియాలు - 10 గ్రాములు
యావా, బార్లీ - 10 గ్రాములు
ఉలవలు - 10 గ్రాములు
అల్లంపొడి - 10 గ్రాముల మటన్ సూప్

తయారీ **విధానం :** ముందుగా మటన్‌ను చిన్న చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అనంతరం బార్లీ, ఉలవలు, అల్లంపొడిని 750 మిల్లీ లీటర్ల నీటిలో వేసి 200 మిల్లీ లీటర్ల వచ్చే వరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత ఆ మిశ్రామాన్ని వడపోయాలి.

**ఆరోగ్య ప్రయోజనాలు :** ఈ మటన్ సూప్ జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా శరీర పోషణను పెంచేందుకు కూడా తోడ్పడుతుంది. ఇది ప్రోటీన్ సోర్స్, మినరల్ రిజర్వాయర్, గ్లూకోసమైనన్, హైఅలురోనిక్ ఆమ్లం, కొండ్రోయిటిన్ ఉండటం వల్ల కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. అంతేకాకుండా రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. ఇది సిస్టీన్, హిస్టిడిన్, గ్లైసిన్, సమ్మేళనం. అంతేకాకుండా ఇందులో అమైనో ఆమ్లాలతో సమృద్ధిగా ఉంటుంది. **జాగ్రత్తలు:** మటన్ సూప్, ఉడకబెట్టిన పులుసు మొదలైనవి.. జీర్ణ సామర్థ్యాన్ని పరి గణించిన తర్వాత వాడాలి. ❏







# చలి నుంచి పిల్లల సంరక్షణకు..

క్రమంగా చలి పెరిగిపోతున్నది. ఈ సీజన్‌లో పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి. ప్రత్యేకంగా చంటిపిల్లల్ని చలి నుంచి సంరక్షించాలంటే స్వెటర్లు, మంకీక్యాప్‌లు, ఉలన్‌తో చేసిన సాక్సులను వాడాల్సిందే. అప్పుడే వారు శీతాకాలంలో వచ్చే ఆరోగ్యసమస్యల బారినపడకుండా ఉండగలరు. మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లలకు వాడే స్వెటర్లు, మంకీక్యాంప్‌లు లేటెస్ట్ మోడల్స్‌లో మార్కెట్లోకి విడుదలవు తున్నాయి. ఇందులో కొన్ని మీకోసం..













**చెలీ చిట్కా**



నిమ్మ పండ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే. అవి ఉంచిన కవర్లో తొడిమ తీసిన పచ్చిమిర్చి ఒకటి వేసి ఫ్రిడ్జ్‌లో పెట్టండి. ❏

# మెరుగునిచ్చే పోషకాలు

విటమిన్-ఇ, యాంటీఆక్సిడెంట్లు, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే బాదంలు ఆరోగ్యానికెంతో మేలు చేస్తాయి. ఈ పోషకాల గనులను అందానికి మెరుగులు దిద్దుకోవడానికి వాడొచ్చు.

**నునుపుగా మారాలంటే :** ఐదారు బాదం గింజల్ని రాత్రి నానబెట్టి మర్నాడు కాస్త బరకగా పేస్టు చేయాలి దీంట్లో రెండు చెంచాల తేనె, అర చెంచా పాలు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి స్క్రబ్ చేయాలి. అరగంట తర్వాత గోరుమెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. తరచూ ఇలా చేయడం వల్ల మృత కణాలు తొలగి చర్మం సులువుగా మారుతుంది.

**తేమగా ఉండాలంటే :** నాలుగు చెంచాల బాదం పేస్టులో



రెండు చెంచాల అరటి పండు గుజ్జు చెంచా గులాబీనీరు కలపాలి. దీన్ని ముఖానికి రాసుకుని ఇరవై నిమిషాల తర్వాత శుభ్రంగా కడిగేయాలి. వారినికోసారైనా ఇలా చేస్తే ముఖం తేమటా, తాజాగా కనిపిస్తుంది.

**మెరవాలంటే :** నానబెట్టి రుబ్బిన రెండు చెంచాల బాదం పేస్టులో చెంచా సెనగ పిండి, కొద్దిగా పెరుగు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి పావుగంట అరనివ్వాలి. తర్వాత వేళ్లను తడిచేసు కుని సవ్య, అపసవ్య దిశల్లో మృదువుగా మర్దనా చేయాలి. తరచూ ఇలాచేస్తే తేడా మీకే తెలుస్తుంది. ❏

# ఓర్పు, సహనం మనకు అవసరం..

'నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియలను కొనసాగింపనీయుడి' (యాకోబు 1:2,3). విశ్వాసజీవితమంటే కేవలం ఓర్పు, సహనంపై ఆధారపడి ఉంటుంది. ఈరెండు మనకు ఎప్పుడు వస్తాయి? దేవుడిపై పరిపూర్ణమైన విశ్వాసం కలిగినప్పుడు తప్పనిసరిగా ఓర్పు, సహనం అనేవి వస్తాయి. ఎందుకంటే ఏ కష్టాలు, బాధలు, కన్నీరు, ఆర్థిక ఇబ్బందుల వంటి సమస్యల వలయంలో మనం చిక్కుకున్నప్పుడు దేవుడిపై విశ్వాసం నిలిపినప్పుడు సహనం కూడా అలవడుతుంది. తద్వారా ఓర్పుతో దేవుడి కృపాసనయం వద్దకు చేరి, దీనమనసుతో ప్రార్థిస్తాం. ఆ సమస్యల నుంచి తప్పించుమని, ఆదుకోమని ప్రభువును వేడుకుంటాం.



కొన్నిసార్లు మనలో విశ్వాసాన్ని పెంచేందుకు దేవుడు మన ప్రార్థనలకు ఆలస్యంగానైనా జవాబు ఇస్తాడు. తన వాగ్దానాలను మనకు అనుగ్రహించి, మరింత విశ్వాసంతో వేడుకోవాలని మనల్ని పరీక్షిస్తాడు. కాబట్టి మనం ఓర్పు, సహనాన్ని అలవర్చుకోవాలి. సమస్యలు వచ్చినప్పుడు సహజంగానే మనం కాస్త భయపడతాం, కలత చెందుతాం. టెన్షన్ మనలో మొదలవుతుంది. కొన్నిసార్లు తొందరపాటు నిర్ణయాలు తీసుకుని, దేవుడికి వ్యతిరేకంగా పాపం చేస్తాం. అయినా పర్వలేదు. క్షమాపణలు వేడుకుని, ప్రభువు వద్దకు సమీపించాలి. మరొకసారి అలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తపడాలి. సమస్యలొచ్చినప్పుడు భయాలు మనల్ని వెంటాడుతున్నా, దేవుడిపై విశ్వాసాన్ని ఉంచాలి. ఆయన సమస్తం బాగుగా చేసేదేవుడు. లోకాన్ని, సాతాన్ని జయించిన దేవుడు తనను ఆశ్రయించినవారికి తప్పకుండా విజయాన్ని ఇస్తాడు. నిరంతరం మన గురించి తండ్రితో విజ్ఞాపన్ని చేసే యేసుక్రీస్తు చెంతకు చేరి, ప్రార్థిస్తే చాలు.

మన సమస్యలకు ఆయనే పరిష్కారకర్త.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# కాఫీ ప్రియులకు ప్రత్యేకం..

ఉదయం నిద్ర లేచిన వెంటనే పొగలుకక్కే కాఫీ తాగడాన్ని ఎంతో మంద ఇష్టపడతారు. అటువంటి కాఫీ ప్రియులకు ఇల్లంతా కప్పుల అలంకరణ కనిపిస్తే ఆ ఫీలింగ్ ఇంకా బాగుంటుంది కదా అంటున్నారు ఇంటీరియల్ నిపుణులు షాపింగ్‌కు వెళ్లినప్పుడల్లా అందమైన కప్పు చూస్తే మనసు పారేసుకుంటాం. అలా ఇంట్లో కాఫీ కప్పులు చేరిపోతుంటాయి. వాటిలో కొన్ని హ్యాండిల్ విరిగిపోవడం, డిజైన్ చెరగడం లేదా కలర్ పోవడంతో కప్పులు వృథాగా ఉంటాయి. వీటిని సైజులు, వర్ణాల బట్టి కప్పులను విడదీయాలి. పెద్ద కప్పులకు ముందుగా జిగురు రాసి వాటికి పురికొసను బిగుతుగా చుడుతూ చిన్న పువ్వు వచ్చేలా పూర్తిచేసి అంటించాలి. సాసర్‌కూ చుట్టి దానిపై కప్పును ఓవైపు జారినట్లుగా అతికించాలి. ఆ తర్వాత



కొన్ని కాఫీ గింజలను కప్పు నుంచి సాసర్‌లోకి జారుతున్నట్లుగా అమర్చితే చాలు. కళాకృతిలా మారుపోతుంది. దీన్ని భోజనబల్ల లేదా టీపాయ్ మీద ఉంచితే గదికి కొత్త అందాన్ని తెస్తుంది.

బొమ్మగా...రీడింగ్ రూం లేదా కాఫీ తాగే బల్ల పక్కగా గోడపై పెద్ద కాఫీ జార్ దానికి కొంచెం కిందగా ఒక కప్పు బొమ్మలు గీయాలి. గోడ వర్ణానికి తగినట్లుగా ముదురు, లేత వర్ణాల కప్పులను ఎంచుకొని వాటిని జార్ బొమ్మ నుంచి కింది కప్పు బొమ్మ వరకు జారుతున్నట్లు సర్ది చిన్నచిన్న మేకులకు వేలాడదీస్తే చాలు.

ఫ్రేమ్‌లో.. పాత ఫొటో ఫ్రేం ఉంటే అందులోనూ పాత కప్పు, సాసర్‌ను జిగురుతో అంటించాలి. వీటికి కొంచెం పైగా చిన్న చెంచాను ఫ్రేంలోనే వచ్చేలా అంటించి కాఫీ గింజలను చెంచా నుంచి కప్పు, సాసర్‌లో పడేలా అతికిస్తే చాలు. అందమైన ఫ్రేం, అందులో కాఫీ గింజలతో కప్పు, సాసర్ అలంకరణ అద్భుతంగా కనిపిస్తుంది. ఇంకెందుకాలస్యం.. మీరూ చేసి చూడండి.






# రెండో వన్డేపైనే టీమిండియా ఫోకస్

## నేడు హామిల్టన్‌లో భారత్ వర్సెస్ కివీస్

**హామిల్టన్:** న్యూజిలాండ్‌తో భారత్ తలపడే రెండో వన్డే మ్యాచ్‌కు వర్షం గండం పొంచి ఉంది. ఆక్లాండ్ వేదికలో తొలిమ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో ఓడిన భారత్ రెండో వన్డేపై కన్నేసింది. సిరీస్‌లో నిలవాలంటే గబ్బర్‌సేన ఈమ్యాచ్ గెలవాలి. అలాగే కివీస్‌జట్టుకూడా తొలిమ్యాచ్ విజయంతో మంచి జోరుమీదుంది. రెండోమ్యాచ్‌గెలిచి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసంచేసుకోవాలని చూస్తోంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం గండం పొంచి ఉంది. ఇపుడు రెండో వన్డే ఆదివారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కానున్నది. దీనితో హామిల్టన్‌లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. మైదానంలో హైటెక్‌డ్రైనేజి వ్యవస్థ ఉంది. ఉష్ణోగ్రతలు 16 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతుండగా గంటకు 17 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. హామిల్టన్ సెడెన్‌పార్క్ పిచ్ బ్యాటింగ్‌కు సానుకూలంగా ఉంటుంది. ఈ గ్రౌండ్ బ్యాటర్లకు మంచిదే. ఇక్కడ సగటు స్కోరు 240గానే ఉంది. ఇటీవలే నెదర్లాండ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో కివీస్ 333 పరుగుల భారీస్కోరు చేసింది. మైదానం బౌండరీలు చిన్నగా ఉండటం బ్యాటర్లకు కలిసొస్తుంది. 2020 నుంచి మూడు వన్డేలుజరిగాయి. వీటిలో రెండుసార్లు 330కిపైగా స్కోరుచేసారు. ఒకసారి టీమిండియా 347 పరుగులుచేసింది.

భారత్‌పరంగా తుదిజట్టులో శిఖర్‌ధావన్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, రిషబ్‌పంత్, సంజూశాంసన్, వాషింగ్టన్‌సుందర్, శార్దూల్‌ఠాకూర్, దీపక్‌చాహర్, ఉమ్రాన్ మాలిక్, అర్షదీప్‌సింగ్, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారు. న్యూజిలాండ్ జట్టులో ఫిన్ అలెన్ దేవాన్ కాన్వే, కేన్ విలియమ్సన్; టామ్ లాథమ్, డారిల్‌మిచెల్, గ్లెన్‌ఫిలిప్స్, జేమ్స్‌నీషమ్, మిచెల్ వాంట్నర్, టిమ్‌సౌథీ, మ్యాట్‌హెన్రీ, లాకీ ఫెర్గుసన్‌లు ఉన్నారు.



## భార్య గెలుపుకోసం రంగంలోకి జడేజా

**అమ్మదాబాద్:** గాయంతో భారత జట్టుకు దూరం అయినా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా తన భార్య గెలుపు బాధ్యతలు భుజానకెత్తుకున్నాడు. గుజరాత్ అసెంబ్లీకి జడేజా భార్య రివాబా జడేజా బిజెపి అభ్యర్థిగా జామ్‌నగర్ నార్త్ నియోజకవర్గంనుంచి పోటీలో ఉంది. ఆమెకు మద్దతుగా ఇపుడు జడేజా నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారంచేస్తున్నాడు. జామ్‌నగర్ నార్త్‌నియోజకవర్గంలో జడేజా శనివారం తన సతీమణితోకలిసి ప్రచారంలో పాల్గొన్నాడు. ఆరుర్యాలీల్లో బిజెపిని గెలిపించాలని ఓటర్లను కోరాడు. అయితే జడేజా సోదరి నైనా కాంగ్రెస్ తరపున పోటీచేస్తోంది.



వదినామరదళ్లపోటీ జామ్‌నగర్ నార్త్‌నియోజకవర్గంలో మరింత ఎన్నికల వేడిని పెంచింది. ఎన్నికల ప్రచారంలో చిన్నపిల్లలను వాడుతోందని వదిన రివాబాజడేజాపై నైనా విమర్శలు చేస్తోంది. కాంగ్రెస్‌తరపున నైనా పార్టీ టికెట్ ఆశించినా కాంగ్రెస్ హైకమాండ్‌మాత్రం బిపిందర్‌సింహ్ జడేజావైపే మొగ్గుచూపించారు. ఆయన గెలుపుకోసం నైనా తీవ్రంగా కృషిచేస్తోంది. రివాబా జడేజా రాజకీయ మూలాలున్న మహిళే. కాంగ్రెస్‌కు చెందిన హరిసింగ్ సోలంకి మేనకోడలు. 2016లో రవీంద్రజడేజాను పెళ్లాడింది. 2019 లోక్‌సభ ఎన్నికలకుముందు బిజెపిలోచేరింది. ఆమె ఆస్తుల విలువ రూ.97 కోట్లుగా వెల్లడించింది. ఇపుడు ఈమె గెలుపు జడేజాకు సైతం ప్రతిష్టాత్మకంగామారడంతో ఎన్నికల ప్రచారంలోముమ్మరంగా పాల్గొంటున్నాడు.



## ఆరెంజ్ ఆర్మీ కెప్టెన్సీ రేసులో ముగ్గురు!

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కు కొత్త కెప్టెన్ ఎవరవుతారన్నది ఇప్పటినుంచే అంచనాలు జోరందుకున్నాయి. వచ్చేనెల 23వ తేదీ మినీవేలం జరగనున్న తరుణంలో ముందుగానే కెప్టెన్సీపై ఆలోచనలు అవివేకమే అయినా సోషల్‌మీడియాలో కెప్టెన్సీపై జోరుగా కథనాలు వెల్లడవుతున్నాయి. దక్షిణాఫ్రికా ప్లేయర్ ఎయిడెడ్‌మార్‌క్రమ్, భువనేశ్వర్‌కుమార్, రాహుల్ త్రిపాఠిల పేర్లు ఎక్కువ వినిపిస్తున్నాయి. వీరిలో మార్క్‌రమ్‌పేరుపైనే ఎక్కువ ప్రచారం జరుగుతోంది.

గడచిన కొంతకాలంగా నిలకడగా ఆడుతున్న మార్‌క్రమ్‌అయితే జట్టుకు విజయాలు తీసుకురాగలడన్న అంచనాలతో ఆరెంజ్ ఆర్మీ మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఇంగ్లండ్‌ప్లేయర్ బెన్‌స్టోక్స్‌పేరుకూడా విస్తృతంగా వినవస్తోంది. ఆతడిని వేలంలో కొనుగోలుచేస్తే సన్‌రైజర్స్ కెప్టెన్సీ ఆతడికే మేనేజ్‌మెంట్ అప్పగిస్తుందని సమాచారం.

## ఫుట్‌బాల్ నయాహీరో రిచర్లిసన్!

**దోహా:** బ్రెజిల్ ఫార్వార్డ్‌ప్లేయర్ రిచర్లిసన్‌పేరు ఇపుడు ప్రపంచం మొత్తంమారుమోగుతోంది. ఇక్క ఖతర్నాక్ బైసికల్ కిక్‌తో ఆయువ ప్లేయర్ అందరి కళ్లలోపడ్డాడు. ఫుట్‌బాల్‌లో ఎబిసిడికూడా తెలియనివాళ్లుకూడా ఆతడిగురించే మాట్లాడుతున్నాడు. స్టార్‌ప్లేయర్ నెయ్‌మార్ గాయంతో జట్టుకు దూరం కావడంతో బ్రెజిల్ జట్టులోకి వచ్చిన రిచర్లిసన్ తొమ్మిదినిమిషాల వ్యవధిలోనే రెండు గోల్స్‌కొట్టి ఫుట్‌బాల్ నయాహీరోగా అవతరించాడు. ఈ రెండు గోల్స్‌లో ఆతడు కొట్టిన బౌసికల్ కిక్ అభిమానులను ఆకర్షిస్తోంది. ఈ ఒక్కగోల్‌తో రిచర్లిసన్ ఫుట్‌బాల్ దిగ్గజాలు క్రిస్టియానో రొనాల్డో లియోనల్‌మెస్సీ, నెయ్‌మార్ సరసన చేరిపోయాడు. రిచర్లిసన్ కుటుంబం గురించి ఆరాతీస్తున్నారు. బ్రెజిల్‌లోని నోవా వెనిసియా స్లమ్‌లో పుట్టిన ఆతడికి అన్నీ కష్టాలే. తండ్రి దినసరికూలీ, తల్లి చిన్న పనులుచేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటోంది. స్నేహితుల్లో ఎక్కువమంది స్మగ్లర్లు. రిచర్లిసన్‌మాత్రం తల్లికి సాయం చేసేందుకు ఐస్‌క్రీమ్‌లు చాక్లెట్లు అమ్మి, కార్లుకూడా కడిగేవాడు. తండ్రి ప్రోత్సాహంతో రిచర్లిసన్ ఫుట్‌బాల్‌వైపు వచ్చాడు. ఆతడి ఆటతీరుచూసిన ఓ వ్యాపారవేత్త మెనిరో క్లబ్‌లోచేర్పించాడు. ఆతడిని 60 మిలియన్‌పౌండ్లువెచ్చింది టొటోన్‌హామ్ దక్కించుకుంది. బ్రెజిల్ తరపున ఇప్పటివరకూ 39 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 19 గోల్స్ కొట్టాడు.





## ట్యునీషియాపై ఆస్ట్రేలియా గెలుపు

**దోహా:** ఫిఫా ఫుట్‌బాల్‌ప్రపంచకప్‌లో సంచలనప్రదర్శనలు రికార్డవుతున్నాయి. అర్జంటీనాపై సౌదీ అరేబియా గెలుపు, జర్మనీపై జపాన్‌జట్లు గెలిచి సంచలనం సృష్టించాయి. ఆస్ట్రేలియా ఫుట్‌బాల్‌జట్టుకూడా శనివారం తనకంటే బలమైన జట్టు ట్యునీషియాపై విజయం సాధించింది. గ్రూప్డఇలోభాగంగాజరిగిన ఈమ్యాచ్‌లో ఆస్ట్రేలియా 1:0గోల్ తేడాతో ట్యునీషియాపై నెగ్గింది. గ్రూప్‌డిలో జరిగిన తొలిపోరులో ఆస్ట్రేలియా ఫ్రాన్స్ చేతిలో ఓడింది. అయితే తాజా గెలుపుతోగ్రూప్‌డిలో ఆస్ట్రేలియా మూడు పాయింట్లతో రెండోస్థానానికి పెరిగింది. ఆట ఆరంభంలో ఆస్ట్రేలియా ప్లేయర్లు దూకుడు ప్రదర్శించారు. ఫ్రాన్స్‌పై ఆరంభంలోనే గోల్‌చేసినట్లే ఇక్కడ కూడా గోల్‌సాధించారు. 23వ నిమిషంలో లెఫ్ట్‌ఫ్లాంక్‌నుంచి గూడ్‌విన్ ఇచ్చినపాస్‌ను హెడర్‌తో గోల్‌పోస్టులోకి పంపిన మిచెల్‌డ్యూక్ ఆసీస్‌కు ఆధిక్యం తెచ్చాడు. తర్వాత ఇరుజట్లుకూడా గోల్‌కోసం పలుమార్లు ప్రయత్నించాయి. దాంతో తొలి అర్ధభాగం 1:0తో ముగిసింది. రెండో అర్ధభాగంలో ట్యునీషియా దూకుడు చూపించింది. పదేపదే ఆస్ట్రేలియా డీబాక్స్‌లోకి చొచ్చుకువచ్చి గోల్‌కోసం ప్రయత్నించింది. ఆసీస్ దుర్భేధ్యమైన డిఫెన్స్ ట్యునీషియా గోల్‌చేసే ఛాన్స్‌లన్నీ అడ్డుకుంది. చివరిపదినిమిషాల్లో అయితే ట్యునీషియా అటాకింగ్ ఆటతో కొనసాగింది. అదేసమయంలో ఆసీస్ పూర్తి డిఫెన్స్‌కేమొగ్గుచూపించింది. ట్యునీషియాకు కొన్నిసార్లు గోల్‌చేసే ఛాన్స్ వచ్చినా ఆసీస్ గోల్‌కీపర్ వాటిని అడ్డుకున్నాడు. రాత్రి మరో మూడు మ్యాచ్‌లున్నాయి. గ్రూప్‌సిలో పోలండ్‌తో సౌదీ అరేబియా, గ్రూప్‌డి మ్యాచ్‌లో డెన్మార్క్‌తో ఫ్రాన్స్, అర్థరాత్రి మ్యాచ్‌లో అర్జంటీనాతో మెక్సికోజట్లు తలపడనున్నాయి.

# వాణిజ్యం

## పేటిఎం దరఖాస్తు తిరస్కరించిన ఆర్‌బిఐ

**ముంబై, నవంబరు 26:** చెల్లింపు అగ్రిగేటర్‌గా పనిచేయడానికి లైసెన్స్ కోసం పేటిఎం పేమెంట్స్ సర్వీసెస్ (పిపిఎస్ఎల్)దరఖాస్తును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తిరస్కరించింది. పిపిఎస్ఎల్ తన పిఎ దరఖాస్తును 120 రోజులలోపు తిరిగి సమర్పించవలసి ఉంటుందని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఇన్వెస్ట్‌మెంట్ కోసం అవసరమైన ఆమోదం పొందడం అవసరం ఆర్‌బిఐ తన లేఖలో చేయలేదని కంపెనీ పేర్కొంది. దీనిపై పేటిఎం స్పందించింది. అవసరమైన అనుమతులను సకాలంలో స్వీకరించి, దరఖాస్తును మళ్లీ సమర్పించగలమని మేము ఆశిస్తున్నామని కంపెనీ తెలిపింది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం, కంపెనీకి 100 మిలియన్ కెవైసి కస్టమర్లు ఉన్నారు. ఇది ప్రతి నెలా 0.4మిలియన్ల వినియోగదారులను యాడ్ చేసుకుంటుంది. మేము 8 మిలియన్‌లకు పైగా ఫాస్ట్‌ట్యాగ్ యూనిట్‌లను జారీచేసిన అతిపెద్ద ఫాస్ట్‌ట్యాగ్ జారీదారుగా కూడా ఉన్నామని వెబ్‌సైట్ పేర్కొంది. చెల్లింపు అగ్రిగేటర్ కస్టమర్ల నుంచి చెల్లింపు సాధనాలకు ఆమోదించడం ద్వారా వ్యాపారులు, ఇ-కామర్స్ సైట్‌లకు చెల్లింపు సేవలను అందిస్తుంది. ఇందులో భాగంగా కస్టమర్ల నుంచి వచ్చిన నిధులను పూల్ చేసి, నిర్ణీత సమయం తర్వాత వ్యాపారులకు బదలీ చేస్తారు. నగదు, చెక్కుల లావాదేవీలు, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ టచ్ పాయింట్‌ల వంటి ఏకీకృత చెల్లింపు ఎంపికలను సులభతరం చేయడంతో పాటు, వ్యాపారులకు నేరుగా బ్యాంకుతో ఖాతాలను సెటప్ చేయాల్సిన అవసరం లేకుండా బ్యాంకు బదలీలను అనుమతించడం వంటి సేవలలో ఉన్నాయి.



## సెకనుకు వెయ్యి డాలర్లు ఈ కంపెనీల రాబడులు!

**వాషింగ్టన్, నవంబరు 26:** ప్రపంచ పెద్దన్నగా కొనసాగుతున్న అమెరికాలో కంపెనీల ఆదాయం కూడా అదే స్థాయిలో ఉంది. ధనికుల సంపాదన, సామాన్యుల ఆదాయాల మధ్య వ్యత్యాసం చూస్తే ఔరా అనిపిస్తుంది. పెద్ద కంపెనీలు సెకనుకు ఎంతో సంపాదిస్తాయో తెలిస్తే నోరెళ్ల పెడతాం. అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ ఆర్థిక సాంకేతిక సంస్థ టిపాల్టీ అమెరికా కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఆపిల్, గూగుల్ ప్రతి సెకనుకు దాదాపు వెయ్యి డాలర్లు సంపాదిస్తున్నాయి. అంటే రోజుకు సుమారు 100 మిలియన్ డాలర్లకుపైగా సంపాదిస్తున్నాయి. ఇదే సమయంలో సగటు అమెరికన్ కార్మికుడు తన జీవితకాలంలో 1.7 మిలియన్ డాలర్లు సంపాదిస్తున్నట్లు అధ్యయనం వెల్లడించింది. ఐఫోన్ మేకర్ ఆపిల్ ప్రతి సెకనుకు సుమారు 1,820 డాలర్లను ఆర్జిస్తోంది. భారత్ కరెన్సీ ప్రకారం దాదాపు రూ.1.58 లక్షలు. ఈ లెక్కన కంపెనీ రోజుకు 15.7 మిలియన్ డాలర్లు అంటే రూ.1,282 కోట్ల లాభాన్ని సాదిస్తూ మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా మైక్రోసాఫ్ట్ రెండో స్థానంలో ఉంది. ఈ కంపెనీ సెకనుకు 1,404 డాలర్లు అంటే రూ.1.14 లక్షల రూపాయలు సంపాదిస్తుంది. ఇక మూడవ స్థానంలో భారతీయుడు సుందర్ పిచాయ్ నేతృత్వంలో నడుస్తున్న గూగుల్ 1చ277 డాలర్లను సంపాదిస్తోంది. దీని తర్వాత స్థానంలో ఉన్న ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా సెకనుకు 924 డాలర్లను సాధిస్తోంది. ఈ జాబితాలో టాప్-10 స్థానాల్లో ఒక్క భారతీయ కంపెనీ కూడా లేదు. అయితే ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ సెకనుకు 213. 60 డాలర్లను ఆర్జిస్తూ 40వ స్థానంలో నిలిచింది. 72వ స్థానంలో టాటాలకు చెందిన టిసిఎస్, 93వ స్థానంలో దేశీయ ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నిలవడం విశేషం.



## ట్విట్టర్ యాప్ తొలగిస్తే ఆలోచిస్తా: ఎలాన్‌మస్క్

**వాషింగ్టన్, నవంబరు 26:** ఈ మధ్యకాలంలో ఎలాన్ మస్క్ ఏదో ఒక విధంగా రోజూ వార్తల్లో నిలుస్తున్నారు. నా రూటే సెపరేటు అన్నట్లు ఆయన వ్యవహరిస్తున్నారు. ఒకరిని అనుకరించకుండా, తనదైన బాటలో ఆయన అడుగులు వేస్తుంటారు. అందుకే ప్రపంచ మేధావుల్లో ఒకడిగా ఆయనకు గుర్తింపు కూడా ఉంది. ఇటీవలే రూ.3.6 లక్షల కోట్లకు ట్విట్టర్‌ను కొనుగోలుచేసిన మస్క్ దాన్ని రైట్ ట్రాక్‌లో పెట్టే పనిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ట్విట్టర్‌లపై ఓ యూజర్ ఆసక్తికరమైన ప్రశ్న సంధించగా, మస్క్ అదే విధంగా బదులిచ్చారు. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్ నుంచి ట్విట్టర్ యాప్‌ను తొలగిస్తే ఏం చేస్తారు అని ఒక కస్టమర్ నుంచి మస్క్‌కు ప్రశ్న ఎదురైంది. కొత్త ఫోన్‌ను మార్కెట్ పరిచయం చేస్తారా అని అడిగారు. అలా జరగదని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. కానీ మరో ఇతరచాయిస్ లేనప్పుడు నేను ప్రత్యామ్నాయ ఫోన్‌ను తీసుకొస్తాను అని మస్క్ సమాధానమిచ్చారు. దీనికి నథింగ్ కంపెనీ వ్యవస్థాపకుడు కార్ల్ పీ స్పందించారు. మస్క్ తదుపరి ఏంచేస్తారో చూడాలన్న ఆసక్తితో ఉన్నట్లు పేర్కొన్నారు. గూగుల్, ఆపిల్ తమ యాప్ స్టోర్లలో లాంచ్ చేసే యాప్ డెవలపర్లనుంచి లోగడ 30శాతం కమీషన్ తీసుకునేవి, తర్వాత 15శాతానికి తగ్గించాయి. దీన్ని ఎలాన్‌మస్క్ గతంలో విమర్శించారు.

## స్థిరంగా బులియన్ మార్కెట్

**ముంబై, నవంబరు 26:** బులియన్ మార్కెట్లో శనివారం స్థిరత్వం కనిపించింది. మల్టీ కమోడిటీ ఎక్చేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు, 24 క్యారెట్ల బంగారం ధరలో పెద్దగా మార్పులేవీ చోటు చేసుకోలేదు. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.48,850గా నమోదవగా, 24 క్యారెట్ల ధర రూ.53,290గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640, ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.48,400, 24 క్యారెట్ల ధర రూ.52,800గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.48,300, 24 క్యారెట్ల ధర రూ.52,700, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర క్యారెట్ల ధర రూ.48,280, 24 క్యారెట్ల ధర రూ.52,670, నాగ్‌పూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర 52,640 రూపాయలుగా, విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర 48,250 రూపాయలు, 24 క్యారెట్ల ధర 52,640రూపాయలుగా నమోదైంది. అమరావతిలో 22 క్యారెట్ల ధర 48,250 రూపాయల, 24 క్యారెట్ల ధర 52,640 రూపాయల మేర నమోదయ్యాయి. పాట్నాలో 22 రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.48,300, 24 క్యారెట్ల ధర రూ.52,700, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,300, 24 క్యారెట్ల ధర రూ.52,700లుగా నమోదయ్యాయి. జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,400, 24 క్యారెట్ల ధర రూ.52,800, విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640 మేర నమోదైంది.



## 'హెచ్‌డిఎఫ్‌సి'ల విలీనంలో పెరుగుతున్న జాప్యం




**ముంబై, నవంబరు 26:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి దేశ కార్పొరేట్ చరిత్రలో విలీనం కానున్న విషయం విదితమే. అయితే ఈ విలీనానికి మరో 8 నుంచి 10 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి హెచ్‌డిఎఫ్‌సి ఛైర్మన్ దీపక్ పరేఖ్ విలీనంపై ఓ ప్రకటన చేశారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన ఫ్లాగ్‌షిప్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌తో విలీనాన్ని వచ్చే యేడాది సెప్టెంబర్ నాటికి పూర్తి చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం షేర్‌హోల్డర్ల ఆమోదం కోసం హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేశాయి. ఈ సమావేశంలో విలీనంపై చర్చించారు. 2022 ఏప్రిల్ 4న విలీనం ప్రకటన రాగా ఈ రెండు కంపెఈనల విలీనానికి 12 నుంచి 18 నెల సమయం పట్టొచ్చని తెలిపాయి. గత పద్ధతులు, గత ట్రెండ్‌లను పరిగణనలోకి తీసుకుంటే విలీన తేదీ ప్రకటించడానికి సుమారు 8 నుంచి 10 నెలల సమయం పడుతుందని మేము నమ్ముతున్నామని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ శశిధరన్‌జగదీశన్ చెప్పారు. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ మెరుగైన మూలధన సమృద్ధి నిష్పత్తి ద్వారా ఈ విలీనం కొత్త సంస్థ మూలధన సమృద్ధి నిష్పత్తిని 0.20నుంచి 0.30 శాతం పెంచడంలో సహాయపడుతుందని ఆయన అన్నారు. హెచ్‌డిఎఫ్‌సికి చెందిన 1.61లక్షలమంది ఉద్యోగుల జాబితాలో 3,500మందికిపైగా ఉద్యోగులు చేరుతారని, కొద్దిమంది మినహా దాదాపు హెచ్‌డిఎఫ్‌సిలోని 508 శాఖలు కూడా విలీనం కానున్నాయని తెలిపారు.

## డిసెంబర్‌లో బ్యాంకు సెలవులు

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ప్రతి నెలా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకుల సెలవులను ప్రకటిస్తుంటుంది. బ్యాంకు లావాదేవీలు జరిపే వినియోగదారులు ముందస్తుగా సెలవులను గమనించి ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు సెలవులను గమనించి ముందస్తు ప్లాన్ చేసుకోవడం ద్వారా మీ సమయం వృథా కాకుండా ఉంటుంది. వచ్చే నెల డిసెంబర్‌లో 13 రోజుల పాటు బ్యాంకులు మూసి ఉండనున్నాయి. బ్యాంకులు మూసి ఉన్నా ఆన్‌లైన్ సర్వీసు కొనసాగుతోంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, యుపిఐద్వారా చేసే పని సులభంగా చేయవచ్చు. 4 ఆదివారాలు కాకుండా, డిసెంబర్‌లో వచ్చే సెలవుల్లో రెండవ, నాలుగవ శనివారాలు కూడా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంకు ప్రతి నెలా బ్యాంకుల సెలవులు జాబితాను విడుదల చేస్తుంటుంది. డిసెంబరు 3 శనివారం సెయింట్ జేవియర్స్ ఫీస్ట్, గోవాలో బ్యాంకు మూసివేత. డిసెంబర్ 4 ఆదివారం. డిసెంబరు 10 రెండో శనివారం దేశ వ్యాప్తంగా బ్యాంకులు మూసి ఉంటాయి. డిసెంబరు 12 సోమవారం పా-టాగన్ నెంగ్మింజ సంగం, మేఘాలయలో సెలవు. డిసెంబరు 18 ఆదివారం. డిసెంబర్ 19 సోమవారం గోవా విమోచన దినం, గోవాలో బ్యాంకులు బంద్. డిసెంబరు 24 నాలుగవ శనివారం దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసి ఉంటాయి. డిసెంబర్ 25 ఆదివారం. డిసెంబరు 26 సోమవారం క్రిస్మస్, లాసంగ్, నమ్సంగ్ -మిజోరం, సిక్కిం, మేఘాలయలో సెలవు. డిసెంబరు 29 గురువారం గురు గోవింద్ సింగ్ జి పుట్టిన రోజు ఛండిగఢ్‌లో బ్యాంకు మూసివేత. డిసెంబరు 30 శుక్రవారం యు కియాంగ్ నంగ్బా మేఘాలయలో సెలవు. డిసెంబరు 31 శనివారం నూతన సంవత్సర వేడుకలు మిజోరంలో సెలవు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.